# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము తొమ్మిదవ రోజు)

గురువారము 2, మార్చి 1989

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(ఉప సభాపతి అధ్యక్షత స్థానములో వున్నారు)

### ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు

#### పశు వ్యాధులకు మందు

71—

*10798-సర్వశ్రీ ఎస్. వెంకటరెడ్డి (నల్లమడ), ఎం. కాశిరెడ్డి (కనిగిరి), వి. చందర్ రావు (కోదాడ) :— అటవి మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) గ్రామీణ ప్రాంతాలలో గాలి కుంటు, దొమ్మ వాపు, మెడ వాపు వ్యాధులకు సరియైన వైద్య సదుపాయాలు లేనందువల్ల ఆ వ్యాధుల కారణంగా అధిక సంఖ్యలో పశువులు మరణించుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఐనచో, పశువులను కాపాడుటకై తీసికొంటున్న చర్యలేమి?

అటవీ మరియు పశు సంవర్ధక శాఖా మంత్రి (శ్రీ కె. సురేందర్ రెడ్డి ):—

(అ) అధ్యక్షా, గాలికుంటు, దొమ్మవాపు, మెడవాపు జబ్బులు చాలా పశువులకు వచ్చిన వార్త నిజం కాదు. సాధారణంగా వర్షాకాలం ప్రారంభంలో కొన్ని పశువులకు జబ్బులు రావడంవల్ల చనిపోతాయి. గత 3 సంవత్సరాల భోగట్టా ప్రకారం పశువులలో జబ్బులు ప్రబలిన వాటి సంఖ్య, జబ్బులు సోకిన వాటి సంఖ్య, జబ్బులతో మరణించిన పశువుల సంఖ్య సామాన్య పరిధిలోనే ఉన్నాయి.

(ఆ) వీటిని అదుపు చేయడానికి పశు సంవర్ధక శాఖ సిబ్బంది ఈ క్రింది చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం తొలకరి వర్షాకాలానికి ముందు జబ్బులు రాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వ్యాధి నిరోధక టీకాలు చేయుచున్నారు. వ్యాధి ప్రబలిన సమాచారం తెలియగానే వెంటనే గ్రామంలోని అన్ని పశువులకు వ్యాధి నిరోధక టీకాలు చేయుచున్నారు. ఎక్కువ జబ్బులు ప్రబలినచో ప్రత్యేక

* An asterisk before the name indicates confirmation by the member.

సిబ్బంది ఇతర పశువులకు సోకకుండా చుట్టుప్రక్కల 8 కి. మీ. పరిధిలోని గ్రామాలన్నిటిలో వ్యాధి నిరోధక టీకాలు చేయుచున్నారు. జబ్బు సోకిన పశువులకు చికిత్స, బలానికి పశుసంవర్ధకశాఖ వారు యాంటి బయోటిక్స్, సెలైన్ మందులు ఏర్పాటు చేస్తున్నారు. పశువులకు జబ్బు సోకినచో, తీసుకోనవలసిన నివారణ చర్యల గురించి, జాగ్రత్తల గురించి టి. వి. ద్వారా రేడియో ద్వారా రైతులకు తెలియ చేస్తున్నారు.

శ్రీ ఎం. కాశిరెడ్డి:—ముఖ్యంగా పల్లె ప్రాంతాలలో పశువులే రైతాంగానికి జీవనాధారం; అంతేకాకుండా ముఖ్యమైన ఆస్తి కూడా. కంప్లయింటు చేసినప్పటికి కూడా అక్కడ మందులు లేవు, ఏమి లేవు అని అధికారులు అంటున్నారు. ప్రతి పల్లెలో గాలికుంటు, దొమ్మవాపు, మెడవాపు వ్యాధులు సోకినప్పుడు ట్రీట్‌మెంటు ఇవ్వడానికి వచ్చే పరిస్థితి లేదు. సెలైన్ బాటిల్స్ ఇస్తున్నామంటున్నారు. అక్కడికి చేరుతున్నాయా? అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. పశువులు చాలా చస్తున్నాయి. సత్యదూరం అయిన విషయమని వారు చెప్పుతున్నారు. వీటి మీద ఏదైనా యాక్షన్ తీసుకుంటారా?

శ్రీ కె. సురేందర్ రెడ్డి:— అధ్యక్షా, అన్ని హాస్పిటల్స్‌కు మందులు సప్లయి చేయడం జరుగుతుంది. ముఖ్యంగా, గాలికుంటు, వాక్సిన్‌ను మనం బయట నుంచి కొంటాము. దాన్ని హెడ్‌స్టాన్ అండ్ లేక్-కంపెనీవ్ నుంచి కొంటున్నాము. హాఫ్ రేటు సబ్సిడీపై సప్లయి చేస్తున్నాము. 1987-88లో 2.2 లక్షలు సప్లయి చేయడం జరిగింది. 1988-89లో 2.7 లక్షలు సప్లయి చేయడం జరిగింది. మెడవాపు వాక్సిన్ టోటల్‌గా 39.62 లక్షలు చేయడం జరిగింది, అదేవిధంగా దొమ్మవాపు వ్యాధికి 1.6 లక్షల వాక్సినేషన్ చేయడం జరిగింది. టోటల్ వాక్సినేషన్ ఈనాడు మనం డిసెంబర్‌లో 551.35 లక్షల వాక్సినేషన్ ప్రిపేర్ చేయడం జరిగింది. వీటి కాస్టు రు 252.42 లక్షలు టోటల్ వాక్సినేషన్‌కు అయింది. లాస్టు ఇయర్ వాక్సినేషన్‌కు 71.49 లక్షలు అని చెప్పుతున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వర్ రెడ్డి (పరిగి):— అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో ఉండే వెటర్నరీ సెంటర్స్‌కు రు. 3 వేలు ఉన్నాయి. దాన్ని ఎక్కువ చేయాలనే ప్రతిపాదనలు ఉన్నాయా? దీన్ని ప్రభుత్వం ఆలోచించాలి. ఎందుకంటే, రు. 5 వేలు, రు. 10 వేలు పెట్టి ఎడ్ల జతలను కొనుక్కుంటున్నారు. రు. 3 వేలు హాస్పటల్‌కు మందుల గురించి ఉన్నాయి. దానిని ఎక్కువ చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం):— అధ్యక్షా, లాస్టు ఇయర్ ఎన్ని దూడలకు జబ్బు చేసింది? మీరు సప్లయి చేసిన వాక్సిన్‌కు ఎంత అవుతుంది? మాకు తెలిసిన ఇన్‌ఫర్మేషన్ ఏమిటంటే — ఎంత మాత్రం కూడా ప్రభుత్వం రైతుకు అందుబాటులో లేదు. కావలసిన మందులు సప్లయి చేయలేక పోతున్నదని మీ ప్రభుత్వ శాఖ సభ్యులే చెప్పుతున్నారు. రు. 3 వేల కన్నా ఎక్కువ లేదని అంటున్నారు.

రెండవది అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి తమద్వారా మనవి చేస్తున్నాను. వెటర్నరీ డాక్టర్స్‌ను ఎండివోలుగా వేశారు, వారు హాస్పిటల్స్‌ను చూస్తారా? లేక ఆఫీసు వర్కు చూస్తారా? రెండింటికి జస్టిఫై చేయలేని పరిస్థితి ఉన్నది. వెంటనే ఎండివోసుగా పని చేస్తున్న వారిని కేవలం వెటరినరీ డాక్టర్స్‌గానే ఉండేలా ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. సురేందర్ రెడ్డి:— ఒక్క గాలి కుంటువాక్సినేషన్ కే మేము హాఫ్ రేటు సబ్సిడీపై ఇస్తున్నాము. నాలుగు రూపాయలు ఉంటే రెండు రూపాయలకే ఇవ్వడం జరిగింది. మెడవాపు, దొమ్మవాపుకు ఫ్రీగా సప్లయి చేస్తున్నాము. తగినంత సప్లయి ఉంది. వెటర్నరీ డాక్టర్స్‌ను ఎండివోస్‌గా వేయడ వల్ల వర్కు దెబ్బతింటుంది అన్నారు. ఇది వాస్తవమే. దాని విషయంలో పరిశీలించి చర్య తీసుకుంటాము.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి (గద్వాల్):— మంత్రిగారు చెప్పుతున్న జవాబు ఫార్ ఫ్రం ట్రూత్. ఎందుకంటే, ఇక్కడ ఉన్న సప్లయి తెలుసు గ్రామాలలో యీనాడు వెటరినరీ డిపార్టుమెంటుకు సంబంధించి ఎక్కడకు పోయి అడిగినా మందులు కొనడానికి డబ్బులు లేవని చెప్పుతున్నారు. వి.బి.ఆర్.ఐ. కి దొమ్మవాపు, గాలికుంటు, జబ్బవాపు వ్యాధులకు సంబంధించి మందులు తయారు చేయడడానికి కావలసిన బడ్జెట్ రిక్వయిర్‌మెంటు ఎంత? మీరు ఎలోకేట్ చేసింది ఎంత? అడిగింది ఎంత? రిలీజ్ చేసింది ఎంత? మంత్రిగారు ఆ ఫిగర్స్ ఇస్తే విషయాలు బయటపడతాయి. వాస్తవానికి యీరోజు గ్రామ ప్రాంతాలలో ప్రతి శాసన సభ్యునికి తెలుసు, వేలసంఖ్యలో పశువులు చనిపోతున్నాయి. మందులు కొనడానికి డబ్బులు లేవు. ఈ పరిస్థితుల్లో భగవంతుడే వాటిని కాపాడాలి తప్ప ఈ ప్రభుత్వం రక్షణకు వచ్చే పరిస్థితి లేదు. ఈ వివరాలు చెప్పాల్సిందిగా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. సురేందర్ రెడ్డి :—గౌరవసభ్యుడు చెప్పింది వాస్తవం కాదు. గాలికుంటు వ్యాధి విషయంలో టోటల్ వాక్సినేషన్ 1987—88 లో 2.2 లక్షలు చేయడం జరిగింది. అదేవిధంగా 1988—89లో 2.37 లక్షలు చేయడం జరిగింది. హెచ్.ఎస్. వాక్సిన్ 89.52 లక్షలు, దొమ్మవాపుకు 1987—88లో 6.14 డోసెస్ ఇవ్వడం జరిగింది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:— వి.బి.ఆర్.ఐ కి సంబంధించి బడ్జెట్ ఎంత? రిక్వయిర్‌మెంటు ఎంత?

శ్రీ కె. సురేందర్ రెడ్డి:—ఆ విషయంలో సెపరేట్ క్వశ్చన్ వేయండి....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:—పాసిబుల్ సప్లిమెంటరీస్ ఎవరయినా ఎక్స్‌పెక్టుచేసి రావాలి. ఇంతకంటే ఏమి ఎక్స్‌పెక్టు చేస్తారు; ఈ ప్రశ్నలో....

శ్రీ కె. సురేందర్ రెడ్డి :—అధ్యక్షా, ప్రొడ్యూస్ చేసినటువంటి టోటల్ 8-40
వ్యాక్సినేషన్ 251.77 లక్షలు. వాల్యూ రూ. 252.42 లక్షలు. అదే విధంగా పి.బి.ఆర్.ఐ. ద్వారా 1987—88 సంవత్సరానికిగాను 526.26 లక్షలు ప్రొడ్యూస్ అయింది. వాటి కాస్ట్ రూ. 71.49 లక్షలు.

శ్రీ పి. నర్సిరెడ్డి (ముథోల్) :— అధ్యక్షా, గాలికుంటు వ్యాధి అనేది చాలా ప్రమాదకరమైన వ్యాధి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—అధ్యక్షా, నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఇందులో స్పష్టంగా, గ్రామీణ ప్రాంతాలలో గాలికుంటు, దొమ్మవాపు, మెడవాపులకు సరిఅయిన సదుపాయాలు లేన దున. ఆ వ్యాధులవల్ల పశువులు అధిక సంఖ్యలో మరణిస్తున్న మాట వాస్తవమేనా అని అడిగారు.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి:—అధ్యక్షా, నేను అడిగిన సప్లిమెంటరీలో, స్పెసిఫిక్‌గా వి. బి. ఆర్. ఐ. రిక్వయిర్ మెంట్ ఎంత? మాన్యుఫ్యాక్చరింగ్ కెపాసిటీ ఎంత? చేసింది ఎంత? మీ టోటల్ రిక్వైయిర్ మెంట్ ఎంత? రిలీజ్ చేసిన కోటా ఎంత? వీటికి సమాధానం చెప్పించండి.

శ్రీ కె. సురేందర్ రెడ్డి :— అధ్యక్షా, వి.బి.ఆర్.ఐ. పెద్ద సంఖ్యలో టీకా మందు తయారు చేస్తున్నారు. వాళ్ళ బడ్జెట్ సప్లయ్ సవ్యంగా వుంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—అధ్యక్షా, మంత్రిగారు స్పెసిఫిక్‌గా ఆన్సర్ చెప్పకుండా పెద్ద సంఖ్యలో అని అంటే సరిపోతుందా? ఈ సమాధానంతో మీరు సంతృప్తి చెందారా?

శ్రీ కె. సురేందర్ రెడ్డి :—స్పెసిఫిక్‌గా ప్రశ్న వేస్తే జవాబు చెబుతాను.

శ్రీ డి.కె. సమర సింహా రెడ్డి:—అధ్యక్షా, నా ప్రశ్న స్పెసిఫిక్‌గా లేకుండా ఏమయినా యాంటిగ్యుయిటీ వుందా? నా సప్లిమెంటరీ కూడా సవ్యంగానే వుంది. ఇట్ ఈజ్ నాట్ ఈవెన్ హైపోథెటికల్ క్వశ్చన్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— కేవలం వ్యాధులను గురించి అడిగారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి) :—అధ్యక్షా, సరిగా సమాధానాలు రావు. తరువాత టైము అయిపోయింది, అదీ యిదీ అంటూ మీరే అంటారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి ( ఖైరతాబాద్ ) :—అధ్యక్షా, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో మనుషులకు మందులు లేనట్లే యిక్కడ పశువులకు కూడా మందులు లేవు. మీ తెలుగుదేశం ఎం. పి. కే లేవు.

శ్రీ కె. సురేందర్ రెడ్డి :— అధ్యక్షా, వి. బి. ఆర్. ఐ. ద్వారా మాత్రమే కాకుండా, సామర్లకోట నుండి కూడా మందులు తీసుకోవడం జరుగుతుంది. వారికి రావలసినంత కోటా యివ్వడం జరుగుతుంది, షార్టేజ్ ఏమీ లేదు.

శ్రీ డి. కె. సమర సింహా రెడ్డి:—అధ్యక్షా, నాకు సమాధానం వచ్చిందా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ :—డిమాండ్ విషయంలో మాట్లాడేటప్పుడు సమాధానం చెబుతారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ జె. సి. దివాకర రెడ్డి :—అధ్యక్షా, స్పెసిఫిక్ రిప్లయ్ యివ్వమనండి. డిమాండ్ సందర్భంగా ప్రస్తావన చేయండి అంటే, అసలు క్వశ్చన్ అవర్ వుండవలసిన అవసరమే లేదు. ప్రభుత్వం తరపు నుండి సరియగు సమాధానం ఇప్పించండి. ఒక్కొక్క ప్రశ్నకు అరగంటపైన తీసుకోవడం అనేది సరియగు పద్ధతి కాదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ :—మీరు కూర్చోండి. నేను సమాధానం చెప్పిస్తాను.

శాసన సంబంధ వ్యవహారాల శాఖామంత్రి (శ్రీ సి. ఆనందరావు) :—అధ్యక్షా, సమరసింహారెడ్డి గారు అడిగిన క్వశ్చన్ స్టాటిస్టికల్‌గా వుంది. దేనికి ఎంత డబ్బు కేటాయించబడింది, ఎంత ఖర్చు అయింది, యివన్నీ కూడా యిన్‌ఫర్మేషన్ ఎక్సెసబుల్ డాక్యుమెంటులో వుండే యిన్‌ఫర్మేషన్. ఎంత డబ్బు కేటాయించారో ? ఎన్ని యింజక్షన్స్, యివన్నీ సీక్రెట్ యిన్‌ఫర్మేషన్ ఏమీ కాదు. పాలసీ విషయం కూడా కాదు. స్టార్డు క్వశ్చన్స్ విషయంలో "43 (2) (XV) : It shall not require information setforth in accessible documents or in ordinary works of reference;" ఇది అనుబంధ ప్రశ్న కాదు. మెయిన్ క్వశ్చన్స్ కూడా యటువంటివి అడగ రాదు. ఇది అనుబంధ ప్రశ్న అనబడదు. ఇటువంటి స్టాటిస్టికల్ యిన్‌ఫర్మేషన్ స్టార్డ్ క్వశ్చన్స్‌లో వచ్చే వీలులేదని మనవి చేస్తున్నాను.

ముఖ్యమంత్రి (శ్రీ యన్.టి. రామారావు):— అధ్యక్షా, గౌరవనీయులయిన సభ్యులను తమ ద్వారా కోరుతున్నాను. గల్లంతు చేయాలనే విషయం కాకుండా నిజమైనది వుంటే వివరాలు అందిస్తాను. ప్రభుత్వం అంటే ప్రజలకు పూర్తిగా ఓపెన్‌గా. . . .

( ఇంటరప్షన్ )

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— అధ్యక్షా, 'గల్లంతు' అంటే ఇది సీరియస్...

శ్రీ యన్.టి. రామారావు:—అధ్యక్షా, గౌరవనీయ సభ్యులు, వారు అడిగారు—బాగానే వుంది. వారి వెనకాల ఆ పార్టీలోని పది మంది కేకలు వేయడం ఏమిటో అర్థం కావడం లేదు. I strongly object for it.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:— అధ్యక్షా, we are prepared to tolerate the language of the Chief Minister. ఇది ఏమిటి? నాకు అర్థం కాదు. ఇష్టం వుంటే జవాబు చెప్పమనండి. లేకపోతే మానివేయమనండి.

శ్రీ యన్.టి. రామారావు:— అధ్యక్షా, మంత్రి మండలి తరపున మంత్రులు ఆన్సర్ చేస్తున్నారు. నిజంగా సమాచారం కావాలంటే నేను ఇస్తున్నాను. తమ ద్వారా సభకు అందజేస్తున్నాను. కాస్టు ఆఫ్ వ్యాక్సిన్ రూ. 3.66 పైసలు.

అందులో 50 శాతం బెనిఫిషరీ, మిగతా 50 శాతం ప్రభుత్వం భరిస్తుంది. తరువాత వ్యాక్సిన్ డోస్ 1987-88 లో 2 లక్షల 80 వేల డోసులు ఆనాడు సరఫరా చేయబడింది. 1988-89 సంవత్సరంలో 2 లక్షల 87 వేలు డోసులు సరఫరా చేయబడింది.

( ఇంటరప్షన్ )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—ముఖ్యమంత్రి గారి సమాధానం వినండి.

( ఇంటరప్షన్ )

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—మేము 'కేకలు' వేస్తున్నామని వారు అంటున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—నమరసింహారెడ్డి గారు అడిగిన దానికి జవాబు రానివ్వండి.

శ్రీ యన్. టి. రామారావు:—అధ్యక్షా, గాలికుంటు వ్యాధికి సంబంధించి 1987-88 సంవత్సరంలో 2 లక్షల 80 వేల డోసులు సరఫరా చేయడం జరిగింది. 1988-89 లో 2 లక్షల 87 వేల డోసులు సరఫరా చేయడం జరిగింది హెచ్. యస్. వ్యాక్సిన్ ప్రొడక్షన్ 1987-88 లో ఒక కోటి 81 లక్షల 84 వేల డోసులు, హెచ్.యస్. వ్యాక్సిన్ సప్లయ్ ఒక కోటి 10 లక్షల 25 వేల డోసులు అక్కడి వారికి సప్లయ్ చేయబడింది. అదే విధంగా వ్యాక్సినేటెడ్ డోసు 89 లక్షల 62 వేల డోసులు సప్లయ్ చేయడం జరిగింది. తరువాత, ఎథిక్ వ్యాక్సిన్ ప్రొడక్షన్ 6 లక్షల 14 వేల డోసులు, సరఫరా 3 లక్షల 97 వేల డోసులు. ఎందుకంటే మనకు ఎక్కువ వుంది. సరఫరా విషయంలో మనం కుంటుపడడం లేదు. ఇతర రాష్ట్రాలకు కూడా సప్లయ్ చేస్తున్నాము. గౌరవనీయులయిన సభ్యులకు మనవి చేసేది ఏమంటే, సకాలంలో, వ్యాధి నివారణ కోసం మందులు సప్లయ్ చేయడానికి మన రాష్ట్రంలో తగినంత ప్రొడక్షన్ వుందని నిరూపించ డానికే తమ ద్వారా మనవి చేస్తున్నాను. టోటల్ వ్యాక్సిన్ డోస్ 1987-88లో 5 కోట్ల 51 లక్షల 37 వేల డోసులు తయారయినవి. టోటల్ బ్యాక్టీరియల్ వ్యాక్సిన్, పురుగులవల్ల వచ్చే అంటువ్యాధులకు సంబంధించి 2 కోట్ల 51లక్షల 77 వేలడోసులు, వి.బి.ఆర్.ఐ. ద్వారా 1987-88 సంవత్సరానికిగాను వైరస్' అంటే గాలి దోషాల వల్ల వచ్చే అంటువ్యాధులకు 5 కోట్ల 26 లక్షల 20 వేల డోసులు సప్లయ్ చేయబడ్డాయి. దీని కాస్టు రూ. 3 కోట్ల 23 లక్షల 91 వేలు టోటల్ వ్యాల్యూ వుంది. గౌరవనీయులయిన సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఈనాడు మనం మనకు కావలసిన దానికంటే ఎక్కువ తయారు చేస్తున్నాము. 50 శాతం సబ్సిడీకి యివి సప్లయి చేయడం జరుగుతోంది. సాధ్యమైనంతవరకు పశుగణం మీద వుండే భక్తి ఆది నుండి రైతులను ఆదుకుంటున్న పశుగణం గురించి పూర్తిగా ఈ విషయంలో శ్రద్ధ తీసుకోబడుతుందని గౌరవనీయులయిన సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు (మెట్‌పల్లి):— అధ్యక్షా, ఆన్సర్ లెంగ్తీగా వుంటే రిటెన్‌గా యివ్వాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి:—అధ్యక్షా, నాకు అవకాశం యిచ్చారు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:—అధ్యక్షా, సప్లిమెంటరీ అడగడానికి నాకు అవకాశం యిచ్చారు కదా. మంత్రిగారు సమాధానం చెబుతూ వ్యాధులు లేవు అనే ధోరణిలో సమాధానం చెప్పారు. నేను సప్లిమెంటరీ వేశాను. వి.బి.ఆర్.ఐ. ఏదయితే ప్రొడక్షన్ చేస్తూ వుందో, వాస్తవానికి అక్కడ సక్రమంగా ప్రొడక్షన్ కావడానికి తగినంత నిధులు వారికి అందడం లేదు. అందువల్ల మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా మీకు యిచ్చినటువంటి రిక్వయిర్‌మెంట్ ఎంత? వాళ్ళు మ్యానుఫాక్చర్ చేసింది ఎంత? మీరు సరఫరా చేసింది ఎంత అని చాలా క్లియర్‌గా అడిగాను. యాంబిగ్విటీ ఏమీ లేకుండా నేను చాలా క్లియరుగా ఆ ప్రశ్న అడిగాను. అటువంటప్పుడు ముఖ్యమంత్రిగారు లేచి మేము ఏదో కేకలు వేస్తున్నామని, గల్లంతు చేస్తున్నామని పదజాలం వాడారా? లేదా? మేము కూడా చెప్పగలము. ముఖ్యమంత్రి కేకలతో గొడవగా తయారు అవుతుందేమో అనేది మా భావం. కేకలు, గల్లంతు, ఏమిటండీ? Let him xxx

( Interruptions )

Sri N. T. Rama Rao:— What is going on? What is the meaning of it ?

( Interruption )

**Mr. Deputy Speaker :**— Whatever unparliamentary Mr. Samarsimha Reddy, said, it would be expunged.

( Interruption )

Sri D. K. Samarasimha Reddy:— What is unparliamentary ?

( Interruption )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— *** అని మీరు అనకూడదు. 8-50 గ. ఉదయము

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— కేకలు అంటే, గల్లంతు అంటే, అన్‌పార్లమెంటరీ, ముఖ్యమంత్రిగారు చెప్పినది అన్‌పార్లమెంటరీ కాదని మేము చెప్పినది అన్‌పార్లమెంటరీ అవుతుందా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— కేకలు, గొడవ చేస్తున్నారు అన్నది వేరు. మీరు అన్నది *** మాత్రము చాలా తప్పు.

( ఇంటరప్షన్ )

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— ఏది అన్‌పార్లమెంటరీ, ఏది తప్పో మీకు అర్థం అయితే కదా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— అది డిగ్నిఫైడ్ కాదు, అన్‌డిగ్నిఫైడ్.

( ఇంటరప్షన్ )

---

xxx Expunged as ordered by the Chair.

Sri D. K. Samarasimha Reddy:—*** is not unparliamentary?

Mr. Deputy Speaker:— I am reading the relevant portion: "If the Speaker is of opinion that a word or words has or have been used in debate which is or are defamatory or indecent or unparliamentary or undignified......" So, I am expunging.

( Interruption )

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— ఏది ఇన్‌డీసెంటో, ఏది అన్‌డిగ్నిఫైడో కాస చెప్పండి. కేకలు, గల్లంతు మీకు డిగ్నిఫైడా? *** అంటే అది ఇన్‌డీసెంటా? ఏ చట్టములో అన్‌పార్లమెంటరీ అని ఉందో నాకు చూపించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— కేకలు, గొడవ చేస్తున్నారు అన్నది వేరే విషయం. మీరు *** అన్నది అన్‌డిగ్నిఫైడ్. మీరు ఇప్పుడు *** అని ఆనరబుల్ చీఫ్ మినిస్టర్ గారిని అన్నారు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— *** కాదు, *** అన్నాను.

( ఇంటరప్షన్ )

శ్రీ సి. ఆనందరావు :— అసలు ఏ వర్డ్ ఇన్‌డీసెంట్, ఏ వర్డ్ ఇన్‌డీసెంట్ కాదనేది మనకు భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు. తమరి అభిప్రాయం ఫైనల్. మీరు చెప్పినది అందరికీ బైండింగ్. మీరు ఎక్స్‌పంజ్ చేశారు.

( ఇంటరప్షన్ )

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :— ముఖ్యమంత్రిగారు సభ్యులను గలాభా చేయదలచుకుంటే నేను చెప్పలేను కాని లేకపోతే వివరాలు ఇస్తానని చెప్పి వారు అన్నారు. సభ్యులు గలాభా చేయాలని కాదు. వారు స్పెసిఫిక్‌గా మీ ఎలాట్‌మెంట్ ఎంత, మీరు ఎంత రిలీజ్ చేశారు, లాబరేటరీ రిక్వయిర్‌మెంట్ ఎంత అని స్పెసిఫిక్ క్వశ్చన్ అడిగారు. వారి దగ్గర సమాచారం రెడీగా లేకపోతే రేపు తెప్పించి ఇస్తానని చెప్పవచ్చు.

( ఇంటరప్షన్ )

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, మీరు వాదనకు అవకాశం ఇస్తే ఎట్లాగ, సప్లిమెంటరీకి అవకాశం నాకు ఇవ్వండి.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :— సమరసింహారెడ్డిగారు తప్పు చెప్పలేదు. వారు ఆ విధంగా మాట్లాడడం మంచిదికాదు, *** అని చెప్పేది అంటే వారు కంట్రోలులో ఉండడం మంచిది అని చెప్పారు తప్ప No mental intention is there. ఇప్పుడు మనకు కావలసినది intention of the speaker. The intention of the speaker is not bad. వారు చెప్పినది ఏమిటంటే పదజాలం

---

xxx Expunged as ordered by the Chair.

కొంచెము ఎక్కువగా మాట్లాడినారు; గలాభా చేస్తున్నారని అన్నారు. ఆ మాట ఏమిటంటే అనకూడదు అనే ఉద్దేశముతో అన్నారు తప్ప మరో తప్పు ఉద్దేశముతో అనలేదు. That is what I am to state, Sir.

(ఇంటరప్షన్)

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:—మన క్వశ్చన్ అవర్‌లో సప్లిమెంటరీస్ అడగడం ద్వారా సమస్యలు పరిష్కారం కావాలి. అంతేకాని అల్లరి చేసుకో కూడదు. ***అల్లరి, కేకలు వీటన్నిటికి బాదర్ కావలసిన అవసరం లేదు. మీరు 'కేకలు' తీసేయండి, 'అల్లరి' తీసేయండి,*** తీసేయండి. అది పెద్ద సమస్య కాదు, మీరు ఆల్‌రెడీ ఎక్స్‌పంజ్ చేశారు. ఒక సప్లిమెంటరీకి చెప్పమని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈ పశువులకు వచ్చే జబ్బుల నివారణకు ఫ్యాక్టరీలలో ప్రిపేర్ చేస్తున్న మందులు డిస్ట్రిక్ట్ నుంచి మండలి హెడ్ క్వార్టర్స్ వరకు...

శ్రీ సి. నర్సిరెడ్డి:—ఏమిటండీ ఇది? నన్ను చెప్పనిస్తూ అనేది వాదనకు అవకాశమిచ్చి నన్ను అడిగకుండా చేశారు. నాకు అర్థం కాదు, ఇది పద్ధతేనా? నేను సగము అడిగాను....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—అయిపోయిన దానిమీద చర్చ అనవసరం. రూలింగ్ ఇచ్చాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:—ఈ సభలో అనవసరమైనటువంటి అల్లరులు ఇరుపక్షాల వారు లేవదీస్తున్నారు. ఇది సరయిన పద్ధతి కాదు. ఇరు పక్షాలను కంట్రోలు చేయవలసిన బాధ్యత మీ మీద ఉందని చెబుతున్నాను. ఈ సభ గల్లంతుల కోసం కాదు. మనం సమాధానాలు చెప్పుకోవడం, చర్చించుకోవడం కోసం దీనిని సాగించమని నేను కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—చెప్పండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:—ఈ గాలికుంటు వ్యాధి అనేది చాల ప్రమాదకరమైన వ్యాధి పశువులకు వస్తోంది. ఈ వ్యాధి వచ్చిన పశువులు దాదాపు 80, 90 శాతం చనిపోవడం జరుగుతోంది. ఇందులో చాలావరకు పేదవారే ఈ పశువులపైన ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నారు. వారే ఎక్కువ భాగం నష్ట పోతున్నారు. పెద్ద వారు ట్రాక్టర్స్ పెట్టుకొని వ్యవసాయం చేస్తున్నారు. వారికి పశువులు తక్కువ ఉన్నాయి. వారు నష్టపోయేది తక్కువ. మీరు ఈ వాక్సిన్ 50 శాతం ఖరీదు పైన చేస్తున్నప్పుడు ఇది ఎంత వరకు న్యాయం? ఈ రోజు రాష్ట్రములో ఏ వ్యాధికి అయినా వేక్సిన్ సప్లయి చేసేటప్పుడు ఈ గాలికుంటు వ్యాధికి ఇచ్చే వేక్సిన్‌కి తప్ప 50 శాతం ఖరీదుకి ఇచ్చేది ఏదీ లేదు. దీనికి ఆ 50 శాతం తొలగించి అవసరమైనంతవరకు ఈ వాక్సిన్‌ను ఫ్రీగా సప్లయి చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా అని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కె. సురేందర్ రెడ్డి:—గాలికుంటు వ్యాధి వైరస్ ఇన్‌ఫెక్షన్. దీని వలన పశువులు చావవు. దీనికి ఇన్‌ఫెక్షన్ అయిన తరువాత క్యూర్ అనేది ఏమీ లేదు. ఉపశమనం చేయడం మాత్రమే జరుగుతుంది.

---

*** Expunged as ordered by the Chair.

శ్రీ సి. నర్సిరెడ్డి:—వ్యాధి వచ్చిన తరువాత వేక్సిన్ ఇవ్వాలని అడగడం లేదు. వ్యాధి రాకుండా అరికట్టడానికి 50 శాతం రేటు పైన కాకుండా ఫ్రీగా ఇవ్వడానికి ఆలోచిస్తారా?

శ్రీ కె. సురేందర్ రెడ్డి:—ప్రతి గ్రామములోను రెయినీ సీజన్ స్టార్ట్ కాక ముందే ఈ వేక్సిన్ ఇవ్వడం జరుగుతోంది. 1987-88లో 2.2 లక్షల వాక్సిన్స్ ఇవ్వడం జరిగింది. 1988-89లో 2.37 లక్షల వాక్సిన్ ఇవ్వడం జరిగింది. ఇది వేరే ఫ్యాక్టరీల నుంచి కొనగా మనకు రూ. 3-55 పైసలు పడుతుంది. మొత్తం ఓవర్ హెడ్ ఛార్జెస్ కలిసి రూ. 4 అవుతోంది. అందుకే 50 శాతం సబ్సిడీపై ఇవ్వడం జరిగింది. మన వి.బి.ఆర్.ఐ.లో తయారు చేస్తున్న మందులు ఫ్రీ ఆఫ్ కాస్ట్ చేస్తున్నాము. ఇప్పటికే అన్ని ఫెసిలిటీస్ కల్పిస్తూ ఉన్నప్పటికి కూడా వారికి ఈ కన్సెషన్ 50 శాతం మీద ఇవ్వడం జరుగుతోంది. ఫ్రీగా అంటే అంత ఈజీగా చేసే వీలు లేదని మనవి చేస్తున్నాను.

## కృత్రిమ వర్షాలు

72—

* 8507 – సర్వశ్రీ బి. బాల్ రెడ్డి (కార్వాన్), ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్), ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలకపేట), ఆర్. రవీంద్రనాథ రెడ్డి (అలంపూర్), యం. కాశిరెడ్డి, సి.హెచ్. జయరాంబాబు (గుంటూరు):— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఇజ్రాయిల్, రష్యా, అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్స్ మున్నగు దేశాలు ప్రయోగాలు జరిపినట్లు, కృత్రిమ వర్షాలు మాత్రమే వర్షాభావ పరిస్థితికి నివారణోపాయమని పరిసర వాతావరణ శాస్త్ర నిపుణుడు కూడా అయిన ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ టి. శివాజీరావు సూచించిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

(ఆ) అయినచో, రాష్ట్ర ప్రభుత్వం తదనుగుణంగా చర్యలు తీసుకుంటుందా?

ముఖ్యమంత్రి తరపున ఆర్థిక శాఖామంత్రి (శ్రీ ఎం. రాజయ్య):— (అ) ప్రొఫెసరు టి. శివాజీరావు సభ్యులుగా ఉన్న నిపుణుల సంఘం "కృత్రిమ వర్షాలు — ఏరియల్ సీడింగ్" అనే అంశం మీద నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించింది.

(ఆ) ఈ నివేదికలో దీర్ఘకాలిక, స్వల్పకాలిక కార్యక్రమాలు ఉన్నాయి. 1988, వర్షాకాలంలో రూ. 23 లక్షల వ్యయంతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ పరీవాహక ప్రాంతాలలో నోడల్ ఏజెన్సీగా నీరు భూమి నిర్వహణలో శిక్షణ — పరిశోధన సంస్థ అయిన "వాలంటరీ"

---

xxx Expunged as ordered by the Chair.

క్లౌడ్ సీడింగ్ కార్యకలాపాలను ప్రయోగాత్మకంగా చేపట్టాలని స్వల్పకాలిక కార్యక్రమంలో నిర్ణయించింది. అయితే వర్షాలు బాగా కురిసినందు వల్ల ఈ కార్యక్రమాన్ని విరమించుకోవడం జరిగింది. రూ. 7.5 కోట్లు నిర్వహణ వ్యయంతో అవసరమయిన పరికరాలతో ఒక ప్రయోగాత్మక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నది దీర్ఘకాలిక కార్యక్రమం క్రిందికి వస్తుంది. ఈ కార్యక్రమాన్ని పరిశీలన నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన పరిషత్తుకు పంపడం జరిగింది.

శ్రీ బి. బాల్ రెడ్డి:—అధ్యక్షా, కరువు జిల్లాలలో భారీ నీటి ప్రాజెక్టులు 9-00
లేనందున, కృత్రిమ వర్షాలు కురిపించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? జంట ఉదయం
నగరాలలో నీటి ఎద్దడి తీర్చడానికి కనీసం మూడు మాసాలకు ఒకసారి కృత్రిమ వర్షం కురిపించటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? దానికి గాను ఎంత ఖర్చవుతుంది? రసాయనిక పదార్థాలతో కలిసితే కానీ కృత్రిమ వర్షం పడదు అంటున్నారు. ఆ ప్రక్రియ ద్వారా వచ్చిన నీరు త్రాగడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంటున్నారు. దానికి నివారణ కనుగొన్నారా? దీనిని ప్రజలకు ఏ విధంగా ఉపయోగం చేసే ప్రయత్నం చేస్తున్నారు? పూనాలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటలర్జీ—కృత్రిమ వర్షాల సాంకేతిక విజ్ఞానానికిగాను సలహా ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం వాటిని తీసుకుంటుందా? వివరాలు తెలపాలి. రామారావుగారు విశ్వామిత్ర పాత్రలో చిత్రంలో నటిస్తూ....

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—ప్రశ్నకు సంబంధించి స్పెసిఫిక్‌గా అడగండి.

శ్రీ బి. బాల్ రెడ్డి:—విశ్వామిత్ర సృష్టికి ప్రతిసృష్టి చేసిన వాడు. రామారావుగారు కూడా...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—సంబంధం లేని విషయాలను ప్రస్తావించ రాదు.

శ్రీ ఎం. రాజయ్య:—గౌరవ సభ్యులు మంచి ప్రశ్నలు అడిగారు. కానీ వాటిని డైల్యూట్ చేసే ప్రశ్న ఆఖరుకి అడిగారు. వారు పరిశోధనలు చేస్తున్నారా అంటూ, ఆ నీరు త్రాగడం వల్ల ప్రజలకు హానీ కలుగుతుందా అన్నారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలన నిమిత్తం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక విజ్ఞాన పరిషత్తుకు పంపడం జరిగిందని తెలిపాను. పరిశీలనలోనే ఉంది. ఇక వర్షాలు పడడం, దాని వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినడం అనేది రెండవదశ.

శ్రీ బి. బాల్ రెడ్డి:—ఒక డివిజన్ ఈ పని గురించి ప్రారంభించడం జరిగింది. అది జంట నగరాలకు నీటి ఎద్దడి తీర్చడానికి ఇప్పటికయినా పని చేస్తుందా? టెక్నికల్ డివిజన్ పని చేస్తున్నదా, లేదా?

శ్రీ ఎం. రాజయ్య:—గౌరవ సభ్యులు కరువు నివారణకు అని అడిగి, తిరిగి జంట నగరాల విషయం అడుగుతున్నారు. ఈ కృత్రిమ వర్షాల వల్ల జరిగే ప్రయోజనం పంటలకయితేనేమి, జంట నగరాల నీటి ఎద్దడి తీర్చడానికయితేనేమి రెండూ ఒకటే, కానీ అసలు విషయం పరిశీలనలో ఉంది. వారికి గల ఆవేదన మాకూ ఉంది. విషయం ఇంకా పరిశీలనలోనే ఉంది కనుక వర్షాలు పడడం, పంటలకా, జంట నగరాల నీటికా అనేది రెండవ ప్రశ్న.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:—అధ్యక్షా, సభ్యులు ప్రశ్న అడిగారు అంటే, పేపర్‌లో చూసో, ఎవరయినా చెప్పిందో లేక తమకు తోచినదో అడుగుతారు. ఈ ప్రశ్న పేపర్‌లో చూసిన తరువాత వేశాము. ఈ కృత్రిమ వర్షాలు కురిపించడానికి అసలు ఫీజిబిలిటీ ఉందా? పైలెట్ ప్రాజెక్టు చేపట్టడం కోసం రూ. 7.5 కోట్లు నిర్వహణ వ్యయం అంటున్నారు. అసలు ఎంత డబ్బు ఖర్చు చేస్తే, ఎంత నీరు వస్తుంది? ఫీజిబిలిటీ ఉందా లేదా? అది చెప్పండి. నిపుణుల సంఘం నివేదిక వచ్చిందన్నారు. దానిలో ఏం చెప్పారు? ఆ నీరు వ్యవసాయానికి పనికి వస్తుందా? త్రాగడానికి పనికి వస్తుందా? పైలెట్ ప్రాజెక్టు ఉందన్నారు. వర్షాలు రాని ప్రాంతాలలో ఇంప్లిమెంట్ చేయాలి. మామూలుగా తెలుగుదేశం ప్రభుత్వం ఏమయినా ప్రాజెక్టుల అమలు చేపడితే, వెనుకా, ముందూ చూసుకోకుండా చేస్తుంది. అదే రకంగా ఈ కార్యక్రమం కూడా చేపట్టి, వెనక్కి రావడం అనేది కాకుండా ఉండాలని చెబుతున్నాను. ఎక్స్‌పెరిమెంటల్‌గా ఎప్పుడు, ఎక్కడ ప్రయోగిస్తారు?

శ్రీ ఎం. రాజయ్య:—ఇప్పుడే మనవి చేశాను. ప్రాజెక్టు రిపోర్టు ఒకటి తయారు చేశారు. దానికి రూ. 7.5 కోట్లు వ్యయంతో ఎక్విప్‌మెంట్ కొంటే లాంగ్ టర్మ్‌లో దీనిని చేపట్టే అవకాశం ఉండవచ్చని అన్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:—అడిగిన దానికి సమాధానం రాలేదు. . . .

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, దీని విషయంలో టెక్నికల్‌గా కొంత చెప్పాలి. మేఘాలు ఉంటేనే, మేఘాల మీద హెలికాప్టర్ ద్వారా కానీ ఎయిర్‌లైన్స్‌కి సంబంధించిన విమానం ద్వారా కానీ సీడ్లింగ్ చేయాలి. అందులో ముఖ్యంగా అమ్మోనియా, ఉప్పు ఉంటాయి నేను ఉత్సుకతతో పరిశీలించాను. దాని వల్ల అంత ప్రయోజనం లేదు. కున్నంగా దీని విషయం తెలుసుకున్నాను. ముందు మబ్బులు ఉండాలి. దాని మీద సీడ్లింగ్ చేయాలి. అసలు మబ్బులే లేనప్పుడు సీడ్లింగ్ దేని మీద చేస్తాము? కనుక ఆ పని చేయడం అనవసరం అనే భావన కలిగింది. నిపుణుల రిపోర్టును పరిశీలించాము. కానీ మబ్బులు లేకపోతే చేసినా ప్రయోజనం లేదు. వృథా అవుతుంది అని మా విశ్వాసం.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:—అసలు ఫీజిబిలిటీ ఉందా?

శ్రీ ఎన్. టి. రామారావు:—కొన్ని రాష్ట్రాలలో పరిశీలించారు. ఆర్టిఫిషియల్ రెయిన్స్ తమిళనాడులో ప్రయత్నించారు. కావలసిన సహాయం వారినుంచే పొందాలి. వారిని నేను అడిగాను. ఫలితం వచ్చిందా అంటే రాలేదు అన్నారు.

అన్నారు. ఎక్కడయితే ప్రయోగం చేసి విఫలం కావడం అయిందో, మనం వాటిని తెచ్చి, లక్షల రూపాయలు వృధా చేయడం సరికాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఈ రు. 7.50 కోట్లు ప్రాజెక్టును విత్ డ్రా 9-10 ఉ. చేసుకొని ప్రివెంటివ్ మెజర్ క్రింద ఇంకొక ప్రాజెక్టుకు ఇంప్లిమెంటు చేయడానికి ఆలోచన చేస్తారా ?

శ్రీ ఎన్.టి. రామారావు :—ఆలోచన చేస్తాము.

శ్రీ ఎం. కాశిరెడ్డి :— గత వంద సంవత్సరాల కాలంలో సంభవించిన కరువు ఈనాడు ప్రకాశం జిల్లాలో తాండవిస్తోంది. 4 సంవత్సరాల నుంచీ తుఫానువల్ల గానీ, వర్షాలు లేకపోవడం వల్ల గానీ బాధ పడుతూ వస్తున్నాము. అంతకు ముందు ఏదో కొద్దిగా వాటర్ ఉండేది. ఇప్పుడు అటువంటి పరిస్థితి కూడా లేదు. నవంబరులో తీవ్రమయిన కరువు వచ్చింది. బోర్ వెల్స్ కూడా పని చేయడం లేదు. మంచినీళ్ల కొరకు కోట్ల రూపాయలు ఖర్చు చేయవలసి అవసరం ఉంది. కనుక ప్రకాశం జిల్లాలోనయినా మేఘాలున్నప్పుడు ఈ కృత్రిమ వర్షాలు కురిపించడానికి అవకాశం ఉన్నదా ?

శ్రీ ఎం. రాజయ్య :— ఇప్పుడే గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. అది ఇంకా ప్రాసెస్‌లోనే ఉంది. అయినా మా ప్రాంతంలో వర్షం కురిపిస్తారా అంటున్నారు. అది సక్సెస్ అయితే వర్షం కురిపించడానికి వారి జిల్లాలో తప్ప కుండా ప్రయత్నం చేస్తాము.

Sri N. Indrasena Reddy :–When there is no scope, where is the question of going to Prakasam District or X Y districts?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—మీరు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు కదా ముఖ్యమంత్రిగారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : — ముఖ్యమంత్రిగారు అవకాశమే లేదు అంటున్నారు. మంత్రిగారు దానిని కాంట్రడిక్ట్ చేస్తున్నారు.

శ్రీ ఎన్. టి. రామారావు :—పరిశీలిస్తాము అన్నాను. ప్రస్తుతానికి అటువంటి ఉద్దేశ్యం కూడా లేదు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—తమిళనాడులో 4 సంవత్సరాల క్రితం ఎక్స్‌పెరిమెంట్ చేసారన్నారు. ఆస్ట్రేలియా ఎక్స్‌పర్ట్స్ చేసారు. అప్పటికీ, ఇప్పటికీ టెక్నాలజీ బాగా ఇంప్రూవ్ అయింది. ఫారిన్ కంట్రీస్‌లో టెక్నాలాజికల్‌గా ఇంప్రూవ్ అయినప్పుడు ఇప్పుడు మరలా డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో మేఘాలున్నప్పుడు ఎక్స్‌పెరిమెంట్ చేసి ఎంత వరకూ పాజిబిలిటీ ఉందనేది ట్విన్ సిటీస్‌లో కాకపోయినా, డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో ఎక్స్‌పెరిమెంట్ చేయ డానికి ప్రయత్నం చేస్తారా ? Obtaining the information and the technology available with foreign countries for the time being.

శ్రీ ఎన్.టి. రామారావు :— గౌరవ సభ్యులు చేసిన సూచనను పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

## నూనె పంపిణీ

73—

*9522–శ్రీ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్):— ఆహారము మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని నూనె మిల్లుల యజమానులు స్వచ్ఛందంగా లెవీ ఇచ్చుటకు అంగీకరించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, వారికి ఏమైనా రాయితీలను ప్రకటించారా;

(ఇ) నూనె పంపిణీని క్రమ బద్ధం చేయటానికి తీసుకో సంకల్పించిన చర్య లేమి?

ఆహార, పౌర సరఫరాల శాఖామంత్రి (శ్రీ జి. నారాయణప్ప) :— (అ) వేరుసెనగ నూనె మిల్లులు యజమానులు, తమ ఉత్పత్తిలో 15 శాతాన్ని, మద్రాసులోని బహిరంగ మార్కెటులోని సగటు టోకు ధర కంటే కిలో ఒక్కొంటికి 3 రూపాయల తక్కువ ధరతో స్వచ్ఛందంగా సరఫరా చేయడానికి అంగీకరించారు.

(ఆ) ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకోసం మిల్లర్ల వద్ద ఉంచిన నూనెను స్టోరేజీ పరిమితి నుండి మినహాయించడమయింది.

(ఇ) వేరుసెనగ నూనెను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిత్యావసర వస్తువుల సంస్థ ద్వారా తీసుకొని దానిని పట్టణాలలో, చౌక ధరల దుకాణాలు కాకుండా గుర్తింపుపొందిన ఇతర సహకార సంఘాల ద్వారా కార్డుకు ఒక కిలో చొప్పున విక్రయించే ఏర్పాటు చేయవలసినదిగా కలెక్టర్లను ఆదేశించడం జరిగింది.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :—మంత్రిగారు నూనె మిల్లులపైన లెవీ పెడుతున్నామన్నారు. టోటల్‌గా నూనె మిల్లులు లెవి ఇస్తున్నారు? మన రాష్ట్రానికి కావలసిన రిక్వైర్‌మెంట్ ఎంత? ఇది పోగా ఎంత ఇంపోర్ట్ చేసుకొంటున్నాం?

శ్రీ జి. నారాయణప్ప :—మన రాష్ట్రంలో 734 నూనె మిల్లులున్నాయి. నూనె ఉత్పత్తి 36,000 టన్నులు. ఆ ఉత్పత్తిలో నెలకు దాదాపు 25,500 టన్నులు వస్తున్నది. లెవీ పద్ధతిని సుప్రీంకోర్టు కొట్టివేసెనందువల్ల మిల్లర్లతో సంప్రదింపులు జరిపి నూనె తీసుకొని సరుఫరా చేస్తున్నాము.

శ్రీ వి. శ్రీరాములు :—వచ్చేది మనకు సరిపోదు. ఎంత ఇంపోర్ట్ చేసుకొంటున్నారు? దాదాపు 30 లక్షల టన్నుల నూనె మనకు ప్రతి సంవత్సరం కావాలని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. మన రాష్ట్రానికి మన మిల్లర్ల ద్వారా ఇచ్చేది సరిపోదు. మీరు ఎంత ఇంపోర్ట్ చేసుకొంటున్నారు?

శ్రీ జి. నారాయణప్ప :— కేంద్ర ప్రభుత్వం వారే ఇంపోర్ట్ చేసుకొని పామోలిన్ ఆయిల్ కానీ, సన్‌ఫ్లవర్ ఆయిల్ కానీ, సోయాబీన్ ఆయిల్ గానీ 1987–88 సంవత్సరానికి 1,16,749 టన్నులు మన రాష్ట్రానికి కేటా

యించారు. అది సరఫరా చేసాము. 1988 నవంబరు, ఫిబ్రవరిలో 10,500 టన్నులు ఇచ్చారు. ఈ అలాట్‌మెంట్ మన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం అమ్ముతున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :— మన రాష్ట్ర అవసరాలు ఎంత? 36,000 టన్నులు ఉత్పత్తి అన్నారు. ఇంతవరకూ మిల్లర్స్ దగ్గర తీసుకొని లెవీ క్రింద తీసుకొన్నది ఎంత? పంపకం చేసింది ఎంత? ఏ రేటుకి ఇచ్చారు? అవసరాలకు పోను ఎంత తరుగు అవుతోంది? దానిని భర్తీ చేయడానికి ప్రయత్నాలు ఏమీ చేస్తున్నారు?

శ్రీ జి. నారాయణప్ప :—లెవీ విధానాన్ని సుప్రీంకోర్టు కొట్టేసినందువల్ల మిల్లర్స్‌తో సంప్రదింపుల జరిగినప్పుడు వాళ్ల ఉత్పత్తిలో 15 శాతం ఇస్తామని చెప్పారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— మీరు ఎంత తీసుకొన్నారు? ఎంత పంపకం చేసారు? అవసరాలు ఎంత? ఎంత తక్కువ ఉంది? చేస్తున్న ప్రయత్నం ఏమిటి?

శ్రీ జి. నారాయణప్ప:— మిల్లర్లనుంచి 8583 టన్నులు తీసుకొన్నాము. దానిని మన స్టోర్స్ ద్వారా అమ్మడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, నేను అడిగిన దానికి సమాధానం వచ్చిందేమో మీరే చెప్పండి మీరు గమనించారు. నేను క్లియర్‌గా అడిగాను. మిల్లర్స్‌తో సంప్రదింపుల ద్వారా ఎంత తీసుకొన్నారు? ఏ ధరకు విక్రయించారు ఎంత సప్లయి చేసారు? అవసరాలకు ఎంత తక్కువ అవుతోంది?

శ్రీ జి. నారాయణప్ప: — మిల్లర్స్ ద్వారా తీసుకొంది 8583 టన్నులు. దానిని రు. 15.45 లకు ఒక కేజీ అమ్మాము. ఇప్పుడు ఇంకా ఆ నూనె కొన్ని జిల్లాలలో నిల్వ ఉంది అని మనవి చేస్తున్నాను. పూర్తిగా ఖర్చు కాలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— తరుగు ఎంత? ఏవిధంగా ఆ తరుగును భర్తీ చేయాలనుకుంటున్నారు? కేంద్ర ప్రభుత్వం ఎంత సప్లయి చేస్తున్నది? ఒకసారి ఒక లక్ష పైన చేసింది అన్నారు. ఈ సంవత్సరం 15 వేల టన్నులు అన్నారు. తరుగు ఎట్లా భర్తీ చేస్తారు. లక్షా ఆరువేల టన్నుల నుంచి 15 వేల టన్నులకు తగ్గింది అన్నారు.

శ్రీ జి. నారాయణప్ప:—మనం అడిగింది కేంద్రప్రభుత్వం వాళ్లు ఇవ్వడం లేదు.

శ్రీ కుడుపూడి ప్రభాకర రావు:— మన రిక్వైర్‌మెంట్ ఎంత? తరుగు ఎంత? అని అడిగితే ప్రతి దానికి కేంద్ర ప్రభుత్వం మీద చెబుతారేం? తరుగు ఎంత ఉంది? ప్రతి దానికి కేంద్ర ప్రభుత్వం మీద సాకు చెబుతున్నారు.

శ్రీ జి. నారాయణప్ప:— ఇంపోర్ట్ చేసిన ఆయిల్ అంతా వాళ్ళే సప్లయి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మనకు కేటాయించిన నూనె మాత్రం అమ్ముతున్నాము. కొన్ని నెలల్లో ఎక్కువ ఇస్తున్నారు. కొన్నిసార్లు తక్కువ ఇస్తున్నారు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:— అసలు రిక్వైర్ మెంట్ ఎంత? మన రాష్ట్ర అవసరాలు ఎంత?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :— ముఖ్యమంత్రిగారిని కలుగజేసుకొని చెప్పమనండి. సమాధానం సరిగా రావడం లేదు. మన రాష్ట్రంలో ప్రొడక్షన్ ఎంత? రిక్వైర్ మెంట్ ఎంత ఉంది? డెఫిసిట్ ఎంత ఉంది?

9-20, ఉ. శ్రీ ఎన్. టి. రామారావు: — రాష్ట్రానికి రిక్వయిర్ మెంట్ నెలకు 26 వేల 374 టన్నులు కావాలి. కానీ మనకు కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి సంభవిస్తున్నది 2 వేల 204 టన్నులు మాత్రమే. ఇప్పుడు స్వానె మిల్లుల దగ్గర నుంచి తీసుకుంటున్నది కేవలం 851 టన్నులు, మనకు సంక్రమిస్తున్నది ఇది, కావలసింది ఇది. కాబట్టి ఏదో విధంగా నీనిని అడ్జస్ట్ మెంట్ చేయడం జరుగుతుంది కానీ మనకు కావలసిన సరుకు లభించడం లేదు. కేవలం 15 శాతం చేసి నందువల్ల మనకు వచ్చేది 851 టన్నులు మాత్రంగానే వుంది. ఇది వివరంగా సభ్యులకు అందజేస్తున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:— మన ప్రొడక్షన్ ఎంత వున్నది ?

శ్రీ ఎన్. టి. రామారావు:—అయ్యా లెవీ అనేదిలేదు. ఈ నాడు మీ అందరికి తెలుసు. వేరుశెనగ గింజలు అమ్ముకొనే దానిమీద ఏమీ లేదు. ఇప్పుడు ఇతర రాష్ట్రాలకు కూడా ఎగుమతి అవుతున్నాయి. కేవలం క్రొత్త పాలసీ ప్రకారంగా మిల్లుల వారే వచ్చి ప్రభుత్వానికి మేము 15 శాతం ఇస్తామన్నారు. దానికి మేము ఒప్పుకొన్నాము. ఇది వరకు రాయలసీమలో 25 శాతం, తెలంగాణా, ఆంధ్రలో 15 శాతం వుండేది. కాబట్టి అందరికీ యూనిఫారమ్‌గా వుండాలని వారు 15 శాతం లెవీ ఇస్తామంటున్నారు. గౌరవంగా అంగీకరించడం జరిగింది. వారే ఇస్తామన్నారు. బలవంతంగా వారి దగ్గర నుండి తీసుకొనే ప్రశ్నే లేదు. వారు ఇస్తున్న దానిని ప్రజా సౌకర్యార్థం ఆమోదించడం జరిగింపని మనవిచేస్తున్నాను. ధర విషయంలో కూడా మహారాష్ట్రంలో ఏ విధంగా వుంటుందో యావరేజ్ తీసుకొని దానికంటే మూడు రూపాయలు తక్కువకు మేము ఇస్తున్నామని వారే అన్నారు. కాబట్టి వారు చేసిన దానిని అమలుపరచడం జరుగుతుంది. కానీ ఏ విధంగా కూడా ఈ విషయంలో ప్రభుత్వం దురుసుగా ప్రవర్తించడం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:— 26 వేల టన్నులు మనకు అవసరం అయితే 800 టన్నులతో ఎలా ముడిపడుతుందండి ?

శ్రీ ఎన్. టి. రామారావు:—ప్రభుత్వానికి లెవీ కావాలని పెడితే సుప్రీం కోర్టు కొట్టివేసింది. వారే కొనుక్కొంటున్నారు. వాడుకొంటున్నారు. మరి దీని విషయంలో మేము ఏమి చెప్పేది ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— మరి ప్రభుత్వం ఈ లోటును ఎలా భర్తీ చేస్తుంది ?

శ్రీ ఎన్. టి. రామారావు:— మార్కెట్‌లో వుండే దానిని బట్టి కొను క్కొంటున్నారు.

వైద్యశాఖలో పదవులను భర్తీ చేయుటపై నిషేధము

74—

*8178–శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):—ఆరోగ్య, వైద్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) వైద్య, ఆరోగ్య శాఖలో నాన్ గెజిటెడ్ పదవుల ఖాళీలను భర్తీ చేయుటపై ప్రభుత్వము నిషేధాన్ని విధించినదా;

(ఆ) అయినచో, అందుకు గల కారణము లేవి?

వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి (డా. పి. సుబ్బయ్య) :— (అ) (ఆ) ప్రభుత్వం రిక్రూట్‌మెంట్‌పై విధించిన సాధారణ నిషేధం వైద్య, ఆరోగ్యశాఖతో సహా అన్ని శాఖలకు వర్తిస్తుంది. ఈ నిషేనిధాన్ని ప్రభుత్వం ఎత్తివేసింది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:–ప్రభుత్వం నాన్ గజిటెడ్ పదవులమీద నిషేధం ఎత్తి వేసిన తరువాత రాష్ట్రంలో ఒక్క ఎ. ఎన్. ఎం. ల పోస్టులు భర్తీ చేయడం జరిగింది. ఇంకా చాలా కాంపౌడర్ పోస్టులు, స్టాఫ్ నర్సుల పోస్టులు, లోయర్ డివిజన్ క్లర్కుల పోస్ట్‌లు ఇవన్నీ కూడా ఇంతవరకు భర్తీ చేయడం జరగలేదు. అందువలన ఆసుపత్రులలో చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు వున్నవి. కొన్ని ఆసుపత్రులలో డాక్టర్స్ వున్నప్పటికి క్రింది స్టాఫ్ లేరు. కొన్ని చోట్ల క్రింది స్టాఫ్ వుంటే డాక్టర్సు వుండరు. ఈ విధమైన పరిస్థితులు గ్రామీణ ప్రాంతాలలో వున్నాయి. ఇంకొక ముఖ్యమైన విషయం ఏమంటే జిల్లా ప్రజా పరిషత్ పంచాయతీ రాజ్ అధీనంలో కూడా కొంత మంది ఎ. ఎన్. ఎం. లు పని చేస్తున్నారు. ప్రభుత్వం ప్రావిన్షియలైజ్ చేసిందని చెప్పి ఒక జి. ఓ. కూడా యివ్వడం జరిగింది. ఆ ఖాళీలు ఒక్కొక్క జిల్లాలో సుమారు 40 వరకు వున్నాయి. మెడికల్ డిపార్ట్‌మెంట్ వాటిని భర్తీ చేయడం లేదు. పంచాయతీ డిపార్ట్‌మెంట్ వారు కూడా భర్తీ చేయడం లేదు. అవి ప్రావిన్షియలైజ్ చేసి హెల్త్ డిపార్టుమెంట్‌కు బదిలీ చేశారనే మాట వాస్తవమేనా? ఆ పోస్ట్‌లు ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? రిమైనింగ్ నాన్ గజిటెడ్ పోస్ట్‌లు ఎప్పటిలోగా భర్తీ చేస్తారో నిర్దిష్టంగా ఈ సభకు తెలియజేయాలి.

డాక్టర్ పి. సుబ్బయ్య:—ఎ. ఎన్. ఎం. ల విషయంలో 2232 వేకెన్సీలు భర్తీ చేయడం జరిగింది. ఈ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన విషయంలో ఆ కమిటీ అధికారులు మెంబర్స్‌గా వున్నారు కాబట్టి బడ్జెట్ సెషన్ అయిన వెంటనే చర్చించి ఒకటి, రెండు నెలలలో మిగతా ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు తీసుకొంటాము. అదే విధంగా పంచాయతీ రాజ్ పరిధిలో వున్న ఎ. ఎన్. ఎం.

పోస్టులు ప్రొవిన్షియలైజ్ చేయడం జరిగింది. ఆ పోస్టులు కూడా మెడికల్ డిపార్ట్‌మెంట్ ద్వారానే వచ్చే రెండు, మూడు నెలలలో భర్తీ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:—అధ్యక్షా, రాష్ట్రంలో వందలాదిమంది ఆయుర్వేద డాక్టర్లు—వారు గజెటెడ్ లేక నాన్ గజెటెడ్ ఏ వృత్తి చేస్తున్నారో తెలియని పరిస్థితి వున్నది. ఎందుకంటే పేజెస్ మీద వందలాది ఆయుర్వేద డాక్టర్లు గత రెండు సంవత్సరాల నుంచీ పని చేస్తున్నారు. వారిని రెగ్యులరైజ్ చేయడం లేదు. వారిని రెగ్యులరైజ్ చేసే ప్రతిపాదన మంత్రిగారికి ఏమయిన వున్నదా ?

డాక్టర్ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, ఈ డైలీ అనరోరియమ్ బేసిస్ మీద 467 మంది డాక్టర్లు పని చేస్తున్నారు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— నేను స్పెసిఫిక్‌గా ఆయుర్వేద డాక్టర్ల విషయం అడుగుతున్నాను. వారు చాలా హీనంగా, దయనీయమైన పరిస్థితులలో వున్నారు. వాళ్లకు ఎలాంటి సదుపాయాలు కలిగించడం లేదు. ఇంత చదువు చదువుకొని కూడా వారు డైయిలీ వేజెస్ మీద గత రెండు సంవత్సరాల నుంచీ పని చేస్తున్నారు. వారిని రెగ్యులరైజ్ చేసే ఆలోచన ఏమయినా వున్నదా ?

డాక్టర్ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, ప్రస్తుతానికి రెగ్యులరైజ్ చేసే విషయంలో కొన్ని లీగల్ కాంప్లికేషన్స్ వున్నాయి.

Sri Ch. Vidyasagar Rao :— What are the legal complications ? They are already working. They are doctors qualified in Ayurvedic. They are already working in your hospitals, They also know surgery and Indian Medicine, అలాంటి వారిని రోజు కూలీ మీద రెండు సంవత్సరాలు వాడుకొని ఇంతవరకు రెగ్యులరైజ్ చేయడం లేదు. చట్టపరంగా ఏమీ అవాంతరాలు వున్నాయో చెప్పండి.

డాక్టర్ పి. సుబ్బయ్య :— ఈ విషయంలో లీగల్ కాంప్లికేషన్స్ అన్నీ పరిశీలించి ఏ రకంగా ఆ పోస్టులు ఫిలప్ చేయవలయుతో........

Sri Ch. Vidyasagar Rao :— Sir, there are no legal proceedings and there are no legal complications. I want a specific answer. లీగల్ కాంప్లికేషన్స్ లేవు. మరి మంత్రిగారు ఎందుకు ఆ విధంగా చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదు. వారిని అప్పాయింట్ చేసుకొనే ఆలోచన చేయండి. వారికి క్వాలిఫికేషన్స్ సరిగ్గా వున్నాయి. మరి ఎందుకు రెగ్యులరైజ్ చేయడం లేదు. Specifically tell me as to what the reasons are, if there are legal complications, what are the legal complications. You give to the house.

డాక్టర్ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, ప్రస్తుతానికి ప్రభుత్వానికి ఆ ఉద్దేశ్యం లేదు. ఏ రకంగా వారిని రెగ్యులరైజ్ చేయవలయునో ఆలోచించి తగు చర్యలు తీసుకొంటాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— మీరు మా రెస్పాన్స్‌కు రావాలి సార్. వారు ఏదో చిన్న క్వాలిఫికేషన్స్ వున్న వారు కాదు. ప్యూన్స్, అటెండర్స్ కాదు. వారి జీవితాలు దీని మీద ఆధారపడి వున్నాయి. ఏ కారణం లేకుండా ఆ ఆలోచన లేదంటే ఎలా ? Let the Minister come forward with a suitable answer to convince the Members and to help the doctors. సింపుల్‌గా ఏదో కాంప్లికేషన్స్ వున్నాయంటే ఎలా ?

శ్రీ ఎన్. టి. రామారావు :—ఈ హానరోరియమ్ డాక్టర్స్ విషయంలో సుప్రీం కోర్టులో వున్నది. దాని విషయంలో మేము ఏమీ డెఫినెట్‌గా చెప్పడానికి వీలు లేదు. We are waiting for the final Judgement from the Supreme Court. మిగిలిన డాక్టర్స్ విషయంలో పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా రిక్రూట్ చేయవలసి వుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:—ఈ ఆయుర్వేద డాక్టర్లను రెగ్యులరైజ్ చేయవద్దనే ఆర్డరు సుప్రీం కోర్టులో లేదు. సుప్రీం కోర్టులో ఎవరయినా పిటిషన్ పెట్టుకోవచ్చు. సుప్రీం కోర్టులో పిటిషన్ వుంది కానీ— The State Government is not prohibited absorbing the doctors. వారి హృదయంలో ఆ డాక్టర్ల జీవితాలు బాగుచేయాలనే ఆలోచన వుంటే చేయడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. సుప్రీం కోర్టులో లేనప్పుడు ఈ హౌజ్‌లో ఎందుకు అన్యూరెన్సు యిస్తారు ? There is no order and they are already working.

శ్రీ ఎన్. టి. రామారావు:—వారు నమ్మాలి. ప్రొసీడింగ్స్ ప్రకారము నేను ఆథారిటేటివ్‌గానే చేబుతున్నాను. నేను ఇమాజిన్ చేసి చెప్పడం లేదు. సుప్రీం కోర్టులో వున్నదని తెలియజేస్తున్నాను.

Sri Ch. Vidyasagar Rao:—No Court on the earth prevents the State Government in absorbing the Doctors.

Sri N. T. Rama Rao:—Supreme Court has directed......

Sri Ch. Vidyasagar Rao:—If there is an order of the Supreme Court why they are working on daily wages ? I am asking a straight question to the Government. When they are already in service, what prevents you to regularise them ?

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల):—ఆయుర్వేద డాక్టర్స్ విషయం అడిగితే సుప్రీం కోర్టులో పెండింగ్‌లో వున్నదంటారు.

శ్రీ ఎన్. టి. రామారావు:—ఇవన్నీ కోర్టు వారు ఆలోచన చేయవలసిన విషయాలు. వారి ఆలోచన తరువాత తీర్మానం. తీర్మానం; తీర్పు చెబితే మేము అవలంభిస్తాము. 9—30 గం. ఉదయం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—అధ్యక్షా, దయచేసి ముఖ్యమంత్రిగారిని పరిశీలించమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— కోర్టు పరిశీలనలో వుందంటున్నారు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— ఆల్ రెడీ దె ఆర్ వర్కింగ్. ముఖ్యమంత్రిగారిని మరొకసారి పరిశీలించమనండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (సత్తుపల్లి) :— అల్లోపతి డాక్టర్లు 400 మంది రెండు సంవత్సరాల నుండి రోజుకు 50 రూపాయలు తీసుకుంటూ పనిచేస్తున్నారు. వారి విషయంలో......

శ్రీ ఎన్. టి. రామారావు :— 400 మంది వున్న మాట వాస్తవమే. మార్చిలో ఇంటర్‌వ్యూలు జరగబడతాయి. ఈ విషయంలో ప్రభుత్వం చర్య తీసుకుంటున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసుకుంటున్నాను. ఇదివరలో వైద్యశాఖామంత్రిగా వున్న వెంకటేశ్వరరావుగారు వారికి ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇస్తామని అసంబ్లిలోనే హామీ ఇచ్చారు. ఈనాడు వారిని కాకుండా ప్రత్యేకంగా ఇంటర్‌వ్యూకు పిలవడం అన్యాయంగా వుంటుంది. రెండు సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారికి ప్రియారిటీ ఇవ్వాలి కదా.

శ్రీ ఎన్. టి. రామారావు :— వారికి ఇచ్చిన హామీ ప్రకారం రెండు సంవత్సరాల నుండి పని చేస్తున్న వారికి వున్న అర్హతలను బట్టి తప్పకుండా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :— నాన్ గెజిటెడ్ వారిని భర్తీ చేయడం లేదు. బ్యాన్ వుంది. మార్చిలో చేస్తామని మంత్రిగారు ఎలా చెబుతున్నారో అర్థం కావడం లేదు. డైరెక్టర్ ఆఫ్ హెల్త్, వైద్య విజ్ఞాన పరిషత్ ఈ రెంటిలో అన్నట్లుగా ఇద్దరూ భర్తీ చేయడం లేదు. ఎప్పుడు ఎవరు ఎప్పట్లోగా చేస్తారో ఎవరు చేస్తారో తెలియడం లేదు. చెప్పగలరా ?

డాక్టర్ పి. సుబ్బయ్య :— ఎ. ఎన్. ఎమ్స్ పోస్టులను అన్ని జిల్లాలలో భర్తీ చేయడం జరిగింది. వారు జాయిన్ కాకపోతే చెప్పలేము. మిగిలిన పోస్టులను ఎసంబ్లీ సమావేశాలు అయిన తరువాత ఒకటి రెండు నెలల్లో భర్తీ చేస్తామని చెబుతున్నాను. కమీషనరేట్, డైరెక్టరేట్ రెండూ సెపరేట్‌గా భర్తీ చేయడం జరుగుతుంది.

శ్రీ డి. శ్రీపాదరావు :— రెండు డిపార్టుమెంటులవారూ చేయడం లేదు. ఇంతకుముందు బ్యాన్ వుంది....

డాక్టర్. పి. సుబ్బయ్య :— బ్యాన్ లిఫ్ట్ చేయడం జరిగింది.

## కృష్ణాజిల్లా, కేసరి నదిపై వంతెన నిర్మాణము

75—

*10418-శ్రీ సి.హెచ్. జయరాంబాబు :— రోడ్లు, భవనముల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) కృష్ణాజిల్లా, కేసరి నదిపై వంతెనను నిర్మించుట కేదేని ప్రతిపాదన ఉన్నదా ;

(ఆ) అయినచో, దానిని ఎప్పటికి చేపట్టే అవకాశమున్నది ?

రోడ్లు, భవనాల శాఖా మంత్రి (శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి) :—

(అ) లేదండి. అయితే కృష్ణాజిల్లా కీసర గ్రామం సమీపంలో హైదరాబాదు, విజయవాడ విభాగంలో 9 వ జాతీయ రహదారిలో 226 వ కిలోమీటరు వద్ద మున్నేరు నదిపై వంతెనను నిర్మించే ప్రతిపాదన వున్నది.

(ఆ) మున్నేరు నదిపై వంతెన నిర్మాణం కోసం ఏజన్సీని నిర్ధారించడం జరుగుతున్నది. ఈ ఏడు పని కొనసాగించే కాలంలో ఈ పనిని ప్రారంభించాలని నిర్ణయించడం జరిగింది.

శ్రీ సి.హెచ్. జయరాంబాబు :— ఇది జాతీయ రహదారి మీద వున్న వంతెన. 1986 లో ట్రైలర్ పోతున్నప్పుడు కూలిపోయింది. మిలటరీవారు బాగుచేశారు కాని లారీలు హైదరాబాదు రావాలంటే అటు నాగార్జునసాగర్ను గాని, ఇటు కంచికచెర్ల నుండిగాని రావలసివస్తున్నది. ఈ బ్రిడ్జిని ఎంతకాలంలో పూర్తిచేస్తారు ? బ్రిడ్జి కావాలని కృష్ణా, గుంటూరు జిల్లాలలోని లారీ ఓనర్స్ ఆందోళన చేయడం, అరెస్టు కావడం కూడా జరిగింది. దీనిని ఎప్పుడు పూర్తి చేస్తారో. క్రొత్త బ్రిడ్జి కడతారో లేదో పూర్తి వివరాలు తెలియచేస్తారా ?

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి:— 1985 మే నెలలో ఈ బ్రిడ్జికి ప్రమాదం జరిగింది. 1-6-84 న బెయిల్ బ్రిడ్జి నిర్మించడం జరిగింది. దానిపై చిన్న తరహా వాహనాలను అనుమతించడం జరిగింది. రివైజ్డు ఎస్టిమేషన్స్ కేంద్ర ప్రభుత్వానికి పంపడం, వారు కొన్ని క్లారిఫికేషన్స్ అడిగితే వాటిని కూడా పంపడము జరిగింది. 20-2-89 న కేంద్రం నుండి దీనిని అమలుచేయవలసిందిగా ఉత్తర్వు కూడా వచ్చింది. దాని ప్రకారం ప్రి క్వాలిఫైడ్ టెండర్స్ ఫైనలైజ్ చేసి ఏజన్సీని కూడా నిర్ధారణ చేయడం జరిగింది. వారం రోజులలో పని ప్రారంభిస్తామని మనవి చేస్తున్నాను. బ్రిడ్జి నిర్మాణం 30 నెలల్లో పూర్తి చేయాలనే ఆంక్ష కూడా విధించడం జరిగింది.

శ్రీ సి.హెచ్. జయరాంబాబు:— ఈ బ్రిడ్జి నిర్మాణానికిఅయ్యే ఖర్చుఎంత? క్రొత్త బ్రిడ్జి కడతారా?

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి:— క్రొత్త బ్రిడ్జి నిర్మాణానికి రూ. 499లక్షలు ఎప్రోచ్ రోడ్సుతో కలిపి శాంక్షన్ చేయడం జరిగింది.

ఎం. సి. హెచ్. ఆస్థిపన్ను బకాయిలు చూపుట

76—

*10463-శ్రీ కె. నాగేశ్వరరావు (కొత్తగూడెం):—పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు నగరపాలక సంస్థ ఆస్థి పన్ను (ఇంటి పన్ను) వసూలుకై జారీ చేసే డిమాండు నోటీసులలో పరిపాటిగా కొన్ని మొత్తాలను, వాటిని క్రమం తప్పకుండా చెల్లిస్తున్నప్పటికీ, బకాయిలుగా చూపుతున్న విషయం ప్రభుత్వానికి విధితమేనా ;

(ఆ) అయినచో, వసూలైన మొత్తాలను, వసూలుచేయవలసిన బకాయిలను తెలిపే లెక్కలను నగరపాలక సంస్థ అధికారులు సక్రమంగా నిర్వహించడం లేదా ;

(ఇ) హైదరాబాదు నగరపాలక సంస్థ లెక్కలను క్రమబద్ధంగా ఆడిట్ చేయటం జరుగుతున్నదా ?

పురపాలక శాఖామంత్రి (శ్రీ వడ్డి. రంగారావు),—(అ) లేదండీ, అయితే పొరపాటు వల్ల కొన్ని కేసుల విషయంలో సరైన డిమాండు వివరాలను చూపించడం జరగలేదు. అటువంటి ఉదాహరణలను హైదరాబాదు నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకువచ్చినపుడు ఈ లోపాన్ని సరిదిద్దడం జరుగుతున్నది. అటువంటి తేడాలను నివారించడానికిగాను "పన్ను పాసు పుస్తకాలు" ప్రవేశపెట్టి హైదరాబాదు, సికిందరాబాదుజంటనగరాలలోని పన్నుచెల్లింపుదారులందరికి వాటిని సరఫరా చేస్తున్నారు. ఈ పాసు పుస్తకాలలో "అర్థ సంవత్సరం వారీగా" ఆస్థి పన్ను డిమాండు, వసూలు, బకాయిల వివరాలు నమోదు చేస్తారు.

(ఆ) హైదరాబాదు నగరపాలక సంస్థ వార్డువారీ ప్రాతిపదికపై పన్ను చెల్లింపువారులందరి డిమాండు, వసూలు, బకాయిల రిజిష్టరును నిర్వహిస్తున్నది. డిమాండు, వసూలు, బకాయీల రిజిష్టర్లను తాజాపరచడానికి గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

(ఇ) 1981-82ను సంవత్సరం వరకు సంకలనం చేసిన లెక్కలను ఆడిటు చేసి, ఆంధ్రప్రదేశ్ అకౌంటెంటు జనరల్‌కు పంపడం జరిగింది.

9-40 గం. శ్రీ కె. నాగేశ్వరరావు :—అధ్యక్షా, నా బదులుగా అల్లాడి రాజకుమార్ గారు ఉప ప్రశ్న అడుగుతారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేయండి.

శ్రీ వడ్డి రంగారావు :— అధ్యక్షా, మొత్తం సమాచారం నా వద్ద వుంది. పోస్ట్‌పోన్ చేయవలసిన అవసరం లేదు.

శ్రీ కె. నాగేశ్వరరావు :— అధ్యక్షా, ఒక సప్లిమెంటరీ నేను అడుగవచ్చునా, నా బదులు రాజకుమార్ గారు అడుగుతారు.

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్):—దీనిని పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మంత్రిగారు తమ వద్ద మొత్తం సమాచారం వుందని చెబుతున్నారు. ప్రశ్న ఆన్సర్ అయింది.

శ్రీ కె. నాగేశ్వరరావు :— అధ్యక్షా, నా బదులు ఒక సప్లిమెంటరీ రాజకుమార్ గారు అడుగుతారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మీరు ప్రశ్న వేశారుగదా. సప్లిమెంటరీ అడుగుతారా లేదా చెప్పండి నాగేశ్వరరావు గారూ.

డాక్టర్ అల్లాడి పి. రాజకుమార్ (సికింద్రాబాద్) :— అధ్యక్షా, ఇది సిటీకి సంబంధించిన సమస్య. చాలా ముఖ్యమైనటువంటి ప్రశ్న. గౌరవ సభ్యులు నన్ను అడుగమని చెబుతున్నారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— అధ్యక్షా, మాకు కూడ అవకాశం యివ్వండి.

శ్రీ కె. నాగేశ్వరరావు :— అధ్యక్షా, ఒక సప్లిమెంటరీలో జవాబు రాదు గాబట్టి పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— పోస్ట్‌పోన్డు.

### విశాఖపట్టణం, తోవులవాడలో గృహాలను నిర్మించుకొనుటకు బలహీనవర్గాల వ్యక్తులకు ఋణాలు

77—

* 10077-(కె)—సర్వశ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల), మహమ్మద్ రజబ్ అలి (సుజాతనగర్), జి. మల్లేష్ (ఆసిఫాబాద్), వి. విఠల్ రెడ్డి (నర్సాపూర్):— గృహనిర్మాణ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) విశాఖపట్టణం జిల్లా, అనకాపల్లి మండలం తోవులవాడ గ్రామ పరిధిలో అనకాపల్లికి చెందిన 300 మంది బలహీనవర్గాల ప్రజలకు 1986 లో ఇండ్ల స్థలాలను కేటాయించారా ;

(ఆ) వారివారి స్వంత ఖర్చుతో పునాదులను వేసుకొమ్మని అడిగిన విషయం వాస్తవమేనా ;

(ఇ) ఐనచో, 1986 సంవత్సరములో పునాదులను పూర్తి చేసిన వారెందరు;

(ఈ) వారికి గృహ నిర్మాణ పథకం క్రింద ఋణాలు మంజూరు చేయబడినవా ;

(ఉ) లేనిచో; ఎందులకు ఋణాల మంజూరు చేయలేదు ?

గృహ నిర్మాణశాఖామంత్రి (శ్రీ ఎస్. రాజేశ్వర్) :—(అ) 281 మందికి ఇండ్ల స్థలాలను కేటాయించడం జరిగింది.

(ఆ) గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణ పథకం క్రింద 275 మందికి 3-11-1986 తేదీన ఇండ్ల స్థలాలను మంజూరు చేశారు. తమ సొంత ఖర్చుతో పునాదులను నిర్మించుకోవలసిందిగా లబ్ధిదారులను కోరడం జరిగింది.

(ఇ) 170 మంది పూర్తి చేశారు.

(ఈ), (ఉ). లేదండి, కలెక్టరు 3-11-86 తేదీన 275 ఇళ్లు మంజూరు చేసినప్పటికి జిల్లా ప్రణాళిక మండలి 3-12-86 తేదీన ఈ ప్రతిపాదనలను ఆమోదించలేదు. ఫలితంగా మంజూరయిన 275 ఇళ్లను కలెక్టరు 17-2-87 తేదిన రద్దు చేశారు. అందుచేత, లబ్ధిదారులకు ఋణాలను మంజూరుచేసే ప్రసక్తి లేదు.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:— అధ్యక్షా, దీనిలో ఎంత పక్షపాత వైఖరి వుందో గమనించాలని కోరుతున్నాను. కలెక్టరు గారు, యాజ్ ఎ చైర్మన్, 3-11-86 నాడు 275 యిండ్లకు శాంక్షను యిచ్చారు. పర్యవసానంగా ఆ బీదలందరు-బలహీనవర్గాలవారు- బేస్ మెంటు వరకు లేపుకున్నారు, లేపుకున్న తరువాత 3-12-86 నాడు జిల్లా ప్రణాళికా మండలి వాటిని రద్దు చేయడం జరిగింది. దానికి కారణాలు ఏమిటి? రెండవది, బేస్ మెంటు వరకు లేపుకున్న ఆ యిండ్లకు శాంక్షను యివ్వడానికి ఆర్డరు వేస్తారా? లేదా?

శ్రీ ఎస్. రాజేశ్వర్:— అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన ప్రకారము- ఆ బీద ప్రకాసికం బలహీనవర్గాల ప్రజలు పునాదులు వేసుకున్నందున యిండ్లు కట్టుకోడానికి అవకాశం ఇవ్వాలని స్థానిక శాసన సభ్యుడు శ్రీ దాడి వీరభద్రరావు యిటీవల కోరడం జరిగింది. కాబట్టి......

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— మంత్రిగారు, స్పెసిఫిక్ గా ఆన్సర్ చేయండి.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:—కలెక్టరు గారు 275 యిండ్లకు శాంక్షను యిచ్చారు. దాని పర్యవసానంగా బీదవారు, బలహీనవర్గాల వారు పునాదులు వేసుకున్నారు. వాటిని 3-12-1986 నాడు రద్దు చేశారు. యాజ్ ఎ చైర్మన్ కలెక్టర్ శాంక్షను యిచ్చారు గాబట్టి ఆ 275 యిండ్లు కట్టుకోడానికి ప్రభుత్వం శాంక్షను యిస్తుందా?

శ్రీ ఎస్. రాజేశ్వర్:—గౌరవ సభ్యులు తెలిపిన ప్రకారము 275 యిండ్లు యీ ప్రభుత్వం పేద ప్రజలకు సేవ చేస్తుంది గాబట్టి తప్పకుండా 275 యిండ్లు- కట్టుకోడానికి జిల్లా ప్రణాళికా మండలికి తప్పకుండా సిఫారసు చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి:— సిఫారసు ఏమిటి? ప్రణాళికా అభివృద్ధి మండలి వుందా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— విశాఖపట్టణం జిల్లా అనకాపల్లి మండలం బోవులవాడ గ్రామ పరిధిలో అనకాపల్లికి చెందిన 300 మంది బలహీనవర్గాల ప్రజలకు 1986వ సంవత్సరములో యిండ్ల స్థలాలను కేటాయించారా, తమ సొంత ఖర్చుతో పునాదులవరకు నిర్మించుకోవలసిందని వారిని కోరినమాట నిజమేనా ? అని గౌరవ సభ్యులు అడిగిన దానికి స్పెసిఫిక్‌గా చెప్పండి.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:— యాజ్ ఎ చైర్మన్, కలెక్టరు గారు 275 యిండ్లకు శాంక్షను యిచ్చారు. దానిని ధృవీకరిస్తారా ఆదేశాలు యిస్తారా ?

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. టి. రామారావు:— అధ్యక్షా, నేను లోపలనుండి అంతా వింటున్నాను. అక్కడ కలెక్టరు గారు వారికి ఎవైతే శాంక్షను చేశారో వాటిని తప్పకుండా అమలు చేయడం జరుగుతుంది. కలెక్టరు కూడా ప్రభుత్వ అధికారి. కలెక్టరుగారు యిచ్చిన ప్రభుత్వమే ఇచ్చినట్లు భావించబడుతుంది. దాని విషయం పూర్తిగా అమలు చేయడం జరుగుతుంది—కాని ముందు వెనుక—We have a limit.

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— మీరు అడిగిన దానికి ముఖ్యమంత్రిగారి సమాధానం వినండి. 9-40 గం. ఉదయము.

శ్రీ యన్. టి. రామారావు :— అధ్యక్షా, 'బలహీన వర్గాల హౌసింగ్' అనేది తెలుగు దేశం ప్రభుత్వం స్కీము. ప్రతి సంవత్సరం కూడా గవర్నమెంటు ఒక లక్షా 45 వేల ఇళ్ళు శాంక్షన్ చేస్తున్నది. కాబట్టి ఎందుకయినా మంచిదని కలెక్టరుగారు శాంక్షన్ చేసే ఏర్పాటు మేము చేశాము కాబట్టి ఈనాడు, వారి శ్రమ కూడా వుంటే మంచిదని, పునాది వారే కట్టుకుంటే తృప్తిగా వుంటుంది అనే భావంతో, పటిష్టంగా వుంటుంది అనే భావంతో ఇళ్ళు కూడా, ప్రజల పర్యవేక్షణలో జరుగుతున్నాయి కాబట్టి అనుమతిస్తారు. ప్రతి సంవత్సరం కూడా లక్షా 45 వేల ఇళ్ళను శాంక్షన్ చేస్తున్నాము. ఈ సంవత్సరం 2 లక్షల ఇళ్ళు యిచ్చామని కూడా ఈ సభలోనే మనవి చేశాను, ముందు వెనకలు బట్టి ముందు ఏదయితే శాంక్షన్ చేయబడుతుందో.....

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి (పులివెందుల) :— స్పీకర్‌గారూ, ముఖ్యమంత్రిగారు సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు.

శ్రీ సి. ఆనందరావు :— సప్లిమెంటరీలు ఎక్కువ అవుతున్నాయి.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— అధ్యక్షా, దయచేసి మీరు ఆలోచించండి. మీ ద్వారా గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. దయచేసి అనుగుణ్యంగా ఆలోచించి శాంక్షన్ యివ్వవలసిందిగా అడుగుతున్నాను. 3-11-1986 నాడు 275 ఇళ్ళను కలెక్టరుగారు చైర్మన్‌గా మంజూరు చేశారు. చేసిన తరువాత బలహీన వర్గాల వారు ఎంతో శ్రమపడి బేస్‌మెంట్ వరకు

తేపారు. తేపిన తరువాత 3-12-1988 నాడు జిల్లా ప్రణాళికా బోర్డు రద్దు చేసింది. దాని పర్యవసానంగా బేస్‌మెంట్ వరకు లేపిన బలహీన వర్గాల వారు మూడు సంవత్సరాల నుండి ఆర్థికంగా బాధపడుతున్నారు. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారిని నేను కోరేది ఏమంటే — కలెక్టరుగారు శాంక్షన్ యిచ్చారు, వారు పునాదుల వరకు లేపారు కనుక — దయచేసి యిమీడియట్‌గా ఇళ్ళను టేకప్ చేయడానికి ఆదేశాలు యిస్తారా?

( యింటరప్షన్ )

శ్రీ యన్. టి. రామారావు :— అధ్యక్షా, డిస్ట్రిక్టు రివ్యూ బోర్డులు వున్నాయి. దానిలో గౌరవనీయులైన శాసన సభ్యులు, గౌరవనీయులైన జిల్లా మంత్రుల అధ్యక్ష్యంలో అవి నిర్వహింపబడుతున్నది. జిల్లాలో వున్న ప్రతి గౌరవనీయులైన శాసన సభ్యులకు గౌరవనీయులైన మంత్రివర్యులకు అవకాశం కలిగించబడింది. న్యాయం చేస్తారు అనే భావంతో. మేము దాని విషయంలో పూర్తిగా, రెవ్యూ బోర్డులో ఆలోచించి కూడా చేయవలసింది అని కలెక్టరుకు నిర్దుష్టంగా తెలియపరచడం జరిగింది. మంచి, చెడు చూసుకొని నిర్ణయించుకోవలసింది శాసన సభ్యులే కనుక, వారిని నిర్ణయం చేయవలసిందిగా కోరుతున్నాను. మన రాష్ట్రానికి సంవత్సరానికి ఒక లక్షా 45 వేల ఇళ్ళు, అందులో ఏ జిల్లాకు ఎన్ని ఇళ్ళు యివ్వబడతాయో కూడా ముందే తెలియజేయడం జరుగుతుంది. కాబట్టి వారు నిర్ధారించే విధానాలలో ప్రయారిటీని బట్టి ముందు వచ్చింది ముందు, కొంత వెనుక వచ్చినవి వెనుక వరుస వారీగా హామీలు అన్నీ నిర్వర్తింపబడతాయని మనవి చేస్తున్నాను.

( యింటరప్షన్స్ )

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— ఏమి చేశారండీ......

(కొన్ని కాగితాలను ఎత్తి చూపుతూ, చింపి సభ మధ్యలో విసిరి వేశారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— ముఖ్యమంత్రిగారు సమాధానం యిచ్చారు. డిస్కషన్‌కు తావు లేదు.

శ్రీ మహ్మద్ రజబ్ అలీ :— అధ్యక్షా, మీరు మాకు ఒక్క నిముషం టైమ్ యివ్వాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— విఠల్ రెడ్డి గారూ, మీ రెస్క్యూకు వచ్చి ముఖ్యమంత్రిగారి చేత సమాధానం చెప్పించాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— ఏమీ సరియగు సమాధానం చెప్పలేదు.

( యింటరప్షన్స్ )

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— మధ్యలో వీరభద్రరావు ఎవరండీ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— మీరు అడిగిన దానికి సమాధానం వచ్చింది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— అధ్యక్షా, అంత రిజిడ్‌గా వుండడం మంచిది కాదు. ఒక్క నిముషం టైము యివ్వండి. అధ్యక్షా, మీరు మమ్మల్ని యింటరప్ట్ చేసి కాలం నాశనం చేస్తున్నారు. మీరు చైర్ మీద వుండి సమస్య సమాధానానికి తోడ్పడడం లేదు. నేను తీవ్రమైన ఆరోపణ చేయదలచుకున్నాను. ఒక్క నిముషం టైము అడిగితే యివ్వకుండా కాలయాపన చేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— ఇప్పటికే చాలా అవకాశం యిచ్చాను నేను. ఒక్కసారి ఎంతమందికి అవకాశం యివ్వగలం.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— అధ్యక్షా, నేను మనవి చేసేది ఏమిటంటే ముఖ్యమంత్రి గారు చెప్పిన సమాధానాన్ని మేము గౌరవిస్తాము. మీరు అడ్డం వచ్చినంత మాత్రాన మా ఆగ్రహం ఆగదు. నేను డైరెక్టుగానే చెబుతున్నాను. ఎందుకు మీరు అడ్డు తగులుతున్నారు ? సబ్జెక్టు రిలివెంట్ కాదా ? మేము సంతకాలు పెట్టలేదా ? ఒక్క విషయం అడగనివ్వండి. ఎందుకు మీరు అడ్డు తగలడం ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— మీరు మాతో కోఆపరేట్ చేయకపోతే ఎట్లా ?

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :—అధ్యక్షా, కన్నంలో వున్న దొంగను మీరు పట్టుకోనివ్వరు. కన్నంలో వున్న దొంగలను రెడ్ హ్యాండెడ్‌గా వెలికితీయడానికి ప్రభుత్వానికి దోహదపడకుండా అడ్డం తగులు తే పర్యవసానం ఏమిటి ? మేము మాట్లాడితే ఏమి మునిగిపోతుంది ? క్లారిఫికేషన్ అడగ దలచాను. ఒక్క నిముషం టైమ్ యివ్వండి. అధ్యక్షా, మనవి చేసేది ఏమిటంటే, ముఖ్యమంత్రి గారు దయతో చెప్పిన సమాధానాన్ని నేను గౌరవిస్తాను. కాని దీనిలో వున్న యిర్రెగ్యులారిటిస్‌ను వారు రెక్టిఫై చేయాలని నేను అడుగుతున్నాను. టి.డి.పి. శాసనసభ్యులు వున్నచోట వారి దయాదాక్షిణ్యాలతో, మోచేతి గంజి త్రాగ డానికి ఇళ్లు లేని నిరుపేదలు ఏమి చేశారు ? వారు లేని దగ్గర ... ... మంత్రిగారు సమాధానం చెబుతూ దాడి వీరభద్రరావు గారి పేరు చెప్పారు. శాసనసభ్యులను గౌరవించవలసిందే, కాని....

(ఇంటరప్షన్స్)

(శ్రీ దాడి వీరభద్రరావుగారు లేచి నిలబడి ఏదో చెప్పడానికి ప్రయత్నించారు)

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— అధ్యక్షా, ఒకరి తరువాత ఒకరికి అవకాశం యిస్తూ వస్తూ వుంటే దానికి ఎండ్ వుండదు. సభ డీవియేట్ అవుతుంది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :—ఇప్పుడయినా వడ్డించే వాడు మన వాడు కనుక, భోజనం చేసేవారు మనవారు కనుక ఎట్లా పెట్టినా కూడా ఫరవాలేదు అనుకుంటే ఎలా ? శ్రీ విఠల్ రెడ్డిగారు చెప్పినట్లు మంత్రిగారు ఆ స్కీము క్రింద

275 ఇళ్ళను వార్ ఫూట్ బేసిస్ మీద చేయిస్తారా ? 3 సంవత్సరాలు అయింది. వారు పరితపించిపోతున్నారు. నగ్నంగా పక్షపాత వైఖరి విలయతాండవం చేస్తున్నది. దాన్ని నివారించడానికి, ముఖ్యమంత్రి గారు పరిష్కార మార్గం సూచిస్తారా ?

10-00 గం. ఉదయం

శ్రీ ఎన్. టి. రామారావు :-- అధ్యక్షా, గౌరవనీయ సభ్యులు యింతగా దిగులు పడవలసిన అవసరం లేదు, ఆవేశ పడవలసిన అవసరం లేదు..ఎందుకంటే ప్రభుత్వం వుంది-రాష్ట్రంకోసం ఉందిగానీ మోకాలి క్రింది నీళ్ళు త్రాగేవాళ్ళు అనే మాట వాడే అవసరం లేదు--It is our dedication to all the people. వారు చెప్పింది యదార్థం అయితే వెంటనే ఆ ఇళ్ళు నిర్మించే ఏర్పాటు నేను చేస్తానని సవినయంగా మనవిచేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :-- గౌరవసభ్యుల కోరికపై ప్రశ్న నెం.78 (*10080) వాయిదా వేయుట జరిగింది.

## 220 కె. వి. సబ్ స్టేషన్లు

79--

*10096--సర్వశ్రీ వి. వెంకటరెడ్డి (కంభం), ఎం. కాశిరెడ్డి:-- ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 220 కె.వి. సబ్ స్టేషన్లను ఎన్నింటిని నిర్మించుచున్నది ;

(ఆ) ఎప్పటికి లో-వోల్టేజి సమస్య పరిష్కరింపబడుతుంది?

ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి (శ్రీ ఎం. రాజయ్య) :--(అ) ప్రస్తుతం రాష్ట్ర విద్యుత్ సంస్థ రాష్ట్రమంతటా ఎనిమిది 220/132 కె. వి. సబ్ స్టేషన్లను నిర్మిస్తున్నది, అవి ఏవంటే :

| | | |
|---|---|---|
| 1. | సీతారామపట్టణం | (ఖమ్మంజిల్లా) |
| 2. | వరంగల్లు | (వరంగల్లుజిల్లా) |
| 3. | రామగుండం | (కరీంనగరుజిల్లా) |
| 4. | కర్నూలు | (కర్నూలుజిల్లా) |
| 5. | భీమడోలు | (పశ్చిమగోదావరిజిల్లా) |
| 6. | కొండపల్లి | (కృష్ణాజిల్లా) |
| 7. | రేణిగుంట | (చిత్తూరు జిల్లా) |
| 8. | గరివిడి | (విజయనగరంజిల్లా) |

(ఆ) గత నాలుగు సంవత్సరాలలో అదనంగా 220 కె.వి., 132 కె.వి., 33 కె.వి. సబ్ స్టేషన్లు నెలకొల్పడం, కెపాసిటర్లు, బూస్టర్లు మొదలైన వాటిని ఏర్పాటు చేయడంద్వారా లో వోల్టేజి సమస్యను చాలా వరకు పరిష్కరించడం జరిగింది. రాష్ట్రంలో లో వోల్టేజి సమస్య పరిష్కారం కోసం అదనంగా

ఇ.హెచ్.టి. హెచ్.టి. ట్రాన్స్ మిషను లైన్లు, సబ్ స్టేషన్లు నిర్మించటం, కెపాసిటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. రాష్ట్రంలో వోల్టేజి స్థాయి మెరుగుపరచటానికి ఇ.హెచ్.టి. స్థాయిలో తొమ్మిది 220 కే.వి. సబ్ స్టేషన్లు, 23, 132/33 కె.వి. సబ్ స్టేషన్లు, 50 కొత్త 33/11 కే.వి. సబ్ స్టేషన్లకు అవసరంగా ప్రస్తుతమున్న ఇ.హెచ్.టి. సబ్ స్టేషన్ల వద్ద అదనపు ట్రాన్స్ఫార్మర్ కెపాసిటీలను 1989–90, 1990–91 కాలంలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమయింది. అంతేకాకుండా, మొత్తం 400 ఎం.ఆర్.ఎ. ఆర్. శక్తిగల షంట్ కెపాసిటరు బ్యాంకులను 1988–89, 1989–90 కాలంలో అనువైనచోట ఏర్పాటు చేయటం జరుగుతున్నది. మూడువందల 11 కె.వి. ఆటోమేటిక్ వోల్టేజి బూస్టర్లను ఏర్పాటు చేయడం కూడా జరిగింది. పై చర్యల మూలంగా 1989-90 నాటికి రాష్ట్రంలో వోల్టేజి స్థాయి మెరుగు పడుతుంది.

శ్రీ వి. వెంకటరెడ్డి :—రాష్ట్రంలో రైతులకు కరంటు ఇంత టైము అని ఇస్తున్నారు. ఆ టైములో కూడా మోటార్సుకు సక్రమంగా ఇవ్వడం లేదు. అనేకమంది మోటార్స్ కాలిపోయి, వేరుసెనగ మిగతా పైరులకు నీరు పెట్టుకోడానికి వీలులేక నానా ఇబ్బందులు పడుతున్నారు. మోటార్స్ కాలిపోవడం జరుగుతున్నది. ఇచ్చే టైములో మోటార్స్ ఆగకుండా, లోవోల్టేజి రాకుండా రైతులకు ఉపయోగపడేటట్లు ఆదుకుంటారా ? ఈరోజు ఇక్కడ చెప్పడం కాదు— వాస్తవంగా రైతులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. అది వారు స్వయంగా విచారించి దానిపై చర్య తీసుకోవాలి.

శ్రీ వి. శ్రీరాములు :—నేను ఇంతకు ముందు చెప్పినట్లు – లో వోల్టేజి సమస్య పరిష్కారం చేయడానికి—ముఖ్యమంత్రి వరంగల్లులో 220 కె. వి. సబ్ స్టేషనుకు శంఖుస్థాపన చేసి మూడు సంవత్సరాలు అయింది. రైతులు నాశనం అవుతున్నారు. వరంగల్లులో శంఖుస్థాపన చేసిన దానిని ఏమి చేశారు ?

శ్రీ ఎమ్. రాజయ్య :—గౌరవ సభ్యులు అవేదన వ్యక్తం చేస్తున్నది – ఈ ఎనిమిదిలో టేకప్ చేయడం జరిగింది. వెంటనే పూర్తి చేస్తాము.

శ్రీ వి. శ్రీరాములు :—వరంగల్లులో ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు – అది ఈ లిస్టులో లేదు – రైతులు చచ్చిపోతున్నారు – కనీసం వైండింగ్ చార్జెస్ అయినా ఇవ్వండి. మూడేళ్ళు అయింది శంఖుస్థాపన చేసి.

శ్రీ ఎమ్. రాజయ్య :—ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు అని చెప్పారు— దానికి జవాబు చెబుతున్నాను. సభ్యుడు ఆవేదన చూపినది వాస్తవమే – ఇది మార్చి 1989 వరకు పూర్తి అవుతుందని మనవిచేస్తున్నాను. లో వోల్టేజి పరిష్కారం చేయడానికి అనేక చర్యలు తీసుకుంటున్నాము. దానిని ఇంకా మెరుగుపర్చడానికి అధికారులతో ఇంకా చర్చలు జరుపుతూనే ఉన్నాను. టైము మెయిన్ టైన్ చేయకపోతే, చర్య తీసుకుని సరిగ్గా కరంటు సప్లయ్ అయ్యేందుకు ప్రయత్నం చేస్తాను.

10-10 గం. ఉదయం

శ్రీ వి. వెంకటరెడ్డి:— కరెంటు రోజుకు ఎన్ని గంటలు యిస్తున్నారు? ఎందుకంటే సరియైన కరెంటు సప్లయి లేక, లో వోల్టేజి వలన రైతులు వారి మోటర్లు కాలి నష్టపడుతున్నారు. వారికి టైము వేస్ట్ కాకుండా చూస్తారా? కూలీలు వచ్చాక కరెంటు లేని కారణముగా వారు వెళ్లిపోవలసివస్తున్నది. రైతును నష్టపెట్టకుండా మీరు యిచ్చినటువంటి అన్ని గంటలు కరెంటు సరిగా సప్లయి చేస్తారా?

శ్రీ యం. రాజయ్య:— సభ్యులు అడిగిన విషయంలో ఇప్పుడే అధికారులతో డిస్కస్ చేస్తాను. యిచ్చినటువంటి గంటలు సరిగా సప్లయిచేయడానికి ప్రయత్నం చేస్తాను. లోటుపాట్లు సరిదిద్దడానికి ప్రయత్నం చేస్తామని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.

## చీరాల సహకార నూలు మిల్లు లే ఆఫ్

80—

*10660—సర్వశ్రీ పి. వెంకటపతి(సత్తెనపల్లి) బి. వెంకటేశ్వరరావు, ఎం. రామకిషన్ రావు (ఖమ్మం), ఎన్. రాఘవరెడ్డి:— కార్మిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) చీరాల వద్ద గల సహకార నూలు మిల్లు 1988 నుంచి లే-ఆఫ్ లో వున్నదా; అయినచో, అందుకు కారణాలేవి;

(ఆ) లే ఆఫ్ ను ఎత్తివేయుటకై ఇప్పటి వరకూ ఏదైనా చర్య తీసుకున్నారా, అయినచో, అందుకు సంబంధించిన వివరాలేవి?

కార్మిక ముద్రణ శాఖామాత్యులు (శ్రీ బి. జనార్ధన్):—

(అ) జులై 1988 నుండి లే-ఆఫ్‌లో లేదండి. ఈ మిల్లు ఖాయిలా పడిన దనియూ అంతేకాక ముడిసరుకు కొనుటకు కూడా నిధులు లేవను కారణంగా మిల్లు 3-12-1988వ తేదీనుండి లే-ఆఫ్‌లో ఉన్నది.

(ఆ) నా సమక్షములో తేది20-2-1989-24-2-1989 అధికారులతోను కార్మికనాయకులతోను సమావేశములు జరుపబడినవి. మరియు మిల్లును తెరిపించుటకు ప్రయత్నము జరుగుచున్నవి.

శ్రీ పి. వెంకటపతి:— నేను చీరాల కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ జూలై 1988 నుండి లే-ఆఫ్‌లో ఉన్నదా? అయినచో అందుకు కారణమేమి అని ప్రశ్నించితే జూలై నుంచి కాదండి, ఆ తరువాత ఆరు మాసాల నుంచి లే ఆఫ్‌లో ఉందని మంత్రిగారు సమాధానం చెప్పారు. జూను వరకు ఆరు మాసాలు మూసి వేయవలసి వచ్చింది. మిల్లు మూత వేసినప్పుడు నేను అడిగినందువలన ఈ సమాధానం వచ్చినది. ఈ రకంగా ఈ మిల్లు మూసి వేయడానికి మూల కారణాలు అనేకం ఉన్నాయి దీనికి మూల కారణం మేనేజింగు డైరెక్టరు. 1964 నుంచి 1986 సంవత్సరము వరకు 22 సంవత్సరాలలో 4 కోట్ల 50 లక్షల

రూపాయలు నష్టము వస్తే ఈ మేనేజింగు డైరెక్టరు 17 మాసాల కాలములో 125 లక్షల రూపాయలు నష్టము వచ్చినది. యిందులో 50 శాతము యంత్రాల లోపము. 1986లో నష్టము వస్తూ ఉంటే 100 రూపాయలు జీతములో కోత విధింపుతో అప్పుడు కార్మికులు ముందుకు వచ్చి అంగీకరించారు. మరల మూత పడినది. నేను మూడు నాలుగు సూచనలు చేస్తున్నాను. దీనికి అప్కో వారు 18 లక్షల రూపాయలు చెల్లించాలి. ఆ డబ్బు వెంటనే చెల్లించేటట్లు ఏర్పాటు చేయించాలి. మిషనులో లోపాలు సరిదిద్దాలి. స్పిన్నింగు బోర్డు దీని మీద అనవసరంగా అత్త పెత్తనం చెలాయిస్తుంది. ఆ పెత్తనాన్ని నిరోధించాలి. అక్కడ రీహాబిలిటేషన్ పేరుతో శ్రీలంకలోని కాందిశీకులు సుమారు 200 మంది కుటుంబాలు ఆ మిలులో పని చేస్తున్నారు. వారికి సంబంధించిన ఏ ఒక్క చిన్న సమస్య పరిష్కరించలేదు. ప్రభుత్వ నిర్లక్ష్యము వలన రెండవసారి మూసివేసిన తరువాత ఈ ప్రశ్నకు సమాధానం చెప్పవలసిన ఈ సమయములో తెరిపించడానికి ప్రయత్నం చేస్తున్నాము, అధికారులతో సమావేశం జరుపుతున్నామని మంత్రి గారు సమాధానం చెబితే ఎట్లాగు? యీ లోగా యీ శాసనసభ అయిపోతుంది. మీరు చేస్తున్నటువంటి ప్రయత్నాలు ఏమిటి? దీనిని తిరిగి తెరిచే అవకాశం ఉందా? ఏ తేదీ లోగా యీ మిల్లును తెరిపిస్తారు?

శ్రీ బి. జనార్ధన్ :—ఇప్పటికే రెండు దఫాలు కార్మిక నాయకులతోను, అధికారులతోను సమావేశము ఏర్పాటు చేసి మిల్లు ఎందుకు మూత పడింది. కారణాలు ఏమిటి అనే విషయాలు గురించి చర్చలు జరిపినాము. అవసరమైన చర్యలు తీసుకుంటున్నాము. ఓపెన్ చేయడానికి తక్షణమే చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. వెంకటపతి :— ఏమి చర్యలు తీసుకుంటున్నారు? లే ఆఫ్ సమయంలోని జీతాలు యిప్పిస్తారా? వారు ఆకలి చావులతో చస్తూ ఉంటే జీతాలు లేక — ఎప్పుడు తెరిపిస్తారా?

శ్రీ బి. జనార్ధన్ :—రెండు దఫాలు కార్మికనాయకులతోను, అధికారులతోను సమావేశాలు ఏర్పాటుచేసి మూత పడడానికి కారణాలు ఏమిటి అనే విషయంలో చర్చించడం జరిగింది. వాటిని పరిశీలించి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని, మిల్లు ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేస్తామని సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి :—ప్రశ్నలో ఉన్న సమాధానమే మంత్రిగారు చెబుతున్నారు. మిల్లు ఎందుకు మూత పడింది? ఒకే ఏడాదిలో రెండు సార్లు మిల్లు ఎందుకు మూత పడింది.

శ్రీ బి. జనార్ధన్ :—ఇంతకు ముందు మూత పడినది. అప్పుడు ప్రభుత్వ పరంగా సహాయం చేసినాను. అధికారులతో సంప్రదించి యంత్రాల లోపాల కారణం ఏమిటి? నష్టాల కారణం ఏమిటి మొదలయిన విషయాలు చర్చించి ఏ విధంగా చేస్తే బాగుంటుందో పరిశీలించడం జరుగుతుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు:- సాధ్యమైనంత త్వరగా దీనిని పరిష్కరించండి

శ్రీ పి. వెంకటపతి:— ఎప్పటికి? ఏ తేదీ నాటికి మిల్లు తెరుస్తారో స్పష్టముగా మంత్రిగారిని సమాధానం చెప్పమనండి.

శ్రీ బి. జనార్ధన్:—లే ఆఫ్ సమయంలో జీతాలు చట్టపరంగా ఇప్పించాం

డా. యస్. చంద్రమౌళి (చీరాల):—ఆ మిల్లుకు ప్రభుత్వము 3 కోట్ల రూపాయలు సహాయం చేస్తే ఆ మిల్లు తెరవడానికి వీలు ఉంటుంది. ప్రభుత్వము వారు ఆ ప్రయత్నం చేయండి.

శ్రీ పి. వెంకటపతి:—అక్కడ కార్మికులు ఆకలి చావులతో ఉన్నారు వారికి జీతాలు లేవు. పరిస్థితి తీవ్రతను బట్టి మీరు దానిని పరిష్కరించండి. వెంటనే మూసిన మిల్లును తెరిపించే ఏర్పాట్లు చేయించండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—మంత్రిగారు పరిస్థితి తీవ్రతను బట్టి చేయండి.

శ్రీ బి. జనార్ధన్:—సభ్యులు చెప్పిన సూచన ప్రకారం—మిస్టర్ డెప్యూటీ స్పీకర్ గారి ఆదేశం ప్రకారం మిల్లు ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేస్తాను.

## స్వల్ప వ్యవధి ప్రశ్న — వాగ్రూప సమాధానములు

### ప్రేలుడు సాధనముల దొంగతనము

80—ఎ.—

110530 — శ్రీ కె. యర్రన్నాయుడు, శ్రీమతి రాజనరమణి, (విశాఖ పట్నం-2) సర్వశ్రీ కె. వీరయ్య (వేమూరు), కె. సత్యనారాయణ(ఇబ్రహీంపట్నం), శ్రీమతి పి. సుశీలమ్మ (పెనుగొండ), సర్వశ్రీ సి.హెచ్. రామచంద్రారెడ్డి (అదిలాబాద్), కె. వెంకటరావు (మల్లేశ్వరం), పి. వెంకటరత్నం (తిరువూరు), ఎ. బాలకృష్ణారావు (గన్నవరం), ఎ. రామచంద్రారావు (పెందుర్తి), శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):—గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా!

(అ) 11—2—89 తేదీన అదిలాబాద్ జిల్లా మందమర్రి వద్ద సింగరేణి కాలరీస్‌కు చెందిన మందుగుండు సామగ్రి గిడ్డంగి నుండి 50 డిటొనేటర్లను దొంగిలించిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

(ఆ) అయితే ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

ముఖ్య మంత్రిగారి తరపున ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు (శ్రీ యం. రాజయ్య):—(అ) లేదండి

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:—"ఎ లేదండి. బి. ఈ ప్రశ్నకు తావు లేదండి" అని సమాధానం మంత్రిగారు చెబుతున్నారు. నా దగ్గర సమాచారం ఉండే నేను సింగరేణి కాలరీస్‌కు సంబంధించి ప్రశ్న వేశాను. దొంగతనము చేసినట్లుగా ఎంతమందిని సస్పెండు చేశారు? కోల్ మైన్ మగజైనుకు కావలాదార్లను ఎంత మందిని పెట్టారు. దానికి ఒక్కరినే కావలా పెట్టినట్లు నాకు సమాచారం ఉంది. ఆ మధ్యన ఆదిలాబాదు జిల్లాలో రిజర్వు ఫారెస్టులో 7గురు పోలీసు కానిస్టేబుల్స్‌ను నక్సలైట్లు హత్య చేసిన సందర్భములో యీ డిటోనేటర్లను వాడిన విషయం మీ దృష్టికి వచ్చినదా? శ్రీలంకకు యీ డిటోనెటర్లను ఎగుమతి చేస్తున్నారనే విషయం మీ దృష్టికి వచ్చినదా ?

శ్రీ యం. రాజయ్య:—వారు అడిగిన ప్రశ్న ఏమిటంటే—"11-2-1989 తేదీన అదిలాబాద్ జిల్లా మందమర్రి వద్ద సింగరేణి కాలరీస్‌కు చెందిన మందు గుండు సామాగ్రి గిడ్డంగి నుండి 50 డిటోనేటర్లను దొంగిలించిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినదా?" కాని అదే జిల్లాలో శ్రీరాంపూరు గ్రామంలో—యిది మందమర్రికి 25 కిలోమీటర్ల దూరములో ఉంది. 50 డిటోనేటర్లను దొంగిలించి నట్లు మా దృష్టికి వచ్చినది. పోలీసుకు రిపోర్టు చేయడం జరిగింది. ఇన్వెస్టిగేషను జరుగుతున్నదని సభ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ కె. ఎర్రనాయుడు:— ఈ విషయంలో అధికారుల నిర్వహణలో లోటున్నట్లు కనిపిస్తున్నది. కనుక అధికారులనెవరినయినా సస్పెండ్ చేశారా ? చేస్తే ఎవరిని చేశారు, పోలీసులకు రిపోర్టు చేయడం జరిగిందా ? 50 డెటానేటర్స్ దొంగిలించారని మంత్రి గారు ఒప్పుకున్నారు. ఫ్యూచర్‌లో ఇలాంటి దొంగ తనము జరుగకుండా, కట్టుదిట్టమైన బందోబస్తు చేయడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నారు ? 10-20 ఉ॥

శ్రీ ఎం. రాజయ్య:— ఇపుడు గౌరవ సభ్యులు అడిగినట్లు డెటానేటర్స్ దొంగతనం జరిగిందని వివరించడం జరిగింది. పోలీసుకు రిపోర్ట్ చేశాము. దాని పైన పరిశీలన జరుగుచున్నది. గౌరవ సభ్యులు ఎక్కడెక్కడ వాటిని వాడారని అడుగుతున్నారు. అదికూడా పరిశీలనలో తేలిన తరువాత పరిశీలన రిపోర్టు రాగానే, ఫ్యూచర్‌లో దొంగతనం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి రజనారమణి:— మంత్రిగారు 11 వ తేది జరిగిన డెటోనేటర్స్ దొంగతనం విషయం గురించి చెబుతున్నారు. ఇటువంటి దొంగతనాలు గత పదిన వత్సరాల నుండి జరుగుచున్నాయి. మాగజిన్ వద్ద కావలాదారుని ఒక వ్యక్తినే పెడుతున్నారు. కావలాదారుల సంఖ్యను పెంచవలసిన అవసరం ఎంతయినా వుంది. లేదా అక్కడ పోలీసు బెటాలియన్ పెట్టే ఉద్దేశము ప్రభుత్వానికి వుందా? గత పది సంవత్సరాల నుండి జరిగే ఈ దొంగతనాలు అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్య తీసుకుంటారా ?

శ్రీ ఎం. రాజయ్య :— గౌరవ సభ్యులు పది సంవత్సరాల నుండి ఈ దొంగతనాలు జరుగుచున్నాయని అన్నారు. ఆ విషయం మా దృష్టికి రాలేదు. దొంగతనం జరుగకుండా, కావలాదారులను పెంచాలని వారంటున్నారు. కావలా పెట్టడం ప్రభుత్వము యొక్క ధర్మం. కనుక గట్టి బందోబస్తు పెడతామని మనవి చేస్తున్నాను.

డా. కె. వీరయ్య :— సింగరేణి నుండి డెటోనేటర్స్ కరీంనగర్ నుండి దొంగతనంగా శ్రీలంకకు వెళ్ళుతున్నాయని ఆధారాలతో ఉదహరించిన పత్రికలో వచ్చింది. గతములో ఇటువంటివి జరిగాయా ? సక్రెటేరియట్ ప్రెస్ ద్వారా ఇవి అందుతున్నాయని తెలుస్తున్నది. అది ఎంతవరకు నిజం ?

శ్రీ ఎం. రాజయ్య :— ఇప్పుడే గౌరవ సభ్యులకు మనవి చేశాను. దొంగతనం విషయం పరిశీలనలో వుంది. గౌరవ సభ్యులు తెలిపినట్లుగా, డెటోనేటర్స్ ఎక్కడికిపోతున్నాయనే విషయం పరిశీలన చేస్తేగాని తెలియదు. తప్పకుండా పరిశీలన చేసి, ఆ పరిశీలనలో ఏమి తేలుతుందో తెలుసుకొని, కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. ఆదెన్న (సంతనూతలపాడు) :— మంత్రి గారు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ, వేరేచోట దొంగతనం జరిగిందని చెప్పుకున్నారు. ఇది దూరంగా ఆలోచిస్తే సున్నితమైన ప్రశ్న. ఈ డెటోనేటర్స్ బొగ్గు గనుల్లో పేల్చడానికి వుంచినటువంటివి. వీటిని శ్రీలంకకు తరలిస్తున్నట్లు పత్రికల్లో వచ్చింది. ఇందులో అధికారుల ఆలసత్వం స్పష్టంగా కనిపిస్తున్నది. ఇందుకు బాధ్యులైన అధికారులపైన చర్యతీసుకొని సస్పెండ్ చేశారా ? వీటిని తీసుకొని తీవ్రవాదులు ఉపయోగిస్తున్నట్లు కూడా తెలుస్తున్నది. కావలాదారులు లేరు. సంబంధించిన అధికారులపై చర్య తీసుకొని లేదా దీనిపైన ఎంక్వయిరీ వేయాలని కోరుతున్నాను. ఎల్. టి. టి. ఇ. లకు పోతున్నట్లు కూడా తెలుస్తున్నది ఎంతవరకు నిజము ?

శ్రీ ఎం. రాజయ్య :— గౌరవ సభ్యులు డెటోనేటర్స్ తీవ్రవాదులకు పోతున్నట్లు, ఎల్. టి. టి. ఇ. లకు పోతున్నట్లు పత్రికలలో వచ్చిందని చెబుతున్నారు. పత్రికలలో వచ్చిందనే వదంతులు నమ్మడం చాలా కష్టం. ఎక్కడకు పోతున్నాయో సరిగ్గా తెలుసుకోకుండా గౌరవ సభ్యులు సభలో చెప్పటం . . . . . .

శ్రీ కె. ఆదెన్న :— పరిశీలన చేసి, వివరాలను సభకు తెలియజేస్తారా ? పరిశీలన చేస్తే, బాధ్యులైన అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకొంటారా ? సభకు ఎప్పటిలోగా తెలియజేస్తారు ?

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి : — 50 డెటొనేటర్స్ దొంగిలించారన్న విషయం చాలా సీరియస్ ఇష్యూ. మ్యాగజీన్ కన్‌స్ట్రక్షన్ ప్రభుత్వ ఉత్తరువుల ప్రకారం జరిగిందా? సెక్యూరిటీ సిబ్బంది ఎంత వుంది? ఇపుడు జరిగిన దొంగతనం విషయంలో సెక్యూరిటీ సిబ్బందిపై తీసుకొన్న చర్య ఏమి ?

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ ఎం. రాజయ్య :— మ్యాగజిన్ దగ్గర పోలీసు భద్రత వుంది. కంపెనీ సెక్యూరిటీ కూడా వుంది. ఇపుడు గౌరవ సభ్యులు చెప్పినట్లు, వారిపైన ఏవయినా చర్యలు తీసుకొన్నారా అని అడిగారు. గట్టి స్టెప్స్ తీసుకోవడం జరిగింది. Whether there is a theft of explosives or detonators from any Magazine a Police complaint is being lodged immediately for investigation; surprise inspections of the Magazines are being made by Agents and Mine Managers; the records regarding the receipt issue.... ఇవన్నీ యాక్షన్ తీసుకొన్నటువంటివి. ఛార్జు షీట్ ఉద్యోగులకు ఇవ్వడం జరిగింది. దానికి జవాబు వచ్చిన తరువాత ఈ ప్రభుత్వము ఆలోచన చేస్తుంది. కనుక గౌరవ సభ్యులు ఆందోళన పడవలసిన అవసరం లేదు. గట్టి చర్యలు తీసుకొంటామని మనవి చేస్తున్నాను.

Sri D. K. Samarasimha Reddy :— Construction of a Magazine under the explosives Act or Rules is stipulated under certain conditions. Has it been constructed according to the Provisions of the Act or the Rules ? మ్యాగజిన్ కన్‌స్ట్రక్షనకు ప్రభుత్వము పర్మిషన్ ఇచ్చిందా ? ప్రభుత్వం రూల్సు ప్రకారం, మ్యాగజిన్‌లో ఎవరూ కాలు పెట్టడానికి వీలులేని విధంగా మ్యాగజిన్ కెపాసిటీని బట్టి సెక్యూరిటీ సిబ్బందిని నిర్ణయించడం జరుగుతుంది. సెక్యూరిటీ జోన్ ఎంత ? సెక్యూరిటీ సిబ్బంది ఎంతవుంది ? We want a precise answer Sir.

శ్రీ ఎం. రాజయ్య :— గౌరవ సభ్యులు చెప్పినట్లు అన్ని చర్యలు తీసుకొంటాము. నార్మ్సును బట్టి మ్యాగజిన్ కన్‌స్ట్రక్షన్ జరిగింది. ఇకముందు ఇటువంటివి జరుగకుండా అన్ని చర్యలు తీసుకొంటాము.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు. — మంత్రిగారు చెప్పిన సమాధానము చాలా హాస్యాస్పదంగా వుంది. గౌరవ సభ్యులు స్పెసిఫిక్‌గా అడిగారు. ఒక మ్యాగజిన్ కన్‌స్ట్రక్షన్ చేసినప్పుడు ప్రభుత్వము యొక్క పర్మిషన్ తీసుకొన్నారా? తీసుకుంటే, సెక్యూరిటీ ఏరియా ఆఫ్ ఆపరేషన్ జోన్ ఎంత? మ్యాన్‌పవర్ ఎంత అని అడిగితే, హాస్యాస్పదంగా చాలా లీనియెంట్ వ్యూతో జవాబు చెబితే ఎట్లా?

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:— సెక్యూరిటీ జోన్ ఏమీ వుండదు.

శ్రీ ఎం. రాజయ్య:—దొంగతనం అనేది మ్యాగజిన్ జరగలేదు. పిట్ వద్ద జరిగింది. ఈ పిట్‌కు సెక్యూరిటీ జోన్ లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ఆదెన్న:— 50 డిటొనేటర్స్ అమ్ముకున్నారు.... 10-30 ఉ॥

చైర్మన్ :—స్వల్పవ్యవధి ప్రశ్న వాగ్రూప సమాధానములు ముగిసినవి. రూలు 304 విషయములోకి వెళ్ళాను. శ్రీ విద్యాసాగరరావు మాట్లాడతారు.

ఉదయము 10-30 గం. ల నుండి మధ్యాహ్నము 12-10 గం. ల వరకు జరిగిన చర్చను చైర్మన్ రికార్డు నుండి తొలగించటం జరిగినది.

## రూలింగ్

**జీరో అవర్‌లోని చర్చను రికార్డునుండి తొలగించుటగురించి.**

12-10 మ॥ చైర్మన్:—పార్టు నోటీసు క్వశ్చన్ తరువాత జీరో అవర్‌లో జరిగిన మొత్తం చర్చను అంతా రికార్డ్సు నుండి తొలగిస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:—ఎందుకు?

చైర్మన్:—ఎంటైర్ సబ్జెక్టు అంతా తొలగిస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ:— నా హృదయానికి సంబంధించింది, నా కమ్యూనిటీని గాయ పరిచింది.... నాకు న్యాయం చెయ్యండి. లేదా నన్ను సభ నుండి బయటకు పంపించండి.

చైర్మన్:—మొత్తం రికార్డు నుండి తొలగిస్తున్నాను.

శ్రీ సి. ఆనంద రావు:—అధ్యక్షా, వారు సభా కార్యక్రమాలను జరపటానికి ఏమాత్రం కోఆపరేట్ చేయటానికి సిద్ధంగా లేరు, సభా కార్యక్రమాలను జరుపకూడదు. అనుకున్నవారిని బ్లేమ్ చేయండి. బయటకు పంపించండి. సభా కార్యక్రమాలను రెండు గంటలకు పైగా జరగనివ్వకుండా అంతరాయం కలిగించడాన్ని మేము నిరశిస్తున్నాము.

శ్రీ మహమ్మద్ జానీ:—అదే చేయండి అధ్యక్షా....

(డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి, శ్రీ మహమ్మద్ జానీ పోడియం వద్దకు వచ్చి మాట్లాడసాగారు).

చైర్మన్:—ముందు మీరందరు మీ సీట్లవద్దకు వెళ్ళండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:—కులం గురించి మాట్లాడటం ఏమిటి? ఇంత అన్యాయమా, మా శాసనసభా సభ్యత్వాన్ని రద్దు చేయండి.

చైర్మన్ :— మొత్తం రికార్డు నుండి తొలగించాను.

శ్రీ మహమ్మద్ జానీ :—మాకు న్యాయం కావాలి. ఈ హౌస్ ముఖ్యమంత్రిగారి మాటలపై నడుస్తున్నదని ప్రజలు గ్రహిస్తారు, దీనిని మీరు కాపాడాలి.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి:—అన్‌కండిషనల్ అపాలజీ చెప్పించండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— నేను స్పష్టంగా చెప్పాను, నేను ఏది రిఫర్ చేశానో......

శ్రీ నాయని నరసింహారెడ్డి:—రికార్డు నుండి తొలగించిన తరువాత ఇంకా ఎందుకండి?

శ్రీ ఎన్.టి. రామారావు :—ప్రసంగాలు ఆపించండి.

జీరో అవర్‌లోని చర్చను రికార్డు నుండి
తొలగించుట గురించి.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— మైసూరారెడ్డిగారు, ఇతర కాంగ్రెస్ సభ్యులు ప్రొవోకింగ్‌గా మాట్లాడినప్పుడు నేను ఏ పదజాలాన్ని ఉపయోగించానో . . . . . .

శ్రీ సి. ఆనందరావు :—దానికి ఎక్స్‌ప్లనేషన్ ఎందుకండీ, నెక్స్ట్ ఐటమ్ తీసుకోండి.

చైర్మన్ :—మొత్తం ఇష్యూను ఎక్స్‌పంజ్ చేశాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:—నన్ను దివాకరరెడ్డిగారు గాని మిగిలిన వారు గాని క్షమార్పణ కోరమన్నారు. ఇక్కడ క్షమార్పణ సమస్య కాదు. మైసూరారెడ్డిగారు తదితరులు అన్నా నేనేమీ అనలేదు. 'ఎంగిలి మెతుకులు' . . . వగైరా మాటలకు ముస్లిం కమ్యూనిటీకి, జానీగారికి, కాంగ్రెస్ వారికి లేక పోతే సి.పి.ఐ. నాయకులకు, భారతదేశంలోని ముస్లిం కమ్యూనిటీకి బాధకలిగితే విత్‌డ్రా చేసుకుంటున్నానుగాని క్షమార్పణ కోరమంటే, కోరటానికి సిద్ధంగా లేను, If you allow to go on record, I want to go on the policy of my party...

చైర్మన్ :— మొత్తం రికార్డు నుంచి తొలగించాను. మీరు 304 పై మాట్లాడండి.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :—ఆల్ రైట్ సర్. అధ్యక్షా . . . .

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:—అధ్యక్షా, మీరు జీరో అవర్‌తో జరిగినదంతా ఎక్స్‌పంజ్ చేశామన్నారు. నేను అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌పై ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేశాను. అది కూడా ఎక్స్‌పంజ్ అయినట్లేనా?

చైర్మన్ :— మొత్తం.

Sri D. K. Samarasimha Reddy :—Sir, how can it go when you have reserved the Ruling. The Speaker has reserved the Ruling. Then, how can you expunge?

శ్రీ సి. ఆనందరావు:—ఎక్స్‌పంజ్ చేసిన తరువాత మళ్లీ రూలింగ్ ఏమిటి?

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేశాను . . . . . .

చైర్మన్:-పాయింట్ ఆఫ్ ఆర్డర్ పోయింది. . . . . .

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—మీరు రూలింగ్ రిజర్వ్ చేశారు . . . . . .

చైర్మన్ :— జీరో అవర్ తరువాత జరిగింది మొత్తం తీసేశాను. . . . .

( ఇంటరప్షన్ )

శ్రీ సి. ఆనందరావు :- సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తున్న వారిపై మీరు తగిన చర్య తీసుకో వలె అధ్యక్షా.

12-20 మ. Sri Ch. Vidyasagara Rao — Sir, I will continue. Let the House be in order Sir.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా, మీరు ముఖ్యమంత్రి గారికి భయపడి అలా చేస్తారా ?

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ జానీ : నా హృదయానికి గాయం తగిలింది.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— జానీ గారి హృదయానికి ఎందుకు గాయం అయింది ? పోయిన సమావేశంలో చిలికి చిలికి గాలివాన చేయడం తప్ప.

శ్రీ మహమ్మద్ జానీ :— స్పీకరు గారూ, నా హృదయానికి గాయం తగిలింది.

(ఇంటరప్షన్స్)

చైర్మన్ :— అందరు కోఆపరేట్ చేయాలి.

శ్రీ మహమ్మద్ జానీ :— వారిని ఎపోలోజి చెప్పమనండి.

చైర్మన్ :— అన్ని పార్టీల వారు కోఆపరేట్ చేస్తున్నా మీరు చేయడం లేదు. This is not the procedure.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్షా, సోదర కాంగ్రెస్ సభ్యులు చెప్పదలచుకున్న దేమిటో ప్రభాకరరావు గారు చెబితే బాగుంటుంది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :—పాయింటు ఆఫ్ ఆర్డర్ సర్. విద్యాసాగర్ రావు గారు అన్న విషయములో - యితరులకు గాయం తగిలినటువంటి భాగాలకు సంబంధించి వారు సమాధానం యిచ్చారు. సంతోషం. అయితే వారు ప్రస్తావించిన స్టేటుమెంటులో క్షమాపణ కోరుతూ ఒక మాట అన్నారు. సి. పి. ఐ. వారు చెప్పారు.

(ఇంటరప్షన్స్)

రాజేశ్వరరావుగారికి జ్వరం వచ్చింది. ఆయన రూమ్‌లో వున్నారు. వారు సి.పి.ఐ. పేరును ఉచ్చరించారు. దానికి సంబంధించినంతవరకు నేను మనవి చేసేది, యీ తగాదాలలో మేము లేము. మా ఫ్లోర్ లీడరు ప్రస్తావించింది ఒకే పాయింటు.

ఆ పాయింటు అందరికి ఎగ్రీబుల్‌గా ఉంది. దానినే ముఖ్యమంత్రిగారు ఉచ్ఛరించారు. దేశ ఐక్యత మనము చేసిన ప్రమాణములో భాగంగా వుండని చెప్పారు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— దేశ ఐక్యతకు భంగం వాటిల్లే విధంగా ఎవరు మాట్లాడ లేదు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— దేనికి మమ్ములను యిన్‌వాల్వ్ చేస్తున్నారు? విద్యాసాగరరావు గారి పేరు ఎవరు ఎత్తలేదు.

Sri Ch. Vidyasagara Rao :— S[illegible] is also a second provocation unnecessarily. Don't provoke unnecessarily. Don't take wrong meanins out of everything... These are the people who have ruined the country....

చైర్మన్ :— జీరో అవర్‌లో మాట్లాడినంతా రికార్డులోకి పోదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— అధ్యక్షా, ఇది కమ్యూనల్ రయట్స్‌కు తావు యివ్వకూడదు.

చైర్మన్ :— అలాంటిదానికి తావు లేదు......

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా, మీరు రూలింగు రిజర్వ్ చేసింది ఎట్లా ఎక్స్‌పంజ్ అవుతుంది?

చైర్మన్ :—జీరో అవర్‌లో జరిగిందంతా ఎక్స్‌పంజ్ అయినట్లుగా చెప్పాను గదా. దానిలో అది కూడ భాగం.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— మీరు కావాలంటే ఏ యిష్యూ మీద అయితే విద్యాసాగరరావు గారు మాట్లాడారో దానికి సంబంధించింది ఎక్స్‌పంజ్ చేయండి. నాకు అభ్యంతరం లేదు.

చైర్మన్ :— చాలా మంది సభ్యులు చాలా విషయాలు ప్రస్తావించారు. ప్రతి దానికి అవకాశం యివ్వడానికి వీలుండదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— నా విషయములో రూలింగును రిజర్వ్ చేసుకున్నారు అది ఎట్లా ఎక్స్‌పంజ్ అవుతుంది? That is an important issue.

(ఇంటరప్షన్స్)

డాక్టరు యం. వి. మైసూరారెడ్డి :— నా పేరును వారు మెన్షన్ చేశారు, నాకు మాట్లాడడానికి అవకాశం యివ్వాలి. అదే న్యాయం....

(ఇంటరప్షన్)

Chairman:—This is not the healthy procedure.

డాక్టరు యం. వి. మైసూరారెడ్డి:— ప్రజల సమస్యల గురించి చర్చించాలని వున్నప్పుడు శాసన సభలో మా ప్రశ్నలు ఎందుకు రావడం లేదని అడుగుతున్నాను. మీరేదానికి బాధ్యులు.....

(ఇంటరప్షన్సు)

యీ సమస్యలకు బాధ్యులు మీరే అని చెప్పదలచుకున్నాను. నేను ఏదో తప్పిదం చేసినట్లుగా, మిగతా అందరికి అవకాశం ఇచ్చి, నా నోరు నొక్కితే కేవలం యిది అన్యాయం......

( ఇంటరప్షన్సు )

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా, మీరు ఒకసారి రూల్సును ఎక్జామిన్ చేయండి-ఎక్స్పంజ్ ఎప్పుడు చేయాలో—If it is unparliamentary one, indescent in spirit and డిఫమేటరీగా వుంటే ఎక్స్పంజ్ చేయండి. నేను ఒక పాయింటు ఆఫ్ ఆర్డరు రెయిజ్ చేశాను. మీరు రూలింగు రిజర్వ్ చేశారు.

Chairman:—I will examine it.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:—ఏమి ఎగ్జామిన్ చేస్తారు.

(ఇంటరప్షన్స్)

చైర్మన్:—ఇట్లా చేస్తే నేను యాక్షను తీసుకోవలసి వుంటుంది.

డాక్టరు యం. వి. మైసూరా రెడ్డి :—మేము మాట్లాడుతుంటే మా గొంతులు నొక్కుతున్నారు.

చైర్మన్ :—బి. ఏ. సి. లో అన్ని పార్టీల వారు సభ్యులుగా వున్నారు. జీరో అవరు లేదని అందరికి తెలుసు. అందరిని ప్రెషరైజ్ చేసి ప్రొసీడింగ్సు నడవకుండా చేయడం మంచిది కాదు.

( ఇంటరప్షన్స్)

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కోపంగా మీ వద్దకు ఇద్దరు దూతలను పంపిన తరువాత మీరు మారారు. మేము స్వయంగా చూశాము. మీరు రిజర్వ్ చేసిన రూలింగ్ను ఎట్లా మారుస్తారు ?

చైర్మన్ :—నేను రూలింగును రిజర్వ్ చేసుకున్నట్లు కాదు.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :—మీరు రూలింగ్ రిజర్వ్ చేయలేదంటే— అదే నిజమైతే—నా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా ఇస్తాను. రిజర్వ్ చేసుకోలేదని ఇప్పుడు అన్నారు. రికార్డ్సు తెప్పించండి. అదే వాస్తవమైతే నేను రిజైన్ చేసి పోతాను.

జీరో అవర్‌లోని చర్చను రికార్డు నుండి
తొలగించుట గురించి.

శ్రీ సి. ఆనంద రావు :— ముఖ్యమంత్రి గారి గురించి వారు ఏదో అన్నారు, అది కూడా ఎక్స్‌పంజ్ చేయండి.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :—ముఖ్యమంత్రి గారు యిద్దరు దూతలను పంపినందున......

(ఇంటరప్షన్స్)

చైర్మన్ :—జీరో అవరులో మాట్లాడినదంతా తొలగించాను అని చెప్పాను.

Sri D. K. Samarasimha Reddy :— Having allowed it, you have definitely expunge it provided they are dafamatory. There are certain Rules and you have expunge according to Rules. 12–30 మ.

చైర్మన్ :— మీదే కాదు, చాలా ఎతా చేసాను.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :—మీరు ఎక్స్‌పంజ్ చేయండి. You can expunge according to the Rules.

చైర్మన్ :—ఏ విషయం అయినాసరే ఎక్స్‌పంజ్ చేయడానికి స్పీకరుగారికి అధికారం వుంది.

శ్రీ సి. ఆనందరావు :—అధ్యక్షా, ......

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :—ఆనందరావు గారూ మీరు పుస్తకాలు చదివి చెప్పండి.

శ్రీ సి. ఆనందరావు :— నేను చాలా చదివాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—మీరు ఏమి చదివారో నాకు తెలుసు. Don't drive us to that point. Don't drive us to make us open our mouth on that issue.

Sri C. Ananda Rao :—Unnecessarily he is obstructing the proceedings of the House.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—అధ్యక్షా, మీరు నన్ను ఏతా చేసారు, నా పాయింటు ఆఫ్ ఆర్డరు విన్నారు. మీరు లా మినిష్టరుతో ఒపినియన్ తీసుకున్నారు. రూలు చదివి వినిపించారు వారు. మీరు రూలింగు రిజర్వు చేసుకున్నారు. చేసుకున్న తరువాత దీనిని ఎక్స్‌పంజ్ చేస్తున్నానని అంటే ఏ బేసిస్‌తో అన్నారు ? తరువాత అంశాలు ఏమి ఉన్నాయో వాటిని ఎక్స్‌పంజ్ చేసుకోండి, నాకు అభ్యంతరం లేదు. Within the precincts of the House, during the course of the session....

చైర్మన్ :— ఆ పార్టులో మాట్లాడిన దానికి రూలింగు యిస్తాను.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :—ఆ మాట చెప్పండి చాలు.

( ఇంటర్రప్షన్సు )

డాక్టరు ఎమ్. వి. మైసూరా రెడ్డి :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు....

చైర్మన్ :—మీరు ప్రతిసారి ముఖ్యమంత్రిగారు అంటారేమిటి ? ఇది ప్రొసీజరు కాదు. గౌరవ సభ్యులు ముఖ్యమైన ఇష్యూ మీద మాట్లాడుతూ ఉంటే ప్రతిసారి ఈ విధంగా డిస్టర్బ్ చేయడమేనా ?

డాక్టరు ఎమ్.వి. మైసూరా రెడ్డి:—అధ్యక్షా, మీరు నాకు పర్మిషను ఇవ్వడం లేదు.

చైర్మన్:—మీకు చాలాసార్లు అవకాశం ఇచ్చాను.

( ఇంటరప్షన్సు )

శ్రీ కుదుపూడి ప్రభాకర రావు:—అధ్యక్షా, డాక్టరు మైసూరా రెడ్డిగారి పేరుచెప్పారు కనుక ఆయన మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

( ఇంటరప్షన్సు )

చైర్మన్ :—క్వశ్చన్ అవర్ అయిన తరువాత జీరో అవర్ అని మాట్లాడినదంతా ఎక్స్‌పంజ్ చేసాను.

డాక్టర్ ఎమ్. వి. మైసూరారెడ్డి:—ఎందుకు ఎక్స్‌పంజ్ చేయాలి? మేము ఏమైనా తప్పుడు పదాలు ఉపయోగిస్తే చెప్పండి. మీరు మా వాక్కు ఎట్లాగ తీసి వేస్తారు ? ప్రజాప్రాముఖ్యంగల విషయాలను ఎలా చేయాలి. తెలుగు దేశం పార్టీకి ఇబ్బందికరంగా ఉన్నాయని మీరు ఎలా చేయడం లేదు. ముఖ్యమంత్రిగారు స్పీకరుగారిని నొక్కిపెట్టి వారిని రానీయని అన్నప్పుడు......

చైర్మన్:—జీరో అవర్‌లో ఎవరు ఏమి మాట్లాడినా అది రికార్డులోకి పోవడానికి వీలులేదు. ఇప్పుడు శ్రీ విద్యాసాగర రావుగారు మాట్లాడేదే రికార్డులోకి పోవాలి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:—అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో.....

శ్రీ కుదుపూడి ప్రభాకరరావు:— అధ్యక్షా, మైసూరారెడ్డి గారిపైన వారు కొన్ని ఆరోపణలను చెప్పారు. వారు దానికి సమాధానం చెప్పుకొనడానికి అవకాశం ఇస్తే సరేసరి, లేనిపక్షంలో మేము ఈ దేశంలో ఉన్నటువంటి ముస్లిం కమ్యూనిటీని, హరిజన కమ్యూనిటీని అవమానపరచే విధంగా మాట్లాడినందుకుగాను ఈ సభనుంచి వాకవుట్ చేయవలసిన పరిస్థితి వస్తుంది. ఆ పరిస్థితి రాకుండా మీరు మైసూరారెడ్డి గారు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి, వారిని మాట్లాడనియ్యండి,

( ఇంటరప్షన్స్ )

లేకపోతే మీరు కూడా వారిని బలపరచినట్లుగా మేము భావించవలసి వస్తుంది.

( అంతరాయము )

చైర్మన్:—నేను మొత్తం ఎక్స్‌పంజ్ చేసిన తరువాత డిఫెకల్టీ కాని ఏదయినా కాని ఎరైజ్ కాదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు:—అధ్యక్షా, మాకు ముస్లిమ్‌కు దోస్తానా బాగానే ఉంది. ఇప్పుడు మధ్యన మహమ్మద్ జానీగారితో ప్రమాదంగా ఉంది.

( నవ్వులు )

శ్రీ మహమ్మద్ జానీ:—అధ్యక్షా, మీరు ఇచ్చిన రూలింగుకు నిరసనగా, మేమంతా వాకవుట్ చేస్తున్నాము.

( కాంగ్రెస్ ( ఐ ) శాసనసభ్యులంతా సభనుంచి వాకౌట్ చేసిరి )

شری محمد امان اللہ خان :— جناب چیرمن صاحب اب جو مسئلہ پر بحث ہوئی آنریبل چیف منسٹر صاحب نے سب کی جانب سے معافی چاہی اور خود ودیا ساگر صاحب نے بھی کہا کہ میں نے مسلمانوں کو ہٹ کرنے کے لئے نہیں کہا - میں یہ کہنا چاہتا ہوں کہ کانگریس کو مسلمانوں کی ہمدردی کہاں سے آئی ہے مجھے معلوم نہیں - کانگریس بابری مسجد کے مسئلہ کو آج تک حل نہیں کی - محمد جانی صاحب کو چاہئے کہ بابری مسجد کے تعلق سے اپنی پارٹی سے استعفی دینا چاہئے -

Sri Mohd. Basheeruddin Babukhan:–I also represent the minority community. What has transpired in the House is indeed very sad. I am very glad that you have expunged it. I am also very happy that Mr. Vidyasagar Rao has tendered an apology, though it is qualified. Gracefully and with great mind, the Chief Minister has apologized on behalf of all of us in this House for what has been said. I don't think that this august body should ever descend to such depth even if it is not meant to hurt anybody's interests. I think, we shall keep this in mind. I appreciate the fact that my other community Membeis accepted what Mr. Vidyasagar Rao has laid. I congratulate you for expunging that which is not desirable to be on record.

Chairman:- All the matters under Rule 304 and calling attention are postponed to tomorrow.

## సభా సమక్షములో వుంచిన పత్రములు.

Chairman:–All the papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

1. re: Annual Report of APIDC, Ltd., for 1985–86

A copy of the 25th Annual Report of Andhra Pradesh Industrial Development Corporation Limited for 1985–86 together with Audit Report and Comments of the Comptroller and Auditor-General of India, in compliance with section 619–A (3) of the Companies Act, 1956.

2. re: Annual Report of Republic Forge Company Ltd., for 1987–88

A copy of the 30th Annual Report of Republic Forge Company Limited for 1987-88 together with Audit Report and Comments of the Comptroller and Auditor-General of India, in Compliance with section 619-A (3) of the Companies Act, 1956.

3. re: Annual report of Praga Tools Ltd., for 1987–88.

A copy of the 44th Annual Report of Praga Tools Limited for 1987-88 together with Audit Report and comments of the Comptroller and Auditor-General of India, in compliance with section 619-A (3) of the Companies Act, 1956.

4. re: G.O. Ms. No. 587, G.A. (O.L.I.) Dept. dt. 28–10-1988.

A copy of the notification issued in G.O. Ms. No. 587, G.A. (O.L I) Dept., dt 28–10–1988 as required under sub-section (2) of Section 8 of the Andhra Pradesh Official Language Act, 1966.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభా కార్యవిధాన, కార్యక్రమ నిర్వహణా నియమావళిలోని 322 వ నియమమును అనుసరించి సభా సమక్షములో వుంచిన పత్రములు.

A copy of the letter No. RS/1/67/88–B, dt. 1–2–1989 from the Additional Secretary, Rajya Sabha together with a copy in each of the following:

1. The Constitution (Sixty–second Amendment) Bill, 1988 as introduced in Lok Sabha.
2. Debates of the Lok Sabha.

3. Debates of the Rajya Sabha.
4. The Constitution (Sixty-first Amendment) Bill, 1988 as passed by the House of Parliament.

## ప్రభుత్వ తీర్మానము

## 1988 భారత రాజ్యాంగం (62 వ సవరణ) బిల్లు ద్వారా చేసిన సవరణకు శాసన సభ ధృవీకరణ

శ్రీ ఎన్. టి. రామా ావు :—అధ్యక్షా, "పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన రీతిగా 1988, భారత రాజ్యాంగం (62 వ సవరణ) బిల్లు ద్వారా చేయదలచిన, 368 వ పరిచ్ఛేదం 2 వ ఖండానికి గల మినహాయింపు (డి) నిబ ధనల పరిధి క్రిందికి వచ్చే సవరణలను ఈ సభ ధృవపరుస్తున్నది" అని ప్రతిపాదిస్తున్నాను.

Chairman ;—Motion moved.

Now the question is :

"పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన రీతిగా 1988, భారత రాజ్యాంగం (62 వ సవరణ) బిల్లు ద్వారా చేయదలచిన, 368 వ పరిచ్ఛేదం 2 వ ఖండానికి గల మినహాయింపు (డి) నిబంధనల పరిధి క్రిందికి వచ్చే సవరణలను ఈ సభ ధృవపరుస్తున్నది".

The motion was adopted and the resolution was passed.

## 1989—90 సంవత్సరమునకు బడ్జెటుపై సాధారణ చర్చ

చైర్మన్:— వీరభద్రరావుగారూ, బడ్జెటు పై నిన్నటి మీ చర్చను తిరిగి 12—40 ని. ఇప్పుడు కొనసాగించండి.

శ్రీ డి. వీరభద్రరావు(అనకాపల్లి):—అధ్యక్షా, రాష్ట్రం ఈ ఆరు సంవత్సరాలలో ఎంత అభివృద్ధి సాధించింది చర్చ జరుగుతున్నది. ముఖ్యంగా నీటిపారుదల విషయంలో సాధించినటువంటి పురోభివృద్ధి గురించి నిన్న కొంతవరకు చర్చించడం జరిగింది. మేజర్ అండ్ మీడియమ్ ఇరిగేషన్‌కు సంబ ధించినంత వరకు మనం యోచన చేసినట్లయితే—1951 నుంచి 1982-83 సంవత్సరం వరకు కూడా ఈ 32 సంవత్సరాలలో కూడా సాధించినటువంటి ప్రగతి ఆ తరువాతి ఆరు సంవత్సరాలలో తెలుగు దేశం ప్రభుత్వం సాధించినటువంటి ప్రగతి ఖూ ా పరిశీలించినట్లయితే—32 సంవత్సరాలలో మేజర్ మీడియం ఇరిగేషన్‌కు ఆనాటి ప్రభుత్వం 1209.06 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది. కానీ కేవలం ఐయిదు సంవత్సరాలలో 1983—84 నుంచి 1987—88 వరకు తెలుగు దేశం ప్రభుత్వం 1007.14 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది. మైనర్ ఇరిగేషన్‌కు 32 సంవత్సరాలలో 130.07 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. ఈ ఐయిదు

సంవత్సరాలలో తెలుగుదేశం ప్రభుత్వం 81.48 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. అంటే మొత్తం మేజర్, మీడియమ్, మైనర్ ఇరిగేషన్ మీద 1088.62 కోట్ల రూపాయలు తెలుగు దేశం ప్రభుత్వం ఐయిదు సంవత్సరాలలో ఖర్చుపెడితే—అప్పటి ప్రభుత్వం 32 సంవత్సరాలలో కేవలం 1339.13 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. ఈ 32 సంవత్సరాలలో సంవత్సరం ఒక్కింటికి సవరేజిన 42 కోట్ల రూపాయలు ఆనాటి ప్రభుత్వ ఖర్చుపెట్టగా—ఈ ఐదు సంవత్సరాలలో సవరేజిన తెలుగు దేశం ప్రభుత్వం 218 కోట్ల రూపాయలు ఒక్కొక్క సంవత్సరానికి ఖర్చు పెట్టింది. అంటే ఈ ఐదు సంవత్సరాలలో 5.2 టైమ్స్ హయ్యర్ ఎమౌంట్ ఖర్చుపెట్టడం జరిగింది. 1951 నుంచి 1982–83 వరకు మేజర్ మీడియమ్ ఇరిగేషన్ క్రింద 14,500 హెక్టార్సు ఇరిగేషన్‌లోకి వచ్చింది. మైనర్ ఇరిగేషన్ క్రింద 3,88,000 హెక్టార్సు ఇరిగేషన్‌లోకి వచ్చింది. మొత్తం 17,93,000 హెక్టార్సు 1988 వరకు సాగులోకి వచ్చింది. ఈ ఐదు సంవత్సరాలలో తెలుగుదేశం ప్రభుత్వం హయాములో మేజర్, మీడియమ్ ఇరిగేషన్ క్రింద 2,42,000 హెక్టార్సు, మైనర్ ఇరిగేషన్ క్రింద 77,000 హెక్టార్సు కల్టివేషన్‌లోకి వచ్చింది. మొత్తం 3,19,000 హెక్టార్సు తెలుగుదేశం ప్రభుత్వంలో కల్టివేషన్‌లోకి వచ్చింది. 1990 జూన్‌వరకు—ఏడవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు సాధించబోయే ఎఛీవ్‌మెంట్స్— మేజర్, మీడియమ్ ఇరిగేషన్ క్రింద 31 లక్షల హెక్టార్సు కల్టివేషన్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మైనర్ ఇరిగేషన్ క్రింద 23 లక్షల హెక్టార్సు కల్టివేషన్ క్రిందికి తీసుకోడానికి టార్గెట్ పెట్టుకోడం జరిగింది. మొత్తం 54 లక్షల హెక్టార్సు 1990 జూన్ నాటికి కల్టివేషన్ క్రిందికి తీసుకురావడానికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయానికి పనికివచ్చే భూమి మొత్తం 277 లక్షల హెక్టార్సు ఉంది. దానిలో ఇంతవరకు సర్‌ఫేస్ వాటర్, ఇరిగేషన్ వాటర్ ద్వారా వన్‌థర్డువరకు కల్టివేషన్‌కు తీసుకురావడం జరిగింది. ఇంకా 21 లక్షల హెక్టార్సు భూమి కల్టివేషన్‌లోకి రావలసిన అవసరం ఉంది. దానిని కూడా అత్యంత తక్కువ టైములో తీసుకురావడానికి తెలుగుదేశం ప్రభుత్వం కృషిచేస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలో మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు చాలా ఖర్చుపెట్టడం జరిగింది. అయిదు సంవత్సరాలలో ల్యాండ్ ఎక్విజిషన్‌కు 160.80 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది. ఇరిగేషన్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఏక్టివిటీస్ కూడా పెంచడము జరిగింది. మైనర్ ఇరిగేషన్ క్రింద 1982 వరకు 932 బోర్‌వెల్స్‌కు ఖర్చు పెట్టడం జరిగింది.

(శ్రీమతి ఏ. భానుమతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఈ అయిదేళ్ళలో ఈ ప్రభుత్వం 5600 బోర్‌వెల్స్‌కు ఖర్చు పెట్టడం జరిగింది. 1982–83 వరకు కేవలం 68 లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్సు వచ్చాయి—డిసెంబరు 1988 నాటికి 96 లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్సు ఏడ్ అయ్యాయి— మరో 92 స్కీమ్సు ప్రస్తుతం ఎగ్జిక్యూషన్‌లో ఉన్నాయి. ఇంకా ప్రారంభం అవవలసినవి, మంజూరు

అయినవి 42 స్కీమ్సు ఉన్నాయి. మొత్తం తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 280 లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులు మంజూరుచేయడం జరిగింది. 32 సంవత్సరాలలో కేవలం 68 లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్ట్సు మాత్రమే ఎగ్జిక్యూట్ అవడం జరిగింది 1982-83 వరకు ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఖర్చు పెట్టింది 21.7 కోట్ల రూపాయలు అయితే, ఆరు సంవత్సరాలలో ఈ ప్రభుత్వం వచ్చాక 47.8 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. 1982-83 వరకు లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద 82,000 ఎకరాలు ఆయకట్టు వస్తే ఈ ఆరు సంవత్సరాలలో తెలుగు దేశం ప్రభుత్వం వచ్చాక 1,62,000 ఎకరాలు ఆయకట్టు క్రిందికి తీసుకురావటం జరిగింది. ఈ విధంగా తెలుగుదేశం ప్రభుత్వం హయములో ఊహించలేని విధంగా అభివృద్ధి జరిగింది. సాంఘిక సంక్షేమం నిమిత్తం ఖర్చుపెట్టింది కూడా చాలా ఎక్కువగా ఉంది భారత్ దేశం మొత్తంమీద సాంఘిక సంక్షేమం నిమిత్తం అత్యధికంగా నిధులు వెచ్చించింది, శ్రద్ధ తీసుకున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని చెప్పడానికి గర్వపడుతున్నాను 1982-83లో 32.84 కోట్ల రూపాయలు ఆనాటి ప్రభుత్వం మంజూరుచేస్తే 1988-89లో ఈ ప్రభుత్వం 88 47 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అంటే 169.4 శాతం అత్యధికంగా మంజూరు చేయడం జరిగింది. ఆరు సంవత్సరాలలో కేవలం రెండు రూపాయల కిలో బియ్యానికి, గృహ నిర్మాణానికి 1300 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. దీనిని కేంద్ర ప్రభుత్వం కూడా—పార్లమెంటులో కేంద్ర మంత్రి, గృహ నిర్మాణం విషయంలో భారత దేశం మొత్తం మీద అత్యధిక శ్రద్ధ తీసుకున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను పొగిడిన విషయం ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. 2,26,300 మంది ఎస్.సి.ల కొరకు 2210 హాస్టల్సు నిర్మించడం జరిగింది. హాస్టల్సుకు పక్కా గృహ నిర్మాణం చేయడం ద్వారా హాస్టలు గృహ నిర్మాణానికి తగు శ్రద్ధ తీసుకున్నది. ఎస్ సి., ఎస్ టి., బి సి. ల శ్రేయస్సుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నది. వీరి సంక్షేమం కోసం 1984-85లో 162 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. 1989-90లో 228 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.

1984-85 సంవత్సరములో యస్.టిస్ గురించి 44 కోట్ల రూపాయలు కేటాయించితే 1989-90 సంవత్సరములో 81 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. అదే విధంగా చైల్డ్ సంక్షేమం గురించి 1984-85 సంవత్సరములో 32 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే 1989-90 సంవత్సరములో 69 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. స్త్రీ సంక్షేమం గురించి 12 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే 1989-90 సంవత్సరములో 23 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది మొత్తం మీద సోషల్ వెల్‌ఫేరుకు చూసినట్లయితే 1984-85 సంవత్సరములో 174 కోట్ల రూపాయలు కేటాయించితే 1989-90 సంవత్సరములో 392కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. సబ్సిడీ విషయానికొస్తే—420 కోట్ల రూపాయలు 1984లో ఉంటే యీనాడు 785 కోట్ల రూపాయలు ప్లాన్, నాన్‌ప్లాన్ కలుపుకుని ఉంది. రెండు 12-50 మ.

రూపాయలు కిలో బియ్యం చర్చకు వచ్చినప్పుడు దానివలన అభివృద్ధికి ఆటంకము కలుగుతుందనే అభిప్రాయం కొందరు వెలిబుచ్చుతున్నారు. ఇది చర్చనీయాంశమైన విషయం. సబ్సిడీ ఎంతవరకు ప్రయోజనాలకు దీని వలన అభివృద్ధి కుంటుపడుతుందని రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతుందనే చర్చకు వచ్చినప్పుడు ఒక రాష్ట్రము అనే తీసుకోకుండా, దేశము అనే కాకుండా మొత్తం ప్రపంచాన్ని అంతా దృష్టిలో పెట్టుకుని దీనిని చర్చించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. రెండు రూపాయలు కిలో బియ్యం వారికి అందించడం అనేది వారి శాశ్వతమైన ఆకలి బాధను తీర్చడమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరపడానికి ఉపయోగపడుతున్నది. కేవలం భారతదేశంలోనే కాక-పాశ్చాత్య దేశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలన చేస్తే ఉదాహరణకు ఇంగ్లాండు దేశాన్ని తీసుకుంటే అక్కడి పాలు సబ్సిడీ రేటు మీద యివ్వడం జరిగింది. పాలు అత్యంత అవసరమైనది. అక్కడ వారికి డబ్బులు లేని పరిస్థితిలో వారికి పాలు దొరకని పరిస్థితిలో న్యూట్రిషను ఫుడ్‌గా సబ్సిడీ రేటుకు పాలు సరఫరా చేయడం జరిగింది. ఈజిప్టు లాంటి డెవలప్డు కంట్రీలో బ్రెడ్ సబ్సిడీ రేటుకు యివ్వడం జరిగింది. శ్రీలంకలో బియ్యం సబ్సిడీ రేటుకు చాలా కాలం నుంచి యివ్వడం జరిగింది. ఈ విధంగా డెవలప్డు కంట్రీస్‌లో సబ్సిడి రేటుకు ఆహారాన్ని అందించే పరిస్థితులలో అభివృద్ధి అనేది జరగాలి అంటే సబ్సిడీ చాలా అవసరమని స్పష్టముగా తెలుస్తున్నది. శ్రీలంకలో సబ్సిడీకి బియ్యం సప్లయి విత్‌డ్రా చేయడము జరిగింది. అప్పుడు శ్రీలంకలో దాని వలన ఇన్‌ఫెంట్ మార్టాలిటీ వచ్చింది. డిసీజెస్ పెరగడం, ఆరోగ్యము పాడైపోవడం జరిగింది. అక్కడి ప్రజలలోవిప్లవాత్మకమైన చైతన్యం వచ్చింది. వెంటనే తిరిగి సబ్సిడీ ప్రవేశ పెట్టడం జరిగింది. దీనికి అధిక ప్రాధాన్యత యిచ్చి సబ్సిడీ రైస్ యివ్వడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారములోనికి వచ్చిన తరువాత రాష్ట్రములో రెండురూపాయలు కిలో బియ్యం పథకము అమలు జరపడం జరిగింది. ఏదైనా ఒక రాష్ట్రములో ఏదైనా ఒక పథకాన్ని ప్రయోగాత్మకంగా ప్రవేశ పెడితే దాని గురించి ఏదో ఒక ప్రాంతములో విమర్శలు రావడం సహజం. రియాలిటీని దృష్టిలో పెట్టుకుని చూసినట్లయితే యిటువంటివి యూనివర్సల్‌గా ఆలోచించి చేస్తే జరుగుతుందనేది యిదివరలో చరిత్రలో మనం అనేకం చూసాము. 1983-88 సంవత్సరము వరకు 730 కోట్ల రూపాయలు సబ్సిడీ క్రింద ఖర్చు పెట్టడం జరిగింది. 1989 సంవత్సరానికి 278 ఖర్చు పెట్టాము. 1989-90 సంవత్సరానికి 322 కోట్ల రూపాయిలు అంచనా వేయడం జరిగింది. 1983 సంవత్సరము నుంచి యిప్పటికి వరకు దీనికి 1008 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం బియ్యం ధర విపరీతంగా పెంచినందువలన దానిని దృష్టిలో పెట్టుకుంటే దానివలన ఖర్చు విపరీతంగా పెరిగి రాష్ట్రప్రభుత్వం మీద భారం పడే ప్రమాదం పరిస్థితి ఉంది. ప్లానులో దీనిని యింతవరకు చేర్చడానికి అనుమతి యివ్వలేదు. డెవలప్డ్ కంట్రీస్ మాదిరిగా ఈ భారత ప్రభుత్వం ప్లానింగు కమిషను యింతవరకు యీ సబ్సిడీ ప్లానులో చేర్చక పోవడం చాలా అన్యాయం అని సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను. 489 కోట్ల

రూపాయలు టోటల్ సబ్సిడీ, ప్లాను ఎమౌంట్ 1400 కోట్ల రూపాయలు. 483 కోట్ల రూపాయలు కలిపితే 1883 కోట్ల రూపాయలు ప్లానింగు కమీషను మంజూరు చేయవలసిన అవసరం ఉందని సభ దృష్టికి తీసుకుని వస్తున్నాను. రైస్ ప్రొడక్షను విషయం ఒకసారి దృష్టిలో పెట్టుకుంటే 87.91 లక్షల టన్నులకు పెరిగింది. దురదృష్టవశాత్తు గత మూడు నాలుగు సంవత్సరాలుగా సంభవించిన అనావృష్టి కారణంగా పంటలు పాడైపోయి రైస్ ఉత్పత్తి తగ్గింది. 1984–85 సంవత్సరములో 69.89 లక్షల టన్నులు 1985–86 సంవత్సరంలో 76–18 లక్షల టన్నులు. 1986–87 సంవత్సరములో 65.9 లక్షల టన్నులు: 1987–88 సంవత్సరములో 70.69 లక్షల టన్నులు ఉత్పత్తి జరిగింది. విపరీతమైన నష్టము రావడం జరిగింది. ఉత్పత్తి తగ్గిపోయింది. 1988–89 సంవత్సరములో ఖరీఫ్ పంటలో 72.07 లక్షల టన్నులు పంట ఉత్పత్తి కావడానికి అవకాశాలు కనపడుతున్నది. ఇప్పుడు పరిస్థితులు మెరుగుపడుతున్నాయి దాని వలన బియ్యం తక్కువైన పరిస్థితులు ఏర్పడడం, తద్వారా గ్రామాలలో చౌకడిపోలు ద్వారా బియ్యం సప్లయి చేసే పరిస్థితులు ఏర్పడినవి. 35.058 చౌకడిపోల ద్వారా మారుమూల గ్రామాలలోని ప్రజలకు వారి యింట ముంగిట సప్లయి చేయడం జరుగుతున్నది. రూరల్ ఏరియాలలో 27,984 చౌకడిపోల ద్వారాను అర్బన్ ఏరియాలలో 7,074 చౌకడిపోల ద్వారాను సప్లయిచేయడం జరుగుతున్నది. 132.45 లక్షల గ్రీన్ కార్డు ద్వారా రైస్ సప్లయి చేయడం జరిగింది. ఈ విధంగా 22.54 లక్షల టన్నుల బియ్యాన్ని 1987–88 సంవత్సరంలో సరఫరా చేయడం జరిగింది. యితర ప్రాంతాలలో బియ్యం కిలో 7 రూపాయల నుంచి 10 రూపాయల వరకు అమ్ముతున్నారు. మన రాష్ట్రములో సబ్సిడీ రేటుకు బియ్యం సప్లయి చేస్తున్నారు. అట్లాగు చేయకపోతే మన రాష్ట్రములోని బియ్యం యితర రాష్ట్రాలకు పోయి మన రాష్ట్రములో బియ్యం కరువు ఏర్పడేది. ఈ విధంగా మనం సమాజానికి రెండు రూపాయల కిలో బియ్యం సప్లయి చేయడం జరుగుతున్నది.

మహారాష్ట్ర ప్రభుత్వము ఎంప్లాయిమెంటు గ్యారంటీ స్కీము ప్రవేశ పెట్టింది. దానిని యిప్పుడు భారతదేశం తీసుకున్నది. ఈ స్కీమును మొదట విమర్శించడం జరిగింది. నేషనల్‌గా సక్సెస్ చేయడం జరిగింది. మహారాష్ట్ర పద్ధతిలో నేషనల్‌గా యన్ ఆర్ ఇ పి, ఆర్ యల్ ఇ పి గా కన్వర్ట్ చేసి సక్సెస్ చేయడం జరిగింది. రెండు రూపాయల కిలో బియ్యం పథకము కూడా అట్లాగు నేషనల్‌గా అందివ్వడానికి ప్రయత్నాలు చేస్తే బాగుంటుంది, ఆ విధముగా చేస్తే న్యాయం చేసినవారమవుతాము. ఈ బియ్యం పథకానికి కేంద్రప్రభుత్వం ఫైనాన్షియల్ ఎసిస్టెన్సు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భములో మనవి చేస్తున్నాను. తమ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని దీనికి ప్రత్యేకమైన ఫైనాన్షియల్ ఎసిస్టెన్సు ఏర్పాటు చేయవలసిందిగా నొక్కి ఉద్ఘాటిస్తున్నాను. సబ్సిడీ అనేది జనాకర్షణ పద్ధతి అని అన్నారు. మరి అటువంటిది మొన్న కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సబ్సిడీ నిమిత్తము 8,454 కోట్ల రూపాయలు

నాన్ ప్లాన్ క్రింద ఖర్చు పెట్టడానికి ప్రొవిజను ఏర్పాటు చేయడం జరిగింది కేంద్ర ప్రభుత్వము సబ్సిడీ పథకం ఎక్సెప్టు చేసే పద్ధతికి వచ్చింది. అందులో ఏ ప్రొవిజను అయితే ఉందో దానిని కేంద్ర ప్రభుత్వము మన రాష్ట్రమునకు వచ్చే టప్పటికి ప్రక్కకు పెట్టడం జరిగింది. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వము విచక్షణ చూపుతున్నదని మనవిచేస్తున్నాను. అటువంటి పాలసీ కేంద్ర ప్రభుత్వము మార్చుకోవలసిన అవసరం ఉంది.

హౌసింగు స్కీము విషయం ఆలోచిస్తే తెలుగుదేశం ప్రభుత్వం గత ఆరు సంవత్సరాలలో చేసినటువంటి సేవ వర్ణనాతీతం. 3 లక్షల రూపాయలను గృహ నిర్మాణానికి కేటాయించడం జరిగింది. భారతదేశ చరిత్రలోనే ఎక్కడ కూడా ఏ రాష్ట్రములో కూడా లేనిది ఇక్కడ జరిగింది దీ మీద సబ్సిడీకి రు. 260 కోట్లు, లోను పేమెంట్ కుగాను రు. 90 కోట్లను కేటాయించడం జరిగింది. మొత్తం 350 కోట్ల రూపాయలు దీనికొరకు ఖర్చు చేయడం జరిగింది. 1989–90 కూడా దీన్ని కంటిన్యూ చేయాలని ప్రజలందరి కోరిక మేరకు సబ్సిడీ నిమిత్తం 49.92 కోట్లు కేటాయించడం జరిగింది. లోన్సు అండ్ వడ్డీ పేమెంట్ నిమిత్తం 42.22 కోట్ల రూపాయలు దీనికి కేటాయించడం, మొత్తం 92.14 కోట్లు రూపాయలు ఈ ప్రభుత్వం కేటాయించడం జరిగింది.

రూరల్ ఏరియాస్‌లో లక్ష 50 వేల ఇండ్లకు మంజూరు చేయడం అలాగే అర్బన్ ఏరియాస్‌లో అతి త్వరలో 2–3 సంవత్సరాలలో పూర్తి చేసే పరిస్థితిలో 5 లక్షల ఇండ్లకు ముఖ్యమంత్రిగారు మంజూరు చేయడం జరిగింది. రూరల్ ఏరియాస్‌లో 150 వేల గృహాల నిమిత్తం రు. 120 కోట్లు ఖర్చు అవుతుంది. అదే విధంగా, అర్బన్ ఏరియాస్‌లో 5 లక్షల గృహాల నిమిత్తం 5 కోట్ల మార్జిన్ మనీ ప్రొవయిడ్ చేశారు. మొత్తం ఖర్చు చూస్తే రు 600 కోట్లు దీనికి ఖర్చు అవుతుంది. గృహ నిర్మాణానికి గాను ల్యాండ్ అక్వయిర్ చేయాలి. ఎక్కడయినా ప్రభుత్వపు ల్యాండ్ వుండనిచోట అక్కడ ల్యాండ్ అక్వయిర్ చేయవలసి వుంటుంది. దీని నిమిత్తం 3 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ విధంగా మొత్తం 723 కోట్లను హౌసింగ్ నిమిత్తం ఫేజ్ బై ఫేజ్ ఖర్చు చేయడానికి తెలుగుదేశం ప్రభుత్వము తగు చర్యలు ఈ బడ్జెటులో తీసుకొన్నారు. హౌసింగ్ అండ్ హెల్తును దృష్టిలోకి తీసుకుంటే, దానికి అత్యధిక ప్రాధాన్యత ఎమౌంటును ఖర్చు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో పర్ కాపిటా ఖర్చు చూస్తే ఒక్కొక్క మనిషికి మెడికల్ కేర్ నిమిత్తం 46.96 రూపాయలు ఖర్చు చేయడం జరుగుతున్నది. కర్నాటకలో 43.01 రూపాయలను ఖర్చు పెట్టడం జరుగుచున్నది. మెడికల్ కేర్ నిమిత్తం కొన్ని రాష్ట్రాలతో పోల్చితే మన రాష్ట్రము మెరుగ్గా వున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. గ్రామాలలో వైద్యాన్ని ఎక్కువగా ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యముతో పి.హెచ్.సి. అత్యధిక సంఖ్యలో పెంచడానికి ఈ ప్రభుత్వము చర్యలు తీసుకోవడం జరిగింది. 1982–83 వరకు మొత్తం 33 సంవత్సరాలలోనూ కూడా పి.హెచ్.సి.లు ఆనాడు ఎన్ని నెలకొల్ప బడినాయంటే సుమారు 250 మాత్రమే నెలకొల్పబడ్డాయి. ఈ ఐదు

సంవత్సరాలలో పి.హెచ్.సిలు ఇదివరకు ఏర్పాటుచేసిన వాటిని చూస్తే 1984-85లో 55, 1985-86 లో 906, మంజూరు చేయడం జరిగింది. 1986-87 లో ఇదివరకే మంజూరు అయినటువంటి పి. హెచ్.సి. తాలూకు స్టెబిలైజ్ చేయడానికి తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. 1987-88 లో 1243 పి.హెచ్.సి.లు మంజూరు చేయడం జరిగింది. ఎంత ఎబ్‌నార్మల్ పర్సెంటేజి గ్రోత్ పెరిగిందో ఎవరయినా అంగీకరించక తప్పదు. ప్రతిపక్ష సభ్యులు విమర్శించాలని విమర్శిస్తున్నారు తప్ప, జరిగిన ఈ అభివృద్ధిని ఈ నిజాన్ని ఎవరయినా అంగీకరించక తప్పదని, అభిప్రాయపడుతున్నాను. ఈ విధంగా ఆరు సంవత్సరాల కాలంలో పి.హెచ్.సి. లను సబ్ సెంటర్స్‌తోసహా 3115 వరకు పెంచడం జరిగింది. పది మొబయిల్ మెడికల్ యూనిట్స్ మంజూరు చేయడం జరిగింది. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రము 3-4 ప్లేస్‌లో వుంది. పది సంవత్సరాల కాలంలో అందరికి ఆరోగ్యమైన విధానాన్ని ఈ స్కీము ద్వారా మంజూరు చేయడం జరుగుచున్నది. ఇంతవరకు చేసిన సేవను ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే, చాలా హెచ్చు స్థాయిలో మన రాష్ట్రం అభివృద్ధిని సాధించిందని చెప్పక తప్పదు.

ఆసుపత్రులు, డిస్పెన్సరీస్ 1987 వరకు తీసుకుంటే, భారత దేశం మొత్తం చూస్తే, ఉత్తర ప్రదేశ్ మొదటి స్థానము ఆకుపై చేసింది. మన రాష్ట్రము రెండవ స్థానంలో వుంది. ఆసుపత్రులు, డిస్పెన్సరీస్ విషయంలో రెండవ స్థానం అభివృద్ధిని సాధించడం జరిగింది. తమిళనాడుకు 3 స్థానం వచ్చింది. భారత దేశం మొత్తం మీద అభివృద్ధి చాలా ఎక్కువ స్థాయిలో మనం వున్నామని తెలియజేస్తున్నాను.

అన్నింటి కంటే ప్రధానమైనది, అందరూ చర్చించేటటువంటిది విద్యుచ్ఛక్తి గురించి. విద్యుచ్ఛక్తి కోత ఈనాడు వచ్చిందంటే, విద్యుచ్ఛక్తి కొరత క్రింద ప్రభుత్వము చర్యలు తీసుకొంది. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి క్రింద ప్రభుత్వము ఏ విధమైన చర్యలు తీసుకొందో, మనం ఒకసారి తెలుసుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. మనము విద్యుచ్ఛక్తి నిమిత్తం బడ్జెటును రు. 220 కోట్లు కేటాయించాము. అదే విధంగా లోన్సు ద్వారా 8.19 కోట్ల రూపాయలు మొత్తం 300.19 కోట్లు రూపాయలను ఈ సంవత్సరం కేటాయించడం జరిగింది. ఇదివరకు 1982-83 వరకు విద్యుచ్ఛక్తి ఉత్పాదన శక్తి ఎంత? ఇప్పటివరకు చేసిన ఉత్పాదన శక్తి ఎంత? దీన్ని గమనిస్తే అభివృద్ధి లేకుండా పోలేదు. అనుకున్నంత అభివృద్ధి లేకపోయినా, అభివృద్ధి మాత్రం పూర్తిగా లేకుండా పోలేదని మీ దృష్టికి తెస్తున్నాను. 1982-83 నాటికి ఉత్పాదన శక్తి 3600 మెగావాట్స్ వుండేది. 5 సంవత్సరాలలో కూడా నాగార్జున సాగర్, శ్రీశైలం హైడల్ పవర్ పెరుగుదలవల్ల 4053 మెగావాట్స్ ఉత్పాదన శక్తిలో అభివృద్ధిని సాధించడం జరిగింది. ఈనాడు ఉత్పాదన శక్తి 4053 మెగావాట్స్‌కు చేరుకుంది.

డిస్ట్రిబ్యూషన్‌లో అనేక అచీవ్‌మెంట్స్ చేయడం జరిగింది. కేవలం ఉత్పత్తి మాత్రమే చూడడం సరియైన పద్ధతి కాదు. ఇది నా అభిప్రాయం. ఎందుచేతనంటే ఇదివరకు ఎంత ఉత్పాదన వచ్చేదో అదొక యాస్పెక్ట్ రెండవది డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ పవర్ ఇదివరకు ఎంత వుండేది, డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ పవర్ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎంత వస్తున్నదనేది దృష్టిలోకి తీసుకోవలెను. ఇదివరకు మనకు వచ్చిన ఆస్తి ఎంత? ఈనాడు మనం పంచుకొనే ఆస్తి ఎంత? ఈనాడు మనం పంచుకొనే ఆస్తి ఎంత దీన్ని దృష్టిలోకి తీసుకోవలెను. ఇదివరకు కొన్ని యూనిట్స్‌కు మాత్రమే విద్యుచ్ఛక్తి వుండేది. కొన్ని గ్రామాలలో విద్యుచ్ఛక్తి వుండేది కాదు. కొన్ని ఇండ్లకు వెలుగు వుండేది కాదు. ఈనాడు గ్రామాలకు కూడా అదనంగా మనం పవర్ ఇవ్వడం జరిగింది. ఈనాడు ఇంతమందికి వెలుగు యివ్వడం జరుగుతున్నప్పటికి, 24 గంటలు వెలుగు యివ్వలేని పరిస్థితిలో వుండి, 6-7 గంటలు పవర్ కట్ విధించడం అనేది నేరం కాదు. వీటిని లెక్కలోకి తీసుకుంటే అసలు డిస్ట్రిబ్యూషన్‌ని ఆపాలా? మనకు పవర్ కట్ వుండకూడదనే పరిస్థితిలో వుంటే ఉత్పాదక శక్తి మనం అనుకొన్నంత స్థాయిలో పెరగదు. వాడేవాడికే పవర్ కట్ వుండకూడదు, దాన్ని పెంచాలనే పరిస్థితిలో వుంటే డిస్ట్రిబ్యూషన్ ఆపు చేయవలసిన పరిస్థితి వుంది, అప్పుడు స్టేట్ అభివృద్ధిని ఆపు చేయడం జరుగుచున్నదన్నమాట. ప్రగతి కోరే ఏ రాష్ట్రము, కూడా దీన్ని అంగీకరించదు. మనకు డిస్ట్రిబ్యూషన్ కావలెను, ప్రగతి కావలెను. అందువల్లనే, డిస్ట్రిబ్యూషన్‌కు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది.

ఇంతవరకు డిస్ట్రిబ్యూషన్‌లో సాధించిన ప్రగతి చూస్తే, ఈ ఆరు సంవత్సరాలలో 6 లక్షల పంప్‌సెట్స్‌కు విద్యుచ్ఛక్తి ఇవ్వడం జరిగింది. క్రిందటి సంవత్సరంలో లక్ష పంప్‌సెట్స్‌కు విద్యుచ్ఛక్తి ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా గ్రామాలకు ఎలక్ట్రిఫికేషన్ నిమిత్తం 690 గ్రామాలకు ఎలక్ట్రిఫికేషన్ చేయడం జరిగింది. మార్చి 1983 కి 33 కిలో వాట్ల సబ్ స్టేషనులు 416 ఉండెవి. జనవరి 1989 కల్లా 848 సబ్ స్టేషన్స్‌ని ఏడ్ చేయడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం. అదే విధంగా 1983 మార్చికల్లా 132, 185 కి లో వాట్ల సబ్ స్టేషన్లు 72 మాత్రమే ఉన్నాయి. జనవరి 1989 కి వాటికి 130 సబ్ స్టేషన్స్‌ని ఏడ్ చేయడం జరిగింది. ఈ విధంగా ఎడిషన్స్‌ని మనం దృష్టిలోనికి తీసుకుంటే 10.86 పర్సెంటు ఇన్‌క్రీజు చేయడం జరిగింది. 1989-90 కి కూడా కొన్ని టార్గెట్స్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. డిస్ట్రిబ్యూషన్ విషయంలో ఎస్.సి.లకు ఎస్.టి. లకు పంపు సెట్స్‌కి 79 వేలకు విద్యుత్ ఇవ్వడానికి ప్రయత్నం జరిగింది. 2,200 హౌసింగు కాలనీలకు కరెంటు ఇవ్వడానికి ఈ బడ్జెట్‌లో ఏర్పాటు జరిగింది. మొత్తం వెయ్యి ఎస్.సి. కాలనీలకు ఇతర 1200 కాలనీలకు కరెంటు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఇక ఎస్.టి. గ్రామాలలో కరెంటు లేని చోట 250 గ్రామాలకు ఎలక్ట్రిఫికేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయం ఈ బడ్జెట్‌లో తీసుకోవడం జరిగింది. ఇట్లా డిమాండు, ప్రోడక్షను, డిస్ట్రిబ్యూషన్‌కి బ్యాలెన్సు చేస్తూ చేయడం

జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో 1982–83 వరకు 35 సంవత్సరాలలో మొత్తం 700 గ్రామాలకు ఎలక్ట్రిఫికేషన్ చేయడం జరిగితే 1987–88 లో ఇంకా ఎక్కువ ఎలక్ట్రిఫికేషనుకు ఏర్పాటు చేయడం జరిగింది. 1987–89కి మొత్తం 27,379 గ్రామాలకు 25,766 గ్రామాలకు రాష్ట్రములో ఎలక్ట్రిఫికేషన్ ఇవ్వడం జరిగింది. అంటే 94.1 శాతము గ్రామాలకు పూర్తిగా ఎలక్ట్రిఫికేషన్ చేసి కరెంటు అందించడము జరిగింది. ఈ తెలుగుదేశం ప్రభుత్వంలో ఇక హేమ్లెట్సు కూడా మనం దృష్టిలోనికి తీసుకోవాలి. ఇంతవరకు 13,633 హేమ్లెట్సుకి మనం తీసుకోవడం జరిగింది. రాష్ట్ర బడ్జెట్‌ని విమర్శించటానికి చాల ఎక్కువ టైము తీసుకుంటున్నారు. మరి రాష్ట్ర ప్రగతి ఏమి చేశాము అని చెప్పడానికి నాకు అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఏమి చేసినది కూడా తెలుసుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. 33,891 హరిజన వాడలకు 28,689 హరిజనవాడలకు ఎలక్ట్రిఫికేషన్ చేయడం జరిగింది. అంటే 84.6 శాతము వారికి ఇవ్వడం జరిగింది. మొత్తం 35 సంవత్సరాలలో 25 లక్షల మందికి ఎలక్ట్రిఫికేషన్ ఇస్తే ఈ ఐదుసంవత్సరాలలో 55 లక్షలకు ఎలక్ట్రిఫికేషన్ ఇవ్వడం జరిగింది. తరువాత ఈ లోటు బడ్జెట్‌ను మనం ఏ విధంగా పూరించాలి అనేది దృష్టిలోనికి తీసుకుంటే ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం తాలూకు వైఖరిలో ఒక్క సెంట్రల్ ప్రాజెక్టు కూడా ఆరు సంవత్సరాలలో మంజూరు కాలేదు. ఖాజీపేటలో రావలసిన కోచ్ ఫ్యాక్టరీని కపూర్తలాకి పంపించారు. అది ఆంధ్రప్రదేశ్‌కి రాకుండాపోయింది. దీనివల్ల పదివేలమందికి మనదగ్గరకు రావలసిన ఎంప్లాయిమెంటు ఆపర్చునిటీ పోయింది. డిఫెన్సు ప్రావెలెంటు ఫ్యాక్టరీకి 7,500 ఎకరాలు ఇక్కడ ప్రొవైడు చేయడం జరిగింది. దానిని సెంట్రల్ కమిషన్ వారు అందించడం జరిగింది. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం వారు అనుమతి ఇవ్వలేదు.

( ఇంటరప్షన్సు )

శ్రీ పి. రామచంద్రా రెడ్డి ( సంగారెడ్డి ):— ఈ హౌసులో ఫైనాన్సు మినిస్టరు బడ్జెట్ ప్రసంగం చేశారు. వారు దాంట్లో చెప్పారు. ఇప్పుడు ఇక్కడ మాట్లాడిన వాటికి మరల వారు జవాబులో చెబుతారు. ఇప్పుడు అన్నీ ఈయనే చెబుతున్నారు. ఇక ఆయనకు చెప్పడానికి ఏమీ మిగలవు. ఇది పద్ధతి కాదు. జవాబు మంత్రిగారు చెబుతారు. రాష్ట్ర సమస్యలు అన్నీ ఆయన చెబుతారు.

శ్రీ డి. వీరభద్రరావు:— నేను కేవలము బడ్జెట్‌కి సంబంధించిన మాటలే మాట్లాడుతున్నాను. ఇందులో రాజకీయాలు మాట్లాడడంలేదు. విమర్శించడానికి వారందరు కూడ సమయం తీసుకుంటారు. జరిగిన ప్రగతిని గురించి నేను చెబుతున్నాను. ఈ రకంగా అడ్డుచేయడం మంచిది కాదు. ఇంతవరకు కేంద్రం మనకు ఇవ్వవలసిన వాటిలో సరిగా ఇవ్వలేదు. కన్‌సైన్‌మెంటు టాక్సులో రాష్ట్రప్రభుత్వానికి వచ్చే వాటా రాష్ట్రప్రభుత్వానికి ఇవ్వాలని కోరుతున్నాను. అంతేకాకుండా కార్పొరేట్ టాక్సు కూడా రాష్ట్రానికి రావలసినదానికి ఇవ్వాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం నుంచి

రాష్ట్రాలకు రావలసిన వాటాలను రాష్ట్రాలకు అందజేయవలసిందిగా కోరుతూ మన కాంగ్రెస్ సభ్యులు విమర్శించడానికి ఆస్కృత ఏడుతున్నారు కనుక ముగిస్తూ రాష్ట్ర ప్రగతిని వారు తప్పనిసరిగా మెచ్చుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, విచారకరం ఏమిటంటే సాధారణంగా బడ్జెట్ లో లేని విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం లేకపోతే బడ్జెట్ లో ఏమైనా పొరబాట్లు ఉంటే సవరించమని చెప్పడం చేయాలి, మంత్రిగారు బడ్జెట్ ప్రసంగం చేశారు. డిస్కషన్ అయిన తరువాత వారు జవాబు చెబుతారు. కాని వారు చెప్పవలసినవన్నీ ఇప్పుడు వీరు చెబుతున్నారు. ఇది పద్ధతి కాదు. ఇట్లా మాట్లాడడం తప్పు అని మనవిచేస్తున్నాను. వారు మాట్లాడినదానిని తొలగించమని నేను కోరడంలేదు గాని ఇది సరి అయిన పద్ధతి కాదు అని నా అభిప్రాయాన్ని తెలియజేస్తున్నాను. ఏది ఏమైనా ఇప్పుడు మిగిలిన టైము 10 నిమిషాలే. అంతా పాత మంత్రులు కొత్త మంత్రులే మాట్లాడితే మేము ఎప్పుడు మాట్లాడాలి. ఏమి మాట్లాడాలి? మాకు కూడా ఏమైనా అవకాశం
1–20 మ. ఉండాలి కదా. దయచేసి నన్ను మాట్లాడనివ్వండి. అసలు టైము లేదు. పది నిమిషాలే ఉంది. వీలైనంతవరకు చెబుతాను. ఇపుడు ప్రవేశపెట్టబడిన బడ్జెటు 240 కోట్ల రూపాయల డెఫిసిట్ తో ప్రవేశపెట్టబడింది. ఈ లోటును ఏ విధంగా పూడ్చుకుంటారనేది ఆర్థిక శాఖా మంత్రిగారు బడ్జెటు ప్రసంగంలో చెప్పలేదు. అంటే వచ్చే ఆర్థిక సంవత్సరంలో నూతనంగా పన్నులు ఏమీ వేయమని చెప్పడానికి వారు సిద్ధంగా ఉన్నారా? గతములో చూస్తే యీ ప్రభుత్వ విధానం ఏమిటంటే బడ్జెటులో యీ ప్రాజెక్టులకు, విద్యకు, రోడ్ల అభివృద్ధికి, ఆరోగ్యానికి యీ విధంగా రకరకాల అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బు కేటాయించారో ఆ కేటాయించిన డబ్బు ఆ కార్యక్రమాలకు ఖర్చుపెట్టక ఆ మిగిల్చిన డబ్బును వారి బడ్జెటు లోటును పూడ్చుకుంటున్నారు. అది సక్రమమైన విధానం కాదు. అది యీ సభను మభ్య పెట్టే విధానం అవుతుందని హెచ్చరిస్తున్నాను. ఈ బడ్జెటులో కోటాను కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయింపులు పెంచామని చెప్పడం జరిగింది. కాని అందులో నిజం లేదు. ఎందుకంటే యిపుడు ఇన్ఫ్లేషన్ చాలా పెరిగింది. అందువల్ల డబ్బు కేటాయింపు పెంచినా అభివృద్ధి ఏమి జరగదు. ఏదో ఫిగర్స్ చూపించి అభివృద్ధి జరిగిందని వారు అంటే అది భ్రమ అవుతుందని మాజీ మంత్రి దాడీ వీరభద్రరావు గారికి చెబుతున్నాను. ఈ రోజు అభివృద్ధి పనులు ఏమి చేసాము. ఎన్నో ప్రాజెక్టులు డబ్బులేక ఆగిపోయాయి. రోడ్లు వేయడానికి, కళాశాలలు కట్టడానికి, ఉపాధ్యాయులకు జీతాలు యివ్వడానికి కూడా డబ్బులేదు. ఈ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఏమి సక్రమంగా నడుస్తున్నట్లు లేదు. ఇపుడు యీ రెండు రూపాయలకు కిలో బియ్యం మంచి కార్యక్రమమే. కాని అదే సర్వ రోగ నివారణిగా యీ ప్రభుత్వం అనుకోకూడదు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు సరిగా డబ్బు ఖర్చు పెట్టి ఏ విధంగా ఏ పనులు చేసినదీ ప్రజలకు చెప్పకపోతే ప్రజలు ఓట్లు వేయరు. ఇదివరకు కాంగ్రెసువారు చేసిన విధంగానే యీ ప్రభుత్వం చేయకూడదు.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు):— ఇదివరకు నర్సిరెడ్డిగారు కూడా మా మహబూబ్‌నగర్ కాంగ్రెసు పార్టీకి ప్రెసిడెంటుగా ఉన్నవారే. అందువల్ల కాంగ్రెసును వారు విమర్శించనక్కరలేదు. తిట్టనక్కరలేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:— నేను కాంగ్రెసును విమర్శించడంలేదు. ఏమీ తిట్టడంలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— మమ్ముల్ని తిట్టినా వెల్‌కం చేస్తాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:— అలా వెల్‌కం చేస్తూ సర్దుకోవడం హర్షించదగిన విషయమే. ఇపుడు 2 రూపాయలకు కిలో బియ్యము పథకం అమలు మాత్రమే అభివృద్ధి కార్యక్రమమనిపించుకోదు. ఇంకా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఉంది. దానిని తొలగించాలి అంటే యీ బడ్జెటులో దాని విషయం ప్రస్తావించి యీ సమస్యను ఏ విధంగా ప్రభుత్వం పరిష్కరిస్తుందనేది ఏమీ చెప్పలేదు. ఈ నిరుద్యోగ సమస్య మన రాష్ట్రాన్ని పీడిస్తున్న సమస్య. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి యిటువంటి సమస్యలతో మనం ప్రజల ముందుకు వెళ్ళలేము. మన ముఖ్యమంత్రిగారు ఉద్యోగస్థుల పదవీ విరమణ వయస్సును 58 నుంచి 55 కు తగ్గించి ఆ ప్రకారంగా రిటైరయిన వారి పోస్టులలో యువకులను వేసుకుంటామన్నారు. ఆ విధంగా ప్రజలకుచెప్పి మాటలను అమలుచేయవలసిన బాధ్యత ముఖ్యమంత్రిగారికి, యీ ప్రభుత్వానికి లేదా? అందువల్ల యీ బడ్జెటులో ప్రయారిటీస్‌ను ఫిక్స్ చేయాలి. ఏ పని ముందు చేయాలి అనేది చూడాలి. ప్రయారిటీని దృష్టిలో పెట్టుకొని ఈ డబ్బు బడ్జెటులో ఎలోకేషన్ చేసినట్లు లేదు. వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రప్రాంతంలోని కొన్ని వెనుకబడిన ప్రాంతాలు ఉన్నవి కాబట్టి వాటిని అభివృద్ధి చేయాలి. వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చేస్తామని ఎన్నోసారులు ఈ ప్రభుత్వంలోనివారు, యిదివరకు ప్రభుత్వంలోని వారు చెప్పినా ఏమీ యాక్షను తీసుకోలేదు. మేము ఈ వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసామని ఈ కార్యక్రమాలు తీసుకున్నామని ఇదివరకు బడ్జెటు స్పీచ్‌లో మహేంద్రనాథ్ గారు చెప్పలేదు. ఇపుడు ఆర్థికమంత్రి రాజయ్యగారూ ఏమీ చెప్పలేదు. ఇదివరకు ఏమిచెప్పారో అదేవిధంగా యిప్పటి బడ్జెటులోనూ చెప్పడం జరిగింది. ఈ ఎసెంబ్లీలో ఈ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి విషయంలో చర్చలు జరిగినపుడు అనేక సలహాలు యిక్కడ సభ్యులు యివ్వడం జరిగింది. వాటిని పరిగణనలోనికి తీసుకొని వచ్చే సంవత్సరం బడ్జెటును రూపొందించాలనేది ఈ ప్రభుత్వానికి లేదు. పాత బడ్జెటు కాపీలను బట్టి ఈ సంవత్సరం బడ్జెటును కూడా తయారుచేశారు. ఈ సంవత్సరం ఎంత డబ్బు రెవెన్యూ క్రింద వసూలు అవుతుంది? ఎంత డబ్బు ఖర్చు అవుతుందనేది టెక్నికల్‌గా బడ్జెటు రూపంలో చూపించాలి కాబట్టి లేకపోతే ప్రభుత్వమునకు ఈ డబ్బు ఖర్చు పెట్టడానికి వీలులేదు కాబట్టి ఈ బడ్జెటులు పాస్ చేస్తున్నారు. కాని ఈ బడ్జెటు కేటాయింపులు సరిగా ఖర్చు పెట్టడానికి ప్రయత్నం చేయడం లేదని మనవి చేస్తున్నాను. దీనికి ఉదాహరణగా ఈరోజు కొన్ని ఫిగర్స్ నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

డెవలప్‌మెంటల్ ఎక్స్‌పెండిచర్, అంటే అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు
1-30 మ. పెట్టే డబ్బు 1984-85 లో మొత్తం డబ్బులో 73.56 శాతం వుంటే, ఆ తరువాత సంవత్సరంలో దాని శాతం 73.30 శాతం వుండింది. కాని ఈ సంవత్సరం మొత్తం డబ్బులో అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన డబ్బు 72 శాతానికి తగ్గించారు — అంటే అభివృద్ధిని క్రిందికి దించుతున్నారన్నమాట. రాబడిలో క్రమేణా అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుపెట్టే డబ్బును ఎక్కువ చేయాలి, కాని దాని శాతాన్ని 73 నుంచి 72 కు తగ్గిస్తున్నారంటే మన రాష్ట్రం ఎక్కడికి పోతోందో ఒకసారి ప్రభుత్వం ఆలోచించాలని మనవిచేస్తున్నాను. అదేవిధంగా నాన్-డెవలప్‌మెంటల్ ఎక్స్‌పెండిచర్ అంటే అభివృద్ధి కార్యక్రమాలు కాని కార్యక్రమాలకోసం ఖర్చుపెట్టిన డబ్బు శాతం 1984-85 లో మొత్తం ఆదాయంలో 26.44, అలాగే 1985-86 లో 26 శాతం వుండగా ఈ సంవత్సరం 27 శాతానికి పెరిగింది. అంటే నాన్-డెవలప్‌మెంటల్ కార్యక్రమాలకు ఖర్చు పెట్టే డబ్బు శాతానికి పెంచి, డెవలప్‌మెంటల్ కార్యక్రమాలకు ఖర్చుపెట్టే డబ్బు శాతాన్ని తగ్గించారంటే ఏ ప్రాతిపదికపై ఈ బడ్జెట్‌ను తయారుచేశారు? ఇది సరైన బడ్జెటా, ఇది సరైన పద్ధతా అని ఈ ప్రభుత్వాన్ని నిలదీసి అడుగుతున్నాను. ఈ ప్రశ్నకు ప్రత్యేకంగా జవాబు చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా క్రమేణా ఈ రాష్ట్రాన్ని అప్పుల భారంలో ముంచివేస్తున్నారు, పరిస్థితి ఇలాగే కొనసాగితే ఒకరోజు ఈ రాష్ట్రాన్ని తాకట్టుపెట్టే ప్రమాదకర పరిస్థితి వస్తుందేమోనని భయంగా ఉంది. బడ్జెట్‌ను పరిశీలిస్తే 1984-85 లో 153.84 కోట్ల రూపాయలమేరకు మనం అప్పులను సేకరిస్తే ఇప్పుడు రూ. 455 కోట్ల మేరకు అప్పులను సేకరించబోతున్నాం — అంటే అప్పుల భారం దాదాపు మూడింతలు పెరుగుతోంది. దానిపై వడ్డీలు కూడా చెల్లించాలి, అంటే మనపై ఎంత భారం పడుతుందో, దీనివల్ల అభివృద్ధి కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడానికి ఏ విధంగా వీలవుతుందో ప్రభుత్వం ఆలోచిస్తోందా అని అడుగుతున్నాను. ఇక పోతే విద్యుచ్ఛక్తి విషయం తీసుకొంటే విద్యుచ్ఛక్తికి కేటాయించిన డబ్బు చాలా తక్కువ — రూ. 235 కోట్లు మాత్రమే. అందులో దాదాపు రూ. 200 కోట్లు ఎలక్ట్రిసిటీ బోర్డువారే ఇస్తున్నారు, ఈ మొత్తం డబ్బు ప్రభుత్వానిది కాదు. ఈనాడు విద్యుచ్ఛక్తి కొరతవల్ల ఎంతమంది రైతులు ఇబ్బంది పడుతున్నారో, ఎన్ని పంపుసెట్లు కాలిపోతున్నాయో, పంటలు సరిగా ఎండిపోతున్నాయో ప్రభుత్వం ఆలోచించిందా అని అడుగుతున్నాను. విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని పెంచేందుకు ప్రభుత్వం ఆలోచించాలని మనవి చేస్తున్నాను. అదేవిధంగా ట్రాన్స్‌పోర్ట్ విషయం ఆలోచిస్తే కేవలం 65 కోట్ల రూపాయలు మాత్రం కేటాయించడం జరిగింది. ఈ 65 కోట్లలో ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. వాళ్ళ డబ్బు రూ. 31 కోట్ల 39 లక్షలు. అంటే ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌వాళ్లు దాదాపు సగం డబ్బు పెట్టుకొంటున్నారు, మన ప్రభుత్వం గొప్పగా చేసింది ఏమీలేదు. తమకు తెలుసు, ఈ సంవత్సరం వందల సంఖ్యలో బస్సులు కాలిపోయాయి. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌ను కేటాయించవలసివుండింది. కాని బడ్జెట్‌ను తయారుచేసేటప్పుడు ప్రభుత్వం ఈ విషయాన్ని మరచిపోయిందా? లేక వారికి ఇష్టం లేక

ఈ విధంగా చేశారా అని అనుమానంగా వుందని మనవి చేస్తున్నాను. చెబుతూపోతే ఇలాంటి విషయాలు ఎన్నో ఉన్నాయి. కాని సమయం తక్కువగా వున్నందున కొన్నింటినే చెపుతాను. మన రాష్ట్రంలో ఈనాడు బడ్జెట్‌ను ప్రవేశపెట్టే సందర్భంలో కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులు ఏర్పడ్డాయని మీ అందరికీ తెలుసు. ఈ బడ్జెట్‌ను మంచి సమయంలో ప్రవేశపెట్టారో లేక చెడు సమయంలో ప్రవేశపెట్టారో తెలియదు. వారు పంచాంగం చూశారో లేదో, మంచి శాస్త్రజ్ఞులను సంప్రదించారో లేదో నాకు మాత్రం అనుమానంగా ఉంది.

శ్రీ యం. రాజయ్య:— మంచి ముహూర్తానే పెట్టాం.

శ్రీ సి. నర్సిరెడ్డి:— అందువల్లే మీరు మంత్రి అయ్యారు, లేకపోతే మీరు ఎక్కడ అయ్యేవారు. అది నాకు తెలుసు, బడ్జెట్‌ను ఏ ముహూర్తాన తయారు చేశారో కాని బడ్జెట్ లీక్ అయింది. అందువల్ల 31 మంది మంత్రులను తొలగించడం జరిగింది. ప్రజాస్వామ్యంలో ఎన్నడూ కనీ వినీ ఎరుగని విధంగా మంత్రులను తొలగించడం జరిగింది. ఈనాడు కేజువల్ లేబర్‌ను తొలగించినా వారు లేబర్ కమిషనర్‌కు అప్లికేషన్ పెట్టుకొనే అధికారం, అవకాశం అయినా వుంటుంది కాని మాజీ మంత్రులు మాత్రం తమ బాధను ఎవరితోనూ చెప్పుకోలేకుండా వున్నారు. హౌజ్‌లో ఏమైనా మాట్లాడుకొంటే తెలుగుదేశంనుంచి ఎక్కడ తీసివేస్తారోనని భయపడి ఎక్కడో ఒక చేంబర్‌లో కూర్చుని మంతనాలు జరుపుతున్నారని పత్రికలలో రోజూ చూస్తున్నాం ఇలా ఒక నిరంకుశ ధోరణి కనబడుతోంది. ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య సంస్థలకు ఎన్నికైనవారందరికీ సమానమైన భాగస్వామ్యం వుంటుందన్న విషయాన్ని ముఖ్యమంత్రిగారు, తెలుగుదేశం పార్టీవారు, అందరూ సిద్ధాంతరీత్యా గ్రహించవలసి ఉంది. మేము మిత్రపక్షాలమే, వారికి మా సపోర్టు తప్పక వుంటుంది, కాని వారు తప్పుచేసే వారు చేసిన తప్పులగురించి చెప్పకుండా వుండాలంటే మాత్రం సాధ్యంకాదని మనవిచేస్తున్నాను. మంత్రులను తొలగించిన ఈ పద్ధతి నిరంకుశమైన పద్ధతి, ఇది ప్రజాస్వామ్యంలో ఉండవలసిన పద్ధతి కాదు, ఇలాంటి పద్ధతులను విడనాడి ప్రజలకుగాని ప్రజా ప్రతినిధులకుగానీ అనుకూలంగా వుండే నిర్ణయాలు తీసుకొని మెలగవలసిన అవసరం ప్రజాస్వామ్యంలో వుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కుడిపూడి ప్రభాకర రావు:— నర్సిరెడ్డిగారి సలహా రాష్ట్ర బడ్జెట్‌కు ఏవిధంగా ఉపయోగపడుతుంది?

శ్రీ సి. నర్సిరెడ్డి :— కాంగ్రెస్‌వాళ్ళు ఇబ్బంది పెట్టాలని యిలా అంటారు కాబట్టి వారికి సమాధానం చెప్పదలచుకోలేదు. ఏది ఏమైనప్పటికీ యిది అన్యాయం, క్యాజువల్ లేబర్ మాదిరిగా మంత్రులను తొలగించడం మంచి పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. మొదట్లో ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కార్పొరేషన్లు ఎక్కువగా ఉన్నాయి, వాటిని రద్దుచేసి అవసరమైన వాటినే ఉంచుతామన్నారు. కాని ఈనాడు తొలగింపబడిన మంత్రులందరికి కార్పొరేషన్ల చైర్మన్‌ల పదవులు యిస్తామని ఎరచూపి వారిని

తమ వెంట తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు. కాని ప్రజలు కళ్ళు మూసుకొని లేరు, ప్రజలు ఇదంతా గ్రహిస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రంలో యిదివరకు 6 కోట్ల జనాభా వుంటే యిప్పుడు ఏడు కోట్లకు పెరిగింది–అంటే 14 కోట్ల కళ్ళు వున్నాయి, అవన్నీ మనవైపే చూస్తున్నాయి అన్న విషయం మరచిపోవడం సమంజసం కాదు. ఈనాడు ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్యయుతమైన ధోరణులే వుండాలి కాని మరొకరకంగా ఆలోచిస్తే యిది ఎక్కువకాలం సాగదని మనవి
1–40 మ. చేస్తున్నాను. ఈ రోజు మనం అనుభవంలో చూస్తున్నాము. ఇందిరాగాంధీ గారు పోయారు. ఈ రోజు రాజీవ్ గాంధి పోవడానికి సిద్ధం అయ్యారు. రేపోమాపో పోతారు. ఇందిరాగాంధి నిరంకుశ తత్వాన్ని ఎప్పుడు అవలంభించింది? ఇష్టంవచ్చిన వారిని వేసింది. పెట్టమంటే పెట్టింది, అందుకని ఎమర్జెన్సీ తరువాత కాంగ్రెస్ ఒక్కసారి కుప్పగాకూలిపోయింది. ఇది అందరికీ తెలుసు. ఈరోజు అదేపద్ధతిలో మన రామారావుగారు ప్రవర్తిస్తున్నారని అనుమానం కలుగుతుంది. మీరు బాగుపడాలి, సక్రమంగా వ్యవహరించాలి, మంచిపద్ధతిని అవలంబించాలని కోరుతున్నాను. కాబట్టి, ఆ ఉద్దేశ్యంతో చెప్పుతున్నాను. వేరే ఉద్దేశ్యం కానే కాదు. గవర్నరు ప్రసంగం చర్చకు వచ్చినప్పుడు యీ హౌసులో సభ్యులంతా ప్రసంగించారు. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. చాలా చక్కగా ఉంది. కాని దురదృష్టం ఏమిటంటే, ముఖ్యమంత్రిగారు యీ సభ్యులు ప్రశ్నించిన వాటికి జవాబు చెప్పకుండా యీ సమావేశాన్ని ఒక బహిరంగసభగా ఉపయోగించుకుని పబ్లిసిటి పర్పస్ కోసం ఉపయోగించడం మంచిది కాదు, పద్ధతి కాదు. మెంబర్సు అంతా జవాబు రాలేదని అసంతృప్తితో ఉన్నారు. అవి నోట్ చేసుకుని మేము లేవదీసిన సమస్యలకు జవాబు చెప్పాలి. నాకు బాగా తెలుసు– ముఖ్యమంత్రిగారు చాలా గొప్ప ఉపన్యాసకులు, చాలా బాగా మాట్లాడతారు, ఉత్సాహం ఉన్నది, అన్నీ ఉన్నాయి. అందుకే ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు ప్రజలు కాని, ఏది ఎక్కడా మాట్లాడాలి, ఏది ఎక్కడ చెప్పాలి, ఏది ఎక్కడ అవసరం అనే విషయాన్ని గమనించి చెపితే మాకు తృప్తి కలుగుతుందనే విషయాన్ని మీ ద్వారా మనవిచేస్తున్నాను. డబ్బు కేటాయింపులో తెలంగాణా ప్రాంతానికి వస్తే చాలా అన్యాయం జరుగుతూ వుంది. అసలు యీ ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలకు మొత్తం డబ్బు ఎంత కేటాయించింది? ఎంత ఖర్చు చేసింది? ఎంత అభివృద్ధి జరిగింది, ఒక వైట్ పేపరు యివ్వాలని ఎన్నోసార్లు అడిగినా, ప్రాధేయపడినా, మాకు కాకపోయినా యీ ప్రాంతంలో ఉన్న ప్రజానీకానికి అర్థం కావడానికి ఎంత డబ్బు యీ ప్రాంతానికి ఈ బడ్జెట్‌లో ఎలాట్ చేశారో, ఎంత ఖర్చు అయిందో తెలుస్తుంది. ఫిజికల్ టార్గెట్స్ ఎంత ! ఎక్కడెక్కడ అభివృద్ధి జరిగింది అనే విషయాలను కనీసం ఒక వైట్ పేపరు ద్వారా తెలుస్తుంది. మీరు యిక్కడ చెప్పాలంటే చాలా యిబ్బంది పడతారు, కష్టంగా ఉంటుంది, ఈ వైట్ పేపరు ద్వారా ఆ విషయాన్ని తెలియచేస్తే సంతృప్తి చెందుతామని, మా ప్రజానీకం సంతృప్తిపరచే ప్రయత్నం చేస్తామని తెలియ చేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో వ్యవసాయ నీటి పారుదల రంగంలో

చాలా అన్యాయం జరిగింది. గత సమావేశం జరిగినప్పుడు తెలంగాణా విషయంచర్చకు వచ్చినప్పుడు జూరాల ప్రాజెక్టు గురించి, ఆర్. డి. ఎస్. గురించి చినచిన్న ప్రాజెక్టుల గురించి చర్చించాము. ఆ సమయంలో ముఖ్యమంత్రిగారు జూరాల ప్రాజెక్టును 1990-91 లో నీరు అందచేస్తామని చెప్పారు. దానికి కావలసిన డబ్బు కూడా ఇస్తామని చెప్పారు. అయితే, గత సంవత్సరం బడ్జెట్ లో 34 కోట్ల రూపాయలు కేటాయించారు. అందులో సగం మాత్రమే ఖర్చు చేశారు. ప్రభుత్వం మిగిల్చుకుంటుందా ? అలా ఖర్చు కాలేదు, ఎందుకు కాలేదని అడగడానికి సిద్ధంగా ఉన్నారా ? అధికారులను ప్రభుత్వం అడగడానికి సిద్ధంగా ఉందా లేక ప్రభుత్వం కావాలని చేస్తుందా మాకు అనుమానంగా ఉన్నది. ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపులను చూస్తే అక్కడ ఉండే ఇంజనీర్లు ఈ కార్యక్రమానికి దాదాపు రూ. 50 కోట్లు కావాలని అడిగితే కేవలం రూ. 25 కోట్లు మాత్రం ఇచ్చారు. ఏ విధంగా ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుంది ? మీరు వెనుకబడిన ప్రాంతాన్ని మరచిపోతున్నారా, కావాలని వెనక్కి నెట్టుతున్నారా ? ప్రజానీకానికి అడిగే శక్తి లేదు, ఉద్యమం చేసే శక్తి లేదు. రాజశేఖరరెడ్డిలాగా దండయాత్ర చేయలేరు. యీ విధంగా వెనక్కు తోసేస్తామనే అభిప్రాయం ప్రభుత్వానికి ఉందా ? . . . .

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— గౌరవ సభ్యులు లేనప్పుడు వారి గురించి విమర్శ చేయడం మంచిదికాదు. సమాధానం చెప్పుకోలేరు. దండయాత్ర చేశారని అన్నారు. ఏమి దండయాత్ర చేశారు ? ... అది ఎక్స్పంజ్ చేయాలి ?

( యింటరప్షన్ )

You cannot cast aspersions on a Member who is not present here. It is a matter of due courtesy.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ప్రభాకరరావుగారికి రాజశేఖరరెడ్డిగారు దండయాత్ర చేస్తారు అంటే బాధ కలిగింది. దాన్ని విత్ డ్రా చేసుకోవడంలో అభ్యంతరం ఏమీ లేదు. కాని ఇది గుర్తుకు రావాలి కదా, తెలవాలి కదా ? ప్రభుత్వానికి మేము మంచి మాటలతో చెప్పితే, సజెషన్స్ చెప్పితే, మర్యాదతో చెప్పితే మనసుకు పట్టడం లేదు. అది ఏ విధంగా తెలుస్తుంది ? క్వోట్ చేయాలనే ఉద్దేశ్యంతో చెప్పానే గాని అభాసు పాలు చేయాలని గాని, క్రిటిసైజ్ చేయాలని గాని కాదు. మనసుకు బాధ కలిగితే ఎక్స్పంజ్ చేయండి ? నాకు అభ్యంతరం లేదు. అయితే ఇంత ప్రాధేయపడినప్పటికీ, ఇంత కోరినప్పటికీ యీ ప్రాంతం అభివృద్ధికోసం మీరు ప్రయత్నం చేయకపోతే, మేము ఏమి చేయాలో ఆలోచించక తప్పదని మీ ద్వారా నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. భీమా ప్రాజెక్టు కూడా చర్చకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు ఇక్కడ వాగ్దానం చేశారు. అయ్యా, భీమా ప్రాజెక్టులో అంతర్భాగమైన సంగం బండ రిజర్వాయరు ఈ సంవత్సరం చేపడతామన్నారు. తెలంగాణాలో ఎన్నెన్నో

—కార్యక్రమాలు ప్రారంభం చేశారు, పునాదులు వేశారు. ఏమోమో చేశారు దీని గురించి ఉత్తరం రాశాను, ప్రత్యేకంగా వెళ్ళి కోరాను, కాని వారికి దయరాలేదు. నా పైన దయ లేకపోతే లేదు, యీ ప్రాంతంపై దయ లేకపోతే కనీసం వారు చేసిన వాగ్దానాన్ని నిలుపుకోనడానికి ప్రయత్నం చేస్తున్నారా అని తమ ద్వారా కోరుతున్నాను. ఆ రోజు వారు సంగంబండ ప్రాజెక్టు ఇదే సంవత్సరం మంజూరు చేస్తామని చెప్పితే, నేను ఇక్కడనుంచి థాంక్స్ చెప్పితే హేళన చేయడం జరిగింది. ఇంత చిన్న దానికి లొంగిపోయారని అన్నారు. ప్రజలకు లాభం గలుగుతుంటే, నా పర్సనాలిటి, నా యొక్క మర్యాదను కాదని థాంక్స్ చెప్పానన్నాను. దానిని దృష్టిలో అయినా ఉంచుకుని ఏమి చేయలేదు. పలుసార్లు అడిగాను, ఉత్తరం రాశాను, ఇప్పుడు అయినా పరిగణనలోకి తీసుకుని చేయాలని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి విషయం—మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యుచ్ఛక్తి సరఫరా చాలా తక్కువగా ఉన్నది. 220 సబ్ స్టేషన్స్ ఉన్నాయో, అవి కూడా నామ మాత్రంగానే ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో చిన్నచిన్న కుంటలు ఉన్నాయి, అనేక బావులు ఉన్నాయి. నీరు తోడుకొనుటకు, వ్యవసాయానికి ఉపయోగించుకుని పంటలు పండించుకునే అవసరం ఎంతైనా ఉంది. పెద్ద పెద్ద ప్రాజెక్టులు లేవు. నిర్మించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయడం లేదు, అటువంటప్పుడు, కనీసం అంతరాయం లేకుండా కరెంటును సరఫరా చెయాలని కోరుతున్నాను. ఇక్కడ మోటర్లు కాలిపోకుండా రైతాంగానికి సహాయపడడానికి ప్రభుత్వం ముందుకు రావాలని పదేపదే కోరుతున్నాను. విద్యారంగం — అధ్యక్షా, 870 జీ. వో. యిష్యూ చేసి కొంత మంది ఉపాధ్యాయులను ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఉన్న ఊరిలో ఉంటే చదువు సరిగా చెప్పరని, వేరే ఊరికి పోతే, అక్కడ సక్రమంగా చదువు చెపుతారని పంపించారు. ఉపాధ్యాయులు అక్కడికి వెళ్ళిన తరువాత పాఠశాలలు మూత పడ్డాయి. ఉపాధ్యాయులు పని చేయడం లేదు. జీతాలు తీసుకొనడానికి వెళ్తున్నారు. ఇది సక్రమమైన మార్గం కాదు. మీరు ఉపాధ్యాయులను ఒక చోటి నుంచి ఇంకో చోటికి మారిస్తే పని చేస్తాడు అనడం పొరపాటు. ఉపాధ్యాయులతో పని చేయించుకునే విధానం కనిపించడం లేదు. దాని పర్యవసానంగా పాఠశాలల్లో చదువు చెప్పే విధానం కనపడడం లేదు. ఇప్పుడు ఇది గమనించి అతి తొందరగా ఆ జీ. వో. ను కాన్సిల్ చేయాలని కోరుతున్నాను. పాఠశాలల్లో కూడా ఉపాధ్యాయుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నది. పిల్లలు ఎంతో సఫర్ అవుతున్నారు. గ్రామం నుంచి పట్టణానికి వస్తే, ఇక్కడికి అక్కడికి చాలా తేడా ఉన్నది. విద్యా ప్రమాణాలు చాలా వేరుగా ఉన్నాయి. మీరు కనీసం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, ట్రెయినింగు అయిన నిరుద్యోగులు చాలా మంది ఉన్నారు. వారిని నియమిస్తే వారికి భృతి కల్పించినట్లు అవుతుంది. నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతుంది.

ఆరోగ్యం విషయం తీసుకుంటాను. ఆ విషయం నిన్న, మొన్న యిక్కడ చర్చించాము. ఇక్కడ నిజాం యిన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, సూపర్ స్పెషాలిటీస్‌తో కూడిన హాస్పిటల్ వుంది. ఇక్కడ వుండే వారికి చావకుండా బ్రతికే అవకాశం వుంది. ఉస్మానియా హాస్పిటల్, గాంధీ హాస్పిటల్, మెటర్నిటీ హాస్పిటల్ యింకా పెద్ద పెద్ద హాస్పిటల్స్ వున్నాయి. అక్కడ లోటుపాట్లు చాలా వున్నాయని చెప్పాము. గ్రామాలలో ప్రైమరీ హెల్త్ సెంటర్స్ వున్నాయి. ఒక్క సెంటర్‌లో కూడా సరిపడా స్టాఫ్ లేరు. సరిపడా మందులు లేవు. డబ్బు లేదు. భవనాలు లేవు. వారు తిరగడానికి వెహికిల్స్ లేవు. సరియగు ఆరోగ్యాన్ని సమకూర్చడానికి సౌకర్యాలు ఏవీ అక్కడ లేవు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయం గమనించాలి. రూరల్ ఏరియాస్‌ను మీరు మర్చిపోతున్నారు. రూరల్ ఏరియాస్ నుండి మీరు ఓట్లు తెచ్చుకొని హైదరాబాదులో అసెంబ్లీలో కూర్చుంటున్నారు. రూరల్ ఏరియాస్ యొక్క డెవలప్‌మెంట్, అక్కడి ప్రజల యిబ్బందులు, ఆరోగ్యానికి సంబంధించినవి, విద్యకు, ఎలక్ట్రిసిటీకి సంబంధించినవి, మీరెవరూ పరిగణనలోనికి తీసుకోకుండా వున్నారు. అతి త్వరలో మీరు ప్రజల మధ్యకు వెళ్లవలసిన అవసరం వుంది. జాగ్రత్తగా ఆలోచించాలి. ఈ సమస్యలను గమక మీరు పరిష్కారం చేయకపోతే చాలా బాధలకు గురి అవుతారు. ఇక్కట్లకు గురి అవుతారు. ఆఖరికి ప్రభుత్వం కూలిపోయే ప్రమాదం కూడా వుందనే విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలి. 1–50 గం. మధ్యాహ్నం

వ్యవసాయ రంగం విషయంలో, అగ్రికల్చరల్ డిపార్టుమెంట్ ఏమీ పని చేయడం లేదు. ఎవరూ గ్రామాలలో తిరగడం లేదు. ఎవరూ రైతులకు సౌకర్యాలు కల్పించడం లేదు. గ్రామాలలో అమ్మబడే నకిలీ మందులకు వీరు ప్రోత్సాహం చేసి రైతులకు నష్టం కలుగజేస్తున్నారే తప్ప, రైతులను ప్రోత్సహించే విధంగా విధాన నిర్వహణ చేయడం లేదు. వ్యవసాయ డిపార్టుమెంట్‌ను కూర్చోబెట్టి జీతాలు యిస్తున్నామే తప్ప పని చేయించుకోవడం లేదని, రూరల్ ఏరియా నుండి వచ్చిన వాడిని కావడం వల్ల బాధతో మనవిచేస్తున్నాను.

ప్రత్యేకించి బలహీన వర్గాల వారి ఇండ్ల స్థలాల విషయం ఎంతో చెప్పుకుంటున్నాము. 'బలహీన వర్గాల వారికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు యిస్తాము. ముసలి వారికి పెన్షన్సు యిస్తాము. కూలీలకు పెన్షన్సు యిస్తాము' అని ఎన్నో మాటలు చెప్పుకుంటున్నాము.

శ్రీ కె. బాపిరాజు :— అధ్యక్షా, రైతులను గురించి వన్ మినిట్ మాట్లాడితే సరిపోదు అనుకుంటాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, నాకు తెలుసు, ఎంత మాట్లాడాలో. నేను ప్రభుత్వ రంగంలో వుండే ఎగ్రికల్చరల్ డిపార్టుమెంట్ గురించి మాట్లాడాను. రైతులను గురించి మాట్లడలేదు. దయచేసి అర్థం చేసుకోండి. అసలు విషయం ఏమిటంటే బలహీన వర్గాలవారికి ఇండ్లస్థలాల పంపిణీ రెండు సంవత్సరాల నుండి ఆపి వేశాము. బలహీన వర్గాలను గురించి ఎన్నో కథలు చెప్పుకుంటాము. ఎంతో

సానుభూతి చూపుతాము. వారిని గురించి ఏదో, ఏదో మాట్లాడుతాము. కానీ వారికి ఇండ్ల స్థలాలను సేకరించి యివ్వడానికి బడ్జెటులో డబ్బు యివ్వడం ఆపడం వల్ల రెండు సంవత్సరాల నుండి వారికి ఇండ్ల స్థలాల సేకరణ జరగడం లేదు. దానివల్ల వారిలో నిరుత్సాహం పెరుగుతోంది. అంతే కాకుండా వ్యవసాయ కూలీల పెన్షన్ విషయంలో దాన్ని కూడా మంజూరు చేసిన వారికి కూడా సక్రమంగా అందకపోవడం, అందువల్ల అది కూడా పెద్ద నిరుత్సాహానికి దోహదపడుతోంది.

వితంతువులకు శాంక్షన్ చేసిన పెన్షన్ యివన్నీ కూడా దాదాపుగా మధ్యలో ఆగిపోయాయి. రెండు రూపాయలకు కిలో బియ్యం కూడా సక్రమంగా సరఫరా జరగడం లేదు. ఇవన్నీ కూడా, రేపో మాపో మీరు, మేము అందరం కూడా ఎదుర్కోవలసిన అవసరం వస్తూ వుంది. వీటిని ప్రభుత్వం దృష్టిలో వుంచుకొని తగు విధంగా ఆలోచించి చేస్తే తప్ప, లేకపోతే వారికి భవిష్యత్తు లేదు అని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ, హెచ్చరిస్తున్నాను.

చైర్మన్:—సభను రేపు ఉదయం 8–30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(సభ తిరిగి శుక్రవారము, 3 మార్చి, 1989 ఉదయం 8–30 గంటలకు సమావేశమగుటకు గాను 1–53 గంటలకు వాయిదా పడినది)